Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 | సంచిక : 137 | గురువారం | ఏప్రిల్ 23, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 01 | Issue No : 137 | Thursday | 23 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఉగ్రవాదానికి భారత్ తలవంచదు


» ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : పెహల్గామ్ ఉగ్రదాడి జరిగి నేటికి ఏడాది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఉగ్రవాదానికి భారత్ తలవంచదు అని అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్టు చేశారు. 'గత సంవత్సరం ఇదే రోజున జరిగిన పెహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకుల్ని స్మరించుకుంటున్నాను. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిని ఎప్పటికీ మరచిపోలేము. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఒక దేశంగా, మనం దు:ఖంలోనూ, దృఢ సంకల్పం లోనూ ఐక్యంగా నిలుస్తాము. భారత్ ఏ రూపంలోనూ ఉగ్రవాదానికి తలవంచదు. ఉగ్రవాదుల క్రుటలు ఎన్నటికీ సఫలం కావు- అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్ట్

### రాంబిల్లిలో రెన్యువబుల్ విప్లవం

» రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్
» 2,100 మందికి ఉపాధి కల్పించేలా ఎనర్జీ ప్లాంట్
» శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :


పారిశ్రామిక రంగంలో అనకాపల్లి జిల్లా పేరు మరోసారి మార్మోగనుంది. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక వర్గాల్లో అనకాపల్లి జిల్లాపై జరిగిన చర్చ... ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు రానుంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తిపై ఫోకస్ పెడుతున్న క్రమంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆ రంగానికి హై ప్రయార్టీ ఇస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి సంస్థలకు పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో రెన్యూవబుల్ రంగంలో భారీ పెట్టుబడులతో ఎనర్జీ ప్లాంట్ స్థాపించేందుకు ప్రముఖ రెన్యూ ఎనర్జ్ గ్లోబల్ సంస్థ ముందుకొచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలోని ప్రధాన సంస్థల్లో ఒకటిగా ఉన్న రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఇప్పటికే దేశంలో 19.2 గిగావాట్ల సామర్థ్యంతో వివిధ ప్రాంతాల్లో క్లీన్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి... ప్రముఖ స్థానంలో ఉంది.

2 లో..

## ఇరాన్‌తో కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

### ట్రంప్ నిర్ణయాన్ని ఎద్దేవా చేసిన ఇరాన్ ఉన్నత సలహాదారు

» దిగ్బంధనం కూడా దాడితో సమానమని.. సైనిక చర్య తప్పదని హెచ్చరిక
» ఇరు దేశాల మధ్య జరగాల్సిన శాంతి చర్చలపై నీలినీడలు



వాషింగ్టన్ : ఏప్రిల్ 21కి అమెరికా ఇరాన్ పై విధించిన రెండు వారాల కాల్పుల విరమణ గడువు ముగిసింది. దీని అనంతరం బుధవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్ తో కాల్పుల విరమణ గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. పాకిస్తాన్ అభ్యర్థన మేరకు కాల్పుల విరమణ పొడిగిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తాజాగా ఎక్స్ లో పోస్టు చేశారు. 'ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా చీలిపోయిందనే విషయం ఊహించనిది కాదు.

- మిగతా 2లో..



## మాజీ సిఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

ప్రజాభూమి ప్రతినిధి, తెనాలి (గుంటూరు) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కరరావు (90) బుధవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాదులో కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన స్వగ్రామం బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనేపూడి గ్రామం. 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన పనిచేశారు. తెనాలితో ఆయనకు విడదీయరాని అనుబంధం ఉంది.



## కాకినాడలో ఉద్రిక్త పరిస్థితులు

» ఎమ్మెల్సీ అనంతబాబు నివాసంలో సోదాలు
» అందుబాటులో లేని ఎమ్మెల్సీ

ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ :

కాకినాడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు సంబంధించిన కాకినాడలోని అపార్ట్‌మెంట్‌లో పోలీసులు మంగళవారం ఆకస్మికంగా సోదాలు చేపట్టారు. ముగ్గురు సీఐల బృందం అక్కడికి వెళ్లి సోదాలు నిర్వహించినట్లు సమాచారం. ఈ పరిణామం డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుతో సంబంధం ఉన్నదిగా తెలుస్తోంది. సాక్ష్యాల ఆధారంగా ఆయనను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, పోలీసులు చేరుకునే సమయానికి అనంతబాబు అక్కడ లేకపోవడం గమనార్హం.

⏭ వివరాలు 2లో..

## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య.. ఖర్గేకు ఈసీ నోటీసులు



### ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్యల ఆరోపణలపై ఖర్గేకు ఈసీ నోటీసు

» 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడికి ఆదేశం
» ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీకి ఫిర్యాదు చేసిన బీజేపీ
» తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఖర్గే వివరణ
» ప్రజలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో అన్నానని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ప్రజాభూమి ప్రతినిధి,
ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఉగ్రవాది' అని వ్యాఖ్యానించారన్న ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా, రాజకీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.బుధవారం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌తో కూడిన ఉన్నత స్థాయి బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఖర్గే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసింది. ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు విషం చిమ్మే వ్యాఖ్యలు చేశారని, రాజకీయాల్లో హద్దులు మీరేవారికి ఒక హెచ్చరికగా నిలిచేలా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ప్రధానిపై ఖర్గే వాడిన భాష పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహంతో, విచారంతో ఉందని తెలిపారు. "ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని పిలవడం కేవలం ఒక వ్యాఖ్య కాదు, ఇది యావత్ దేశాన్ని అవమానించడమే. ఇలాంటి నీచమైన ప్రవర్తనను సహించలేం" అని ఆయన స్పష్టం చేశారు.

2 పేజీలో..

## నెల రోజుల్లో పీపీపీ మెడికల్ కాలేజీలు పట్టాలెక్కాలి

### మొదటి దశలో 4, రెండవ దశలో 6 కాలేజీల నిర్మాణం

» త్వరలో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ » సంతానోత్పత్తి రేటు 2.1 చేరుకోవడమే లక్ష్యం కావాలి » రాష్ట్రమంతటా శరవేగంగా సంజీవని ప్రాజెక్టు విస్తరణ » సంజీవని, పాపులేషన్ మేనేజ్మెంట్ సమీక్షలో సీఎం చంద్రబాబు » అమరావతిలో నేచురోపతి సంస్థ కోసం కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీల పనులు నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముందుగా ఫేజ్ 1లోని 4 మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే ఫేజ్ 2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే 7 పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని సీఎం నిర్దేశించారు.



ఇందులో భాగంగా మెడికల్ కాలేజీలు, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్, మెడ్ టెక్ ఉత్పాదనలు, స్టార్టప్-ఇన్నోవేషన్, మెడికల్ టూరిజం కింద ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ ఫెసిలిటీస్ అందించడం, స్కిల్లింగ్, అమరావతి-వీఈఆర్‌లో మెడిసిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అమరావతిలో నేచరోపతి సంస్థ కేంద్ర నెలకొల్పేలా ఆయుష్ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సచివాలయంలో బుధవారం సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్మెంట్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు వైద్యారోగ్య శాఖ, ఆర్థిక, స్వర్ణ గ్రామ- స్వర్ణ వార్డు శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**సంజీవని ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి పైగా సేవలు :** ప్రజలకు వైద్య ఖర్చులు భారం తగ్గించేలా ప్రివెంటివ్ హెల్త్ విధానం, సిటిజెన్ హెల్త్ స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. ఇందుకోసం పబ్లిక్ హెల్త్ డేటాను వినియోగించుకోవాలన్నరు.

⏭ వివరాలు 2లో..

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'..



### పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్!

» పహల్గాం ఉగ్రదాడికి ఏడాది » జర్మనీ నుంచి పాక్‌కు హెచ్చరికలు జారీ చేసిన రాజ్‌నాథ్ » భారత్ సైనిక శక్తి మరింత పెరిగిందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటికి సరిగ్గా ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరన్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే పాకిస్థాన్‌కు అత్యంత శక్తిమంతమైన హెచ్చరికలు జారీ చేశారు. "భారత్ తనంతటతానుగా ఎవరిపైనా దాడి చేయదు. కానీ మా పొరుగున ఒకే ఒక దేశం ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంది. ఆ దేశం భారత్‌ను ప్రమాదంలో పడేయాలని చూస్తే... మన ప్రతిస్పందన 'డాట్, డాట్, డాట్' స్థాయిలో ఉంటుంది"

2 పేజీలో..



## చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయి

» మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి » సీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందన్న కాకాణి » సీమ ప్రాజెక్టులను చంద్రబాబు గాలికి వదిలేశారని మండిపాటు » రాష్ట్ర ప్రయోజనాల విషయంలో చంద్రబాబు మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

రాయలసీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన రాజకీయ స్వార్థం కోసం సీమ ప్రాజెక్టులను గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు.

2 లో


ప్రజాభూమి
గురువారం, ఏప్రిల్ 23, 2026 2

# ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్ట్

అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీంట్లో భాగంగా ఆ ప్లాంట్‌కు భూమి పూజ గురువారం జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేయనున్నారు. మొత్తంగా రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయబోయే సంస్థకు భూమి పూజ చేపట్టడంతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడనున్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ.. సుమారు రూ.4,200 కోట్ల పెట్టుబడితో 6 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఇంగాట్--వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. దీంతో పాటు మరో రూ.1,200 కోట్ల వ్యయంతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి.

**త్వరలో రాయలసీమలో మరో భారీ ప్లాంట్**

రెన్యూ సంస్థ నిర్మించే సోలార్ ఇంగాట్--వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2,100 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దీంతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించనున్నాయి. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీని భారీ ఎత్తున ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళు న్నారు. ఇంధన రంగం బలోపేతమైతే పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఏపీని రెన్యువబుల్ ఎనర్జీకి కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారు.




గతేడాది నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్టనర్ సమ్మిట్‌కు హాజరైన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాష్ట్రంలో దశలవారీగా రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు పనులను ప్రారంభించనుండగా... త్వరలోనే సుమారుగా రూ.22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రిన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో ఒకదాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రక్రియ చేపట్టనుంది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే 2015లో కళ్యాణదుర్గంలో విండ్ ప్రాజెక్ట్‌తో రాష్ట్రంలోకి రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ అడుగుపెట్టింది. 717 మెగావాట్ల విండ్, 60 మెగావాట్ల సోలార్ ఎనర్జీ సామర్థ్యంతో ఏపీలోని రెన్యూ ఎనర్జీ గ్లోబల్ ప్లాంట్లు ఇప్పటికే పని చేస్తున్నాయి.

**ఉత్తరాంధ్రలో అభివృద్ధి జోరు..పెట్టుబడుల హోరు**

కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రకు పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్, కాగ్నిజెంట్‌కు వంటి ప్రముఖ సంస్థలకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. టీసీఎస్ ఇప్పటికే కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ నెలలో అతిపెద్ద అంతర్జాతీయ పెట్టుబడి గూగుల్ సంస్థకు శంకుస్థాపన చేయనున్నారు. సాఫ్ట్ వేర్, ఎనర్జీ, స్టీల్, మెడ్ టెక్, ఫార్మా వంటి రంగాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అలాగే భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో అందుబాటులోకి రానుంది. మరోవైపు పర్యాటకంగా... ఆధ్యాత్మికంగా కూడా ఉత్తరాంధ్రలో అభివృద్ధి పెద్ద ఎత్తున చోటు చేసుకుంటోంది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు :** ఉదయం 09.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి జెడ్.చింతువకు బయలుదేరి వెళతారు. 11.10 గంటలకు రెన్యూ గ్లోబల్ ఎనర్జీ సంస్థ శంకుస్థాపనలో కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమాన్ని ముగించుకుని మధ్యాహ్నం 02.35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

## సంపాదకీయం

### ర్యాంకుల గోలతో విద్యార్థులపై ఒత్తిడి !

టీవీలు, పేపర్ల నిండా ర్యాంకుల గోల. మా వద్ద చదివిన వారికి ర్యాంకులే ర్యాంకులు అంటూ... ప్రకటనలు..1,2,3 ఇలా టీవీల్లో ఊదరగొడుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే...ర్యాంకుల గొడవలో పిల్లల్లో సృజనాత్మకతను దెబ్బతీస్తున్నారు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేసి, పేద మధ్యత తరగతి వారిని మాయలో పడేస్తున్నారు. ఇంతపెద్ద దేశంలో ఇలాంటి చదువులు సాగుతున్నందుకు సిగ్గుపడాలి. ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా భ్రష్టు పడుతోంది. ప్రభుత్వ హాస్టళ్లు నానాటికి తీసికట్టుగా తయారవుతున్నాయి. విద్యార్థులకు సరైన తిండి దక్కడం లేదు. ఫుడ్ పాయిజనింగ్‌తో చస్తున్నారు. అయినా పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. నానా రకాల పేర్లతో హాస్టళ్లు పెట్టి పిల్లలను ఘోష పెడుతున్నారు. ఇక ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు కట్టుకోలేనంత, తట్టుకోలేనంతగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదు. తల్లిదండ్రులు ధర్నాలు చేసినా, ఫీజులు భారం నుంచి తప్పించడం లేదు. జీవితమంటే చదువులు, మార్కులు, ర్యాంకులే అన్న విధంగా విద్యారంగం తయారయ్యింది. ప్రైవేట్ మాఫియాలో అసలు విద్య గంగలో కలసిపోతోంది. ర్యాకులే విజయానికి కొలమానాలుగా మారాయి. నేటి విద్యావిధానం మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లల ప్రతిభను ఈ కొలమానంతో కొలవడం దారుణం. ర్యాంకుల వేటలో పిల్లల మానసిక ఒత్తిడిని పెంచుతున్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు సామాజిక సమస్యగా మారింది. చదివేది, పరీక్షలు రాసేదీ విద్యార్థులైతే, వాటి ఫలితాల కోసం ఎదురు చూసేది, వారి భవితపై అంచనాలు పెంచుకునేది వారి తల్లిదండ్రులు. వారి ర్యాంకులతో వ్యాపారం చేసేది ఆయా విద్యాసంస్థలు. ఈ ఒత్తిళ్ల మధ్య చదువులు, ర్యాంకుల వాతావరణానికి తోడు రకరకాల ఆర్థిక, సామాజిక, వివక్షల వంటి అనేక కారణాలు విద్యార్థుల్లో విపరీతమైన మానసిక సమస్యలను సృష్టిస్తున్నాయి. తల్లిదండ్రుల అంచనాల ను, విద్యాసంస్థల ఒత్తిళ్లను తట్టుకోలేక కుంగుబాటుతో, నిస్సహాయతతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా వచ్చిన ఇంటర్ ఫలితాల అనంతరం పదుల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. పరీక్షల్లో ఫెయిలైతే జీవితం ముగిసిపోయినట్లే అన్న భావనలో..ఆత్మహత్యలే శరణ్యమని భావిస్తున్నారు. జీవితంలో చదువు, కెరీర్ ఒక భాగం మాత్రమే. అని వారికి అవగాహన కల్పించడం లేదు. మంచిచెడుల విచక్షణను తెలియజెప్పడం లేదు. ఇంటర్ ఫలితాలు వచ్చాక ఇటీవల తెలంగాణలో ఒక్క రోజులోనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే, ఎపి లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాలొచ్చిన ప్రతిసారీ చిన్నారుల ఆత్మహత్యల వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కార్పొరేట్ విద్యా ఫ్యాక్టరీలు ర్యాంకుల కోసం విద్యార్థులను యంత్రాల్లా మార్చుతున్నాయి. పిల్లలపై తల్లిదండ్రుల అంచనాలకు హద్దు లేకుండా పోతోంది. వారి అంచనాలను అందుకోలేక మరొకరితో పోల్చడాన్ని తట్టుకోలేక.. బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇవి కేవలం పిల్లల వ్యక్తిగత వైఫల్యాల ఫలితం కాదు. సమాజం, విద్యావ్యవస్థలోని లోపాలను ప్రతిబింబిస్తోంది. సుప్రీంకోర్టు సైతం ఇది వ్యవస్థాగత లోపానికి నిదర్శనం అని వ్యాఖ్యానించిందంటే.. పరిస్థితి తీవ్రత ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు. పరీక్షల ఒత్తిడిలో వున్న పిల్లలకు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో అవసరం. వారికి మానసిక స్థైర్యాన్ని ఇవ్వడం ముఖ్యం. మార్కులు, ర్యాంకుల కోసమే పుట్టలేదన్న విషయం పిల్లల్లో నూరిపోయాలి. ఫెయిలైతే మళ్లీ చదువుకునేందుకు అవకాశం ఉంది. అసలు చదువే ఇష్టం లేకపోతే అభిరుచి వున్న మరో రంగంలో సత్తా చాటడానికి విశాల ప్రపంచం ఉంది. తరగతి గదిలో వెనకబడిన వారు జీవితంలో అద్భుతాలు సాధించిన ఘటనలు అనేకం చరిత్రలో వున్నాయి. సచిన్ టెండూల్కర్, ధోనీ వంటి ప్రముఖ క్రికెటర్లు హైస్కూల్ చదువులతోనే సరిపెట్టుకున్నారు. ఇప్పుడు పేరున్న వారంతా అభిరుచి కలిగిన రంగంలో స్వయంకృషితో ఎదిగినవారే. ఇంటర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయనో, పదిలో ఫెయిల్ అయ్యామనో తనువు చాలిస్తే భవిష్యత్‌లో దేశం ఒక గొప్పవ్యక్తిని కోల్పోయినట్టే. మన శ్రమతో కొత్త చరిత్రను లిఖించాలి. ఇవన్నీ ఒక ఎత్తయితే విద్యారంగంలో సంస్కరణలు ముఖ్యం. ర్యాంకుల గోల, ఫీజులు గోల పోయేలా ప్రభుత్వరంగంలో స్కూళ్లను, కాలేజీలను బలోపేతం చేయాలి. ఒకేతరహా విద్య అందరికీ అందేలా చేయాలి. ముఖ్యమంగా ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి. లక్షల్లో ఫీజులు వసూళ్ల దందాను ఆపాలి. అలాగే ర్యాంకుల చదవులను ఆపాలి. పలు తరహాల సిలబస్‌లకు బ్రేక్ వేయాలి. ప్రధానంగా ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసి, టీచర్లను నియమిస్తే..పేదలు కార్పొరేట్ స్కూళ్ల మోజులో పడరు. వాటి వెనకాల పరుగెత్తరు. ఇది గుర్తించి ఉమ్మడి ఎపిలో ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమించాలి.

# నెల రోజుల్లో పీపీపీ మెడికల్ కాలేజీలు పట్టాలెక్కాలి

సంజీవని ప్రాజెక్టు కింద ఇప్పటివరకు 1.08 లక్షల మందికి వైద్య సేవలు పొందారని, 2.8 లక్షల మందికి మందులు పంపిణీ చేయగా, 19 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సంజీవని ప్రాజెక్టు వేగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవల్ని డిజిటలైజ్ చేసినా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆశించిన స్థాయిలో పనిచేయకుంటే ఫలితాలు రావని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ప్రజారోగ్య రక్షణకు సంబంధించి ప్రచారం జరగడం లేదని... ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గించుకునేందుకు అవకాశం కలుగుతుందని సీఎం అన్నారు. అనీమియా, డయాబెటిస్ వంటి వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉందన్నారు.

**సంతానోత్పత్తిలో చిట్టచివరన విశాఖ జిల్లా :** జనాభా నియంత్రణ నుంచి జనాభా సంరక్షణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేట్ 2.1 నుంచి 1.5కి తగ్గిందని, అత్యధికంగా కడప జిల్లాలో 1.99 ఫెర్టిలిటీ రేట్ ఉంటే, అత్యల్పంగా 1.32 విశాఖపట్నంలో నమోదైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫెర్టిలిటీ రేటు 2.1 లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, లక్ష్యం కన్నా 6 శాతం తక్కువలో ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. తల్లికి వందనం పాపులేషన్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగమేనని చెప్పారు. మన దేశ కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని... దీనిని కాపాడుకునేందుకు మైక్రో ఫ్యామిలీ సంస్కృతి విస్తరించకుండా చూడాలన్నారు. ఉమ్మడి-పెద్ద కుటుంబాలకు అధిక ప్రోత్సాహకాలు ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. పాపులేషన్ మేనేజ్మెంట్‌తో పాటు... ప్రజారోగ్య రక్షణకు కార్యాచరణ చేపట్టాలన్నారు. అలాగే సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారని, పోషకాహారం-ప్రివెంటివ్ హెల్త్ పై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ఆయుర్వేద, నేచురోపతి చికిత్సా విధానాలను కూడా ప్రోత్సహించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా... ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వారి రికార్డుల ఆధారంగా డైట్ ప్యాట్రన్, పోషకాహారం అందించాల్సి ఉందన్నారు.

## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య.. ఖర్గేకు ఈసీ నోటీసులు

**వివాదం నేపథ్యం.. ఖర్గే వివరణ :** మంగళవారం చెన్నైలో జరిగిన ఒక మీడియా సమావేశంలో, ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖర్గే ప్రధానిని ఉద్దేశించి 'ఉగ్రవాది' అనే పదాన్ని ఉపయోగించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే, తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఆయన తర్వాత వివరణ ఇచ్చారు.

"నేను మోదీని ఉగ్రవాది అని అనలేదు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో ఆ మాట అన్నాను" అని ఖర్గే స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో దేశంలో భయానక వాతావరణం నెలకొందని విమర్శించే క్రమంలోనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, ఖర్గే క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ రాజకీయాల స్థాయిని దిగజార్చుతోందని ఆరోపించారు.

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'..

అంటూ పాక్ పేరు ఎత్తకుండానే రాజ్‌నాథ్ గట్టిగా హెచ్చరించారు.

పహల్గాం దాడికి ప్రతీకారంగా గతేడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆయన ప్రస్తావించారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాక్ భూభాగంలోని 9 ఉగ్రవాద శిబిరాలను, 11 వైమానిక స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఇప్పుడు మన సైనిక శక్తి మరింత పెరిగిందని స్పష్టం చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'కోల్‌కతాపై దాడి చేస్తాం' అంటూ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా రాజ్‌నాథ్ స్పందిస్తూ, భారత్ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే తగిన బుద్ధి చెబుతామని పరోక్షంగా సమాధానమిచ్చారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

- కాళేశ్వరం అవినీతి విచారణలో సర్కార్ విఫలం
- అవకతవకలపై ఇన్నేళ్లయినా చర్యలు లేవు
- ప్రభుత్వ వైఫల్యాన్న బయటపెట్టిన హైకోర్టు తీర్పు
- విమర్శలు గుప్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్ 22(ఆర్ఎన్ఎ): కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి బుధవారం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.




కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతంగా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడం వల్ల, కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపితమైందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కిషన్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే.. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పెద్ద పెద్ద హామీలు ఇచ్చారని ప్రస్తావించారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సీఎం అన్నారని చెప్పారు.. అలాగే, ఫార్ములా వన్ రేస్ పేరు మీద చేసిన ఖర్చులు, డ్రగ్స్ కేసు, భూ ఆక్రమణలు, భూ కేటాయింపులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని.. అవినీతి సొమ్మును కక్కిస్తానని పదే పదే రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ వాటిపై ఒక్కటంటే ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై.. రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడానికి కారణం.. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న దోస్తీయేనని విమర్శించారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు 'డూప్ ÷టింగ్' చేస్తూ.. 'నేను గిచ్చినట్లు చేస్తా, నువ్వు ఏడ్చినట్లు చేయి' అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహించారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ అవినీతి పాలన నుంచి విముక్తి కోసం.. మార్పు కావాలని కాంగ్రెస్‌కు ఓటేశారని తెలిపారు. కానీ రేవంత్ సర్కార్.. హామీలను మాటలకే పరిమితం చేస్తూ.. అవినీతికి పాల్పడిన వారిని ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. గత రెండున్నరేళ్లుగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ సర్కార్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ.. తెలంగాణ ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకుంటోందని ఆరోపించారు. అందుకనే బీఆర్ఎస్ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలకు కాంగ్రెస్ సర్కార్ వెనుకాడుతోందని విమర్శించారు. ఇది రేవంత్‌రెడ్డి పరిపాలనా వైఫల్యమని, ఇచ్చిన హామీలను విస్మరించి తెలంగాణ ప్రజలకు చేస్తున్న రాజకీయ ద్రోహమని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత, అసెంబ్లీలో, బయట ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే.. అవినీతి కేసుల్లో చట్టబద్ధమైన, పారదర్శకమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈరోజు హైకోర్టు తీర్పు నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. ఎన్నికల హామీలు ఎందుకు అమలు కాలేదు..? అని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో చర్యలు ఎందుకు ఆలస్యమవుతున్నాయి..? అని నిలదీశారు. దొంగలు, దొంగలు కలిసి తెలంగాణను దోచుకోవడంలో పోటీపడుతూ.. రాష్ట్రాన్నినాశనం చేయాలని అనుకుంటున్నారా..? అని కిషన్‌రెడ్డి సెటైర్లు గుప్పించారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయి

మాజీ ముఖ్యమంత్రి జగన్ ముందుచూపుతో చేపట్టిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చంద్రబాబు అడ్డుకున్నారని, దీనివల్ల సీమ రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయని, అందుకే రాష్ట్ర ప్రయోజనాల విషయంలో బాబు మెతక వైఖరి అవలంబిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల పేరు చెప్పుకుని 'నీరు-చెట్టు' పథకం ద్వారా గతంలో టీడీపీ నేతలు దోచుకున్నారని, ఇప్పుడూ అదే బాటలో సాగుతున్నారని విమర్శించారు. రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పే చంద్రబాబు మెడలు వంచి ప్రాజెక్టులను సాధించుకుందామని, అందుకు రైతులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




## ఇరాన్ తో కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

ఇరాన్ నాయకులు, ప్రతినిధులు ఏకీకృత ప్రతిపాదనను సమర్పించే వరకు ఆ దేశంపై దాడిని నిలిపివేయమని పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మమ్మల్ని అభ్యర్థించారు.

వారి ప్రతిపాదనను దృష్టిలో పెట్టుకుని చర్చలు జరిపి.. కాల్పుల విమరణను పొడిగించాము- అని ట్రంప్ ప్రకటన వైట్ హౌస్ ఎక్స్ లో షేర్ చేసింది. అయితే ట్రంప్ ప్రకటనలో ఎప్పటివరకు కాల్పుల విరమణ అనేది స్పష్టంగా లేదు. ఆ ప్రకటనలో ఎన్నిరోజులు ఇరాన్ పై అమెరికా దాడులు చేయదనే విషయాన్ని వెల్లడించకపోవడం గమనార్హం.

## కాకినాడలో ఉద్రిక్త పరిస్థితులు



పోలీసులు వస్తున్నారనే సమాచారాన్ని ముందుగానే తెలుసుకొని ఆయన పరార్ అయినట్లు తెలుస్తోంది. అనంత బాబు కోసం పోలీసులు గాలింపు చర్యలు వేగవంతం చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ప్రభావితం చేయడానికి అనంతబాబు ప్రయత్నించారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సాక్షుల నుంచి సేకరించిన సమాచారం, ఆధారాల ఆధారంగా పోలీసులు ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2022 మే 19వ తేదీన వీధి సుబ్రహ్మణ్యం హత్య ఏపీవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అదే రోజు అనంతబాబు పుట్టిన రోజు కావడం కూడా కేసుకు మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది. సుబ్రహ్మణ్యం హత్య జరిగిన రోజున రాత్రి అనంతబాబు ఫోన్ చేసి డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించారని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపించారు. సుబ్రహ్మణ్యం గత ఆరు సంవత్సరాలుగా అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేశారు. తన వివాహం కోసం అనంతబాబు వద్ద నుంచి డబ్బులు తీసుకున్నట్లు సమాచారం. ఈ కేసు విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సిట్ సీసీటీవీ ఫుటేజ్, కాల్ రికార్డులు వంటి కీలక ఆధారాలను సిట్ సేకరించింది. దర్యాప్తులో భాగంగా, ఈ హత్యలో అనంతబాబు పాత్ర ఉందని సిట్ తేల్చినట్లు సమాచారం. అలాగే ఆయన భార్య అనంత లక్ష్మి దుర్గను ఈ కేసులో ఏ-2గా చేర్చడం కూడా కీలక పరిణామంగా మారింది.

# బందరు ఎంపీ పవర్ ఫుల్ అడుగు.. విద్యుత్ బిల్లుల భారం నుంచి ఆసుపత్రికి విముక్తి

**76 లక్షల CSR నిధులతో విద్యుత్ యూనిట్ ఏర్పాటు**

**ఆసుపత్రిపై తగ్గనున్న ఆర్థిక భారం.. రోగులకు మెరుగైన సేవలు**



మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా) పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తన నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక అడుగు వేశారు. ప్రజా ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించే ఆయన, గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి భారీ ఊరటనిచ్చేలా ₹76 లక్షల కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధులతో అత్యాధునిక సోలార్ పవర్ యూనిట్‌ను మంజూరు చేయించారు. ఈ యూనిట్ ఏర్పాటుతో ఆసుపత్రికి విద్యుత్ ఛార్జీల భారం గణనీయంగా తగ్గనుంది.ఆసుపత్రికి అక్షయ శక్తిప్రస్తుతం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ వినియోగం పెరగడం వల్ల నెలవారీ బిల్లులు భారంగా మారుతున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎంపీ బాలశౌరి, కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా CSR నిధులను సమీకరించి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. త్వరలోనే ఈ యూనిట్ పనులు ప్రారంభం కానున్నాయి. దీనివల్ల ఏటా లక్షలాది రూపాయల ప్రజాధనం ఆదా అవ్వడమే కాకుండా, పర్యావరణ హితమైన విద్యుత్ వినియోగం సాధ్యమవుతుంది.అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్.. బాలశౌరిఎంపీగా ఎన్నికైన నాటి నుండి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి చేరువవుతూ, అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు బాలశౌరి. కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, తనకున్న పరిచయాలతో వివిధ సంస్థల నుండి సి ఎస్ ఆర్ నిధులను రాబట్టి.. బడి, గుడి, ఆసుపత్రి వంటి ప్రజా ప్రాముఖ్యత ఉన్న చోట్ల మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ముఖ్యంగా, గుడివాడ ఫ్లైవర్, మచిలీపట్నం పోర్టు పనులు, రైల్వే లైన్ల విస్తరణ, విద్య, వైద్య రంగాల్లో ఆయన చూపుతున్న చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వైద్యులకు, రోగులకు ఊరటసోలార్ యూనిట్ ఏర్పాటుపై ఆసుపత్రి వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. కరెంట్ బిల్లుల కోసం వెచ్చించే నిధులను ఇకపై రోగుల సౌకర్యార్థం, మందుల కొనుగోలుకు వినియోగించే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. అభివృద్ధి అంటే మాటలు కాదు.. చేతలతో చూపిస్తున్న ఎంపీ బాలశౌరి గారికి కృతజ్ఞతలు అంటూ స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు.



## ముదినేపల్లిలో ఘనంగా శత జయంతి వేడుకలు

- పాల్గొన్న కానూరు మాజీ సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ

ముదినేపల్లి, (ప్రజాభూమి ప్రతినిధి):

ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం వాడవల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో శత జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిం చబడ్డాయి. ఈ వేడుకల్లో కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం కానూ రు గ్రామ మాజీ సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి, క్రమశిక్షణకు పెద్దలు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనాభా గణనలో పొరపాట్లకు తావుండకూడదు డీఆర్వో చంద్రశేఖరరావు

**ప్రతి ఇంటి వివరాలు పక్కాగా నమోదు చేయాలి**

**మచిలీపట్నంలో ఎన్యూమరేటర్ల శిక్షణలో వెల్లడి**



మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) కే. చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. జనాభా లెక్కల సేకరణ–2027లో భాగంగా బుధవారం మచిలీపట్నం లోని వైజేఆర్‌డీఎంఎస్ ఇంజినీ రింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన రెండో రోజు శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రెండు దశల్లో గణన ప్రక్రియఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. జనాభా లెక్కల సేకరణ రెండు కీలక దశల్లో జరుగుతుందని వివరించారు.మొదటి దశ ఇండ్ల జాబితా తయారీ మరియు ఇండ్ల గణన.రెండో దశ జనాభా వివరాల పూర్తిస్థాయి సేకరణ.క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలిఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో పర్యటించేటప్పుడు ఏ



ఒక్క ఇల్లు కూడా మినహాయింపుకు గురికాకుండా చూడాలని డీఆర్వో సూచించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రజల నుంచి సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు ఈ గణాంకాలే ప్రాతిపదిక అని, అందుకే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జనాభా లెక్కల మాస్టర్ ట్రైనర్లు ఎల్. మురళీకిషోర్, కే. నాంచారయ్య, తహసీల్దారులు నాగభూషణం, కల్పనతో పాటు పెద్ద సంఖ్యలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల అభివృద్ధికి స్మార్ట్ అడుగు

**వి వో ఏ లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా వి వో ఏ లకు స్మార్ట్ ఫోన్లు అందజేత..**



ప్రజా భూమి నందిగామ :

నందిగామ పట్టణంలోని రైతు పేట ఓసి క్లబ్ లో బుధవారం నాడు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ సంఘాల సహాయకులకు ( వివో ఏ ) స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.



# ఆట నుండి.. అద్భుతాల వేట వైపు

**మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్న సుధాకర్ క్రికెట్ శిక్షణాలయం నిస్వార్థమే లక్ష్యం.. క్రికెట్టే ప్రాణంకార్పొరేట్ శిక్షణకు దీటుగా తర్ఫీదు**



**ప్రభుత్వ సహకారం ఉంటే మరిన్ని అద్భుతాలు సాధ్యం**

(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

క్రీడల్లో అపారమైన నైపుణ్యం ఉన్నా, సరైన ప్రోత్సాహం అందక మరుగున పడిపోతున్న ఎంతో మంది ప్రతిభావంతులకు మచిలీపట్నం వాసి, కోచ్ సుధాకర్ కొండంత అండగా నిలుస్తున్నారు. ఒక సామాన్య ఆటగాడిగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, నేడు అతి తక్కువ ఫీజుతోనే అంతర్జా తీయ స్థాయి ప్రమాణాలతో శిక్షణ ఇస్తూ, తన క్రికెట్ శిక్షణాలయాన్ని వర్ధమాన క్రీడాకారుల పాలిట ఒక దేవాలయంగా మార్చారు.అరకొర వసతుల్లో అద్భుత ఫలితాలుసాధారణంగా బ్రతుకుదెరువు కోసం క్రీడలను వదిలేసి ఇతర వృత్తుల్లో స్థిరపడేవారే ఎక్కువ. కానీ సుధాకర్ మాత్రం తాను ప్రాణంగా ప్రేమించే క్రికెట్‌నే తన జీవన మార్గంగా ఎంచుకున్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని త్రివిధ వలల వేదికగా ప్రస్తుతం ఈ శిక్షణ సాగుతోంది. కార్పొరేట్ అకాడమీలకు ఏమాత్రం తీసిపోని విధంగా, అందుబాటులో ఉన్న వనరులనే సద్వినియోగం చేసు కుంటూ 12 ఏళ్ల లోపు, 14 ఏళ్ల లోపు విభాగాల్లో జిల్లా మరియు రాష్ట్ర స్థాయి మేటి ఆటగాళ్లను తయారుచేస్తుండటం విశేషం.మచిలీపట్నం ఆటగాళ్లకు అన్యాయం జరగకూడదు. ఈ సందర్భంగా కోచ్ సుధాకర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు. మన ప్రాంతంలో ప్రతిభకు కొదవలేదు, కానీ సౌకర్యాల లేమి శాపంగా మారింది. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో సరైన క్రీడా మైదానం లేకపోవడం దురదృష్టకరం. విజయవాడ వంటి నగరాల్లో అత్యాధునిక సౌకర్యాలు ఉంటే, మన పిల్లలు మాత్రం స్థానిక ప్రైవేట్ మైదానాలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రతిభను గుర్తించే క్రమంలో (సెలెక్షన్స్) కూడా మన ప్రాంత ఆటగాళ్లకు అన్యాయం జరుగుతోంది అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వానికి విన్నపంప్రభుత్వం తక్షణమే స్పందించి మచిలీపట్నంలో ఒక ప్రత్యేక క్రికెట్ మైదానాన్ని ఏర్పాటు చేస్తే, భవిష్యత్తులో దేశం గర్వించదగ్గ గొప్ప క్రీడాకారులను ఈ నేల నుండి అందించవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేవలం ఆర్థిక లాభం కోసం కాకుండా, ఒక సామాజిక బాధ్యతగా సుధాకర్ చేస్తున్న ఈ కృషి పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**మచిలీపట్నంలో పి ఆర్ టి యు భారీ ధర్నా**



(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (PRTU AP) ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో భారీ ధర్నా నిర్వహించారు. కృష్ణజిల్లా అధ్య క్షులు పెద్దిబోయిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం. మనోహర్ రావు నేతృ త్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కు వినతి పత్రం సమర్పించారు.ప్రధాన డిమాండ్లు ఇవేఆర్థిక మరియు సర్వీస్ అంశాలుకొత్త పీఆర్సీ (PRC) వెంటనే నూతన పీఆర్సీ కమిటీని వేసి, 30% మధ్యంతర భృతి (IR) మంజూరు చేయాలి.పాత పెన్షన్ పునరుద్ధరణ సీపీఎస్ (CPS) విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (OPS) అమలు చేయాలి. 2003 డీఎస్సీ వారికి మెమో 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలి.బకాయిల చెల్లింపు పెండింగ్‌లో ఉన్న డీఏ (DA)లు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసిన రోజే అన్ని ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి.పదోన్నతులు మరియు నియామకాలుసర్వీస్ రూల్స్ ఉపాధ్యాయులకు తక్షణమే సర్వీస్ రూల్స్ రూపొందించాలి.ప్రమోషన్లు 302 జీవోను పునరుద్ధరించి జేఎల్ పదోన్నతులు కల్పించాలి. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలను గ్రేడ్-1 హెచ్‌ఎంలుగా మార్చాలి.రిజర్వేషన్లు ఎస్ఏ (తెలుగు/హిందీ) ప్రమోషన్లలో ఎస్జీటీలకు 70% కోటా అమలు చేయాలి.ప్రతి ఉన్నత మరియు మోడల్ ప్రైమరీ పాఠశాలకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలి.వివిధ విభాగాల సమస్యలుకేజీబీవీ (KGBV), మోడల్ స్కూల్స్, గురుకులాలను ప్రభుత్వంలో విలీనం చేసి మినిమం టైమ్ స్కేల్ (MTS) వర్తింపజేయాలి. ఎస్ఎస్ఏ సిబ్బంది ఎస్ఎస్ఏ, సీఆర్టీ, సీఎంఆర్టీ సిబ్బందికి 60% వేతనం పెంచి భద్రత కల్పించాలి. 1998, 2008 డీఎస్సీ ఎంటీఎస్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలి.మున్సిపల్ & గిరిజన పాఠశాలలు మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపీఎఫ్ ఖాతాలు తెరవాలి. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను నియమించాలి.హెల్త్ స్కీమ్ ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులందరికీ ఇన్సూరెన్స్‌తో కూడిన ఈహెచ్ఎస్ (EHS) విధానాన్ని అమలు చేయాలి. ఇతర డిమాండ్లుఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ (TET) పరీక్షను రద్దు చేయాలి.ఉపాధ్యాయ రేషనలైజేషన్ ప్రక్రియను ఐదేళ్లకు ఒకసారి మాత్రమే చేపట్టాలి.ఎయిడెడ్ పాఠశాలల్లో కారుణ్య నియామకాలు చేపట్టాలి.పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి బాబ్జి, రాష్ట్ర మహిళా కార్యదర్శి జకియా సుల్తానా, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు హరిచరణ్, నాయకులు మానేపల్లి శ్రీను, ఈశ్వర్రావు, రాజ్యలక్ష్మి మరియు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బందరులో ధీర సెగ.. కాంగ్రెస్‌లోకి యువత వెల్లువ

**శ్రీరామ పవన్‌ధీర్ నాయకత్వంలో కదం తొక్కిన యువశక్తి**

**రాహుల్ గాంధీ సిద్ధాంతాలే మా బాట వుల్లంకి లోకేష్**



మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు మొదలయ్యాయి. గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో శ్రీరామ పవన్‌ధీర్ రాక సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. నియోజకవర్గం నలుమూలల నుంచి యువత భారీ ఎత్తున కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతుండటంతో బందరులో హస్తం పార్టీకి పూర్వవైభవం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల నాయకత్వంపై, రాహుల్ గాంధీ ఆశయాలపై నమ్మకంతో పవన్‌ధీర్ సమక్షంలో యువత పెద్ద ఎత్తున పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పవన్‌ధీర్, యువత తలచుకుంటే మార్పు అసాధ్యమేమీ కాదని ఉద్ఘాటించారు.యువత హక్కుల కోసం సమరంఈ సందర్భంగా కృష్ణా జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు వుల్లంకి లోకేష్ మాట్లాడుతూ.. జిల్లాలో యూత్ కాంగ్రెస్‌ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.నిరుద్యోగం, విద్యార్థుల సమస్యలు, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుంది. యువత గొంతుకను అసెంబ్లీ సాక్షిగా వినిపించే సత్తా ఒక్క కాంగ్రెస్‌కే ఉంది.అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నేతలు సయ్యద్ నూరుద్దీన్, అఖ్తర్ జమానీ బేగం, నల్లబోలు స్యామ్యుల్ తదితరులు పాల్గొన్నారు. యువత చొరవను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో బందరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని వారు స్పష్టం చేశారు. ఈ భారీ చేరికలతో మచిలీపట్నం రాజకీయాల్లో ఇప్పుడు పవన్‌ధీర్ పేరు మారుమోగుతోంది.



## బంటుమిల్లి మండలం నాగన్నచెరువు గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి పెడన



బంటుమిల్లి మండలం నాగన్నచెరువు గ్రామంలో బుధవారం నాడు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజా దర్బారును సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు.ప్రజలు నేరుగా తమ వినతులు, సమస్యలు, అభ్యర్థనలను ఎమ్మెల్యే తెలియజేసి పరిష్కారం కోరగా, వెంటనే స్పందించిన కాగిత కృష్ణ ప్రసాద్ ప్రతి సమస్యను తక్షణమే నమోదు చేయించి, సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రజల ఇబ్బందులను వాయిదా వేయకుండా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం లక్ష్యం ప్రజల వద్దకే పాలన చేరేలా చూడడమేనని, ఇకపై ప్రజలు ఎటువంటి సమస్య లతో ఇబ్బంది పడకుండా ప్రజా దర్బారుల ద్వారా పరిష్కారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అంచనాలను నెరవేర్చడంలో తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.ప్రజా దర్బారులో స్థానికులు తమ గృహ, విద్యుత్, రోడ్లు, పెన్షన్లు, వైద్య సేవలు వంటి వివిధ సమస్యలను వివరించారు. సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## చెత్త వేస్తే శిక్ష తప్పదు.. స్వచ్ఛ సైనికులుగా మారండి

-బ్లాక్ స్పాట్ లను గ్రీన్ స్పాట్ లుగా మారుస్తాం

- గాదిరెడ్డి గారి వీధిలో స్వయంగా చెత్తను తొలగించిన ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్

(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా )



నగర ప్రజలు కేవలం నివాసితులుగా మాత్రమే కాకుండా స్వచ్ఛ సైనికులుగా ఎదిగి, తమ పరిసరాలను కాపాడుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం నగరంలోని 44వ డివిజన్, గాదిరెడ్డి గారి వీధిలో డాక్టర్ మల్లికార్జున రావు ఆసుపత్రి సమీపంలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు.క్షేత్రస్థాయిలో స్వ చ్ఛ పోరుజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ స్ఫూర్తితో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ స్వ యంగా చేతిలోకి 'స్వచ్ఛ ఆయుధాన్ని (పట్టకారు) తీసుకుని మునిసిపల్ అధికారులతో కలిసి చెత్తాచెదారాలను తొలగించారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను చూసి అసహనం వ్యక్తం చేసిన ఆయన, తక్షణమే జెసిబిని రప్పించి మట్టిని తొలగింపజేశారు. ఆ ప్రాంతంలో మళ్ళీ చెత్త వేయకుండా మొక్కలు నాటి గ్రీన్ స్పాట్ గా మార్చాలని అధికారులను ఆదేశించారు.ప్రజల బాధ్యతే కీలకం..అనంతరం మీడియా ప్రతినిధులతో ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు మార్పు రావాలి: కాలువల్లో, రహదారుల పక్కన, కూడళ్ల వద్ద చెత్త వేయడం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మునిసిపల్ వాహనానికే (స్వచ్ఛ రథం) అందజేయాలి. అపార్ట్‌మెంట్లలో నివసించే వారు అంతర్గతంగా సమావేశమై చెత్త నిర్వహణపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలి.శుభ్రం చేసిన ప్రదేశాలలో మళ్ళీ చెత్త వేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మానవతా సంస్థకు అభినందనలుస్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు స్వచ్ఛ సైనికులుగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని ఇంచార్జ్ కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, సచివాలయ కార్యదర్శి నలిని, మానవతా సంస్థ అధ్యక్షులు కిషోర్ బాబు, ప్రతినిధులు రాంబాబు, ముదిగొండ శాస్త్రి మరియు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వీరవల్లి జెడ్పీ హైస్కూల్ పీఈటీ కృష్ణప్రియ పదవీ విరమణ మహోత్సవం

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, గద్దె అనురాధ, దాసరి బాలవర్ధన రావు**



(ప్రజాభూమి కృష్ణా జిల్లా బ్యూరో )

గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలిగా (పీఈటీ) సుదీర్ఘ కాలం సేవలందించిన గుత్తా కృష్ణప్రియ గారి పదవీ విరమణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. గత 43 ఏళ్లుగా క్రమ శిక్షణతో కూడిన విద్యను, క్రీడా స్ఫూర్తిని విద్యార్థులలో నింపిన ఆమె సేవలను పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, తెలుగు దేశం పార్టీ జాతీయ కోశాధికారి మరియు మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. వారు కృష్ణప్రియ ని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ఒకే పాఠశాలలో నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించడం సామాన్యమైన విషయం కాదని, కృష్ణప్రియ ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు.



పాల్గొన్న ఇతర నేతలుఈ వేడుకలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావు తదితరులు పాల్గొని కృష్ణప్రియ కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# ప్రజాభూమి




### రాజకీయ దిగ్గజ నేత నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సంతాపం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

నాదెండ్ల భాస్కరరావు మృతి వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. ఎన్టీఆర్ వంటి ప్రముఖ నాయకులతో కలిసి పని చేసిన ఆయన రాజకీయ రంగానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. భాస్కరరావు జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారికి ధైర్యం, మనోబలం కలగాలని ఆకాంక్షించారు.

### హెల్మెట్ తప్పనిసరి
### ఏలూరులో సంయుక్త తనిఖీలు, అవగాహన కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఏలూరు నగరంలో పోలీసులు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా హెల్మెట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ఏలూరు కొత్త బస్టాండ్ సమీపంలో ఆర్టీవో అధికారులు, త్రీ టౌన్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు చేపట్టారు. వాహనదారులను ఆపి హెల్మెట్ అవసరాన్ని వివరించడంతో పాటు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించాలంటే హెల్మెట్ ధరించడం అత్యంత కీలకమని అధికారులు తెలిపారు. అయితే ఈ తనిఖీల్లో ఆశ్చర్యకరమైన విషయం వెలుగుచూసింది. పెద్ద సంఖ్యలో మోటార్ సైకిల్ నడిపే వారు ఇప్పటికే హెల్మెట్ ధరించి ఉండడం గమనార్హం. ఇది ప్రజల్లో భద్రతపై అవగాహన పెరుగుతోందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు ఇకపై కూడా నిరంతరం కొనసాగుతాయని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు హెచ్చరించారు.

### ఎరువుల దుకాణాల తనిఖీ

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండల వ్యవసాయాధికారి జొన్నలగడ్డ భవాని బుధవారం మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యంత్రాల్లో నమోదైన నిల్వలు మరియు భౌతిక నిల్వలు సరిపోలేలా చూసుకోవాలని డీలర్లకు సూచించారు. ఎరువుల విక్రయాలు జీవ గుర్తింపు విధానం ద్వారా మాత్రమే నిర్వహించాలని, అధికృత సరఫరాదారుల నుంచే నిల్వలు పొందాలని తెలిపారు. మండలంలో ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. విక్రయించిన ప్రతి ఎరువుకు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, నిల్వ రిజిస్టర్ మరియు బిల్లు పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. రైతులు కూడా కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. నియమాలు పాటిస్తూ విక్రయాలు నిర్వహించాలని మండల వ్యవసాయాధికారి స్పష్టం చేశారు.

### వంగూరు గ్రామంలో పేకాడుతున్న 12మంది అరెస్ట్.
### -రూ.2.04 లక్షలు స్వాధీనం.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

పెదవేగి మండలం వంగూరు లో పేకాట శిబిరంపై పెదవేగి ఇన్స్పెక్టర్ సి.హచ్.రాజశేఖర్ దాడి చేసి 11 మంది అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 2.04 లక్షల నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సి.ఐ. రాజశేఖర్ మాట్లాడుతూ వంగూరు గ్రామ పరిధిలో రహస్యంగా జూదం ఆడుతున్నారన్న సమాచారంతో పేకాట స్థావరం పై దాడి చేసి నిందితుల వద్ద నుండి రూ. 2.04 లక్షల రెండు లక్షల నాలుగు వేలు భారీ నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్కడ జూదం ఆడుతున్న 11 మంది ముద్దాయి లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వారి వద్ద ఉన్న 12 మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో ఉన్న 8 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

### జనాభా గణన-2027 శిక్షణ కార్యక్రమం ముగింపు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన జనాభా గణన-2027 శిక్షణ కార్యక్రమం ముగిసింది. ముగింపు సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ జి. పవన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సరైన సమాచారం సేకరించి ప్రభుత్వానికి అందించాల్సిన బాధ్యత ఎన్యుమినేటర్లు, సూపర్వైజర్లపై ఉందని తెలిపారు. వారు సమర్థంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ ఏ.ఆర్. సుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖ అధికారి కే. ఆనంద్ కుమార్, ఫీల్డ్ ట్రైనర్లు కే. హజరయ్య, ఆర్. సాంబశివరావు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా మంచినీటి చెరువులను నింపాలి

- పశువులు, పక్షులు దాహార్తిని తీర్చేందుకు నీటి తోట్టేలను ఏర్పాటు చెయ్యాలి.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశం మందిరంలో బుధవారం జిల్లాలో త్రాగు నీరు, పారిశధ్య, జల్ జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులు పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామానికి త్రాగు నీటిని పక్కగా అందించే ప్రక్రియలో భాగంగా ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులు సమన్వయంతో జిల్లాలోని మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ఆదేశించారు. జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా 1223 పనులు లక్ష్యానికి ఇప్పటివరకు 11.23 కోట్ల రూపాయలతో రూ 858 పనులను పూర్తి చేసామన్నారు. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చెయ్యాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లాలో 266 హౌసింగు కాలనీలకు సంబంధించి రూ 861 లక్షలు రూపాయలతో 96 పనులను పూర్తిచేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను పూర్తిచేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో త్రాగునీటికి సంబంధించి పిజిఆర్ఎస్ లో నమోదైన ప్రతి పిటిషన్ను పరిష్కరించాలన్నారు. జిల్లాలో హర్ ఘర్ జల్ పథకం ద్వారా 18 ఎన్ వి ఎస్ పనుల



ను చేపట్టేందుకు రూ 8572 లక్షల రూపాయలను మంజూరు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించడం జరిగిందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్ వంటి 505 పనులు లక్ష్యానికిగాను ఇప్పటివరకు 493 పనులు పూర్తి చేశామన్నారు. మిగిలిన 12 పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశువులకు పక్షులకు నీటి కొరత లేకుండా నీటి తొట్టెలు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. శ్రీసత్య సాయి ప్రాజెక్టు అమలులో ఉన్న గ్రామాల్లో నీటిని సరఫరా చేసే పైపులైన్ల ప్రదేశాల్లో విద్యుత్తు శాఖ పోల్స్ ఏర్పాటు చేసే సమయంలో పైపులైన్లకు ఆటంకం లేకుండా విద్యుత్తు శాఖ, పంచాయతీ, ఆర్డబ్ల్యూ శాఖ అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి జి. త్రినాధబాబు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హబీబ్ భాషా, నీటిపారుదల శాఖ యస్ఇ సి.హెచ్.దేవప్రకాష్, పంచాయతీ రాజ్ యస్ఇ జెడ్.రమేష్, డైలాల్లాల్ ఐసిడియస్ పిడి పి.శారద, జిల్లా గ్రౌండు వాటరు డిడి పైలా కోదండరామ్, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, డిఆర్డీఏ పిడి టి.వి.విజయలక్ష్మి, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే కార్యక్రమాలను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా అమలు చెయ్యాలి

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో బుధవారం జిల్లాలో జరుగుతున్న రీ-సర్వే, పట్టాదారు పాసుపుస్తకాలు, 22 ఏ సమస్యలు, పిజిఆర్ఎస్ లో వచ్చిన పిటిషన్ల పరిష్కారం వంటి అంశాలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్. దేవకీదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ముఖ్యంగా పట్టాదారు పాసు పుస్తకాలలో జాయింటు ఎల్పీఎంలు, భూవిస్తీర్ణంలో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే అవి పూర్తిగా సరిచేసి మాత్రమే రైతులకు అందించాలని స్పష్టం చేశారు. రీ-సర్వే ఫేజ్ 1, 2, 3, 4 అమలు పురోగతి, పట్టాదారు పాసు పుస్తకాలు ముద్రణ మరియు పంపిణీపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. కొత్తగా రీ-సర్వే చేపడుతున్న గ్రామాల్లో అత్యంత జాగ్రత్తగా సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా



సర్వే నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే పూర్తి చేసిన ఫేజ్ 1, 2, 3 లకు సంబంధించిన రికార్డులను రైతులకు సులభంగా అందుబాటులో ఉంచడంతో పాటు, వాటిని డిజిటల్ రూపంలో ఆన్లైన్‌లో పొందుపరచాలని జిల్లా సర్వే విభాగాన్ని ఆదేశించారు. పట్టాదారు పాసుపుస్తకాలు విషయంలో ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, జాయింటు ఎల్పీఎంలు, భూవిస్తీర్ణంలో తేడాలు, ఇతర రికార్డులు లోపాలు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దిన తరువాత మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. రైతులకు సరైన భూహక్కులు అందేలా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా జరిగితే రైతులకు భూ హక్కులపై స్పష్టత కలుగుతుందని, ఫేజ్ ఫోర్ పనులను నిర్దిష్ట గడువులోపుగా పూర్తిచెయ్యాలని అధికారులను ఆదేశించారు. జనవరి నుండి ఏప్రిల్ వరకు రీ సర్వే, మ్యూటిషన్ పూర్తయిన గ్రామాల్లో ఎటువంటి అవకతవకులకు తావు లేకుండా మరోసారి వెరిఫికేషన్ చేసుకొని మే నెల నాటికి పక్కా డేటా తో ఉండాలన్నారు. మే నుండి ఆగస్టు వరకు నిర్వహించే రీ సర్వే కు సంబంధించి రైతులకు ముందుగానే సమాచారాన్ని అందించే విధంగా పక్కా కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. 22ఏ భూ సంబంధిత సమస్యలపై పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ధరఖాస్తులను ఎన్ని వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి రైతుకు పాస్ పుస్తకం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడ వివాదాలు తావులేకుండా పంపిణీ ప్రక్రియను నియోజకవర్గ మంత్రి, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులను కార్యక్రమానికి ఆహ్వానించి పంపిణీ చెయ్యాలని అన్నారు. అదేవిధంగా పంపిణీ షెడ్యూల్‌పై గ్రామస్థాయిలో ముందస్తు సమాచారాన్ని అందించేందుకు వీఆర్ఏలు, గ్రామ సర్వేఅధికారులు సమన్వయంతో పనిచెయ్యాలని తెలిపారు. ఈ సందర్భంగా రికార్డులు నిర్వహణ, ఫీల్డ్ స్థాయి అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలు నాణ్యతపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చి, పనితీరును మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవోలు యం.వి.రమణ, ఇన్చార్జి ఆర్డీవో ఐ.కిషోరు, జిల్లా సర్వే సహాయ సంచాలకులు అన్సారీ, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ కృత్రిమ కాళ్లతో దివ్యాంగులకు నూతన జీవితం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 9 మంది దివ్యాంగులకు ఆధునిక సాంకేతికతతో తయారైన హైటెక్ కృత్రిమ కాళ్లను అమర్చారు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ఫార్మసిస్ట్ కొడాలి వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ, తక్కువ బరువుతో, సౌకర్యవంతంగా, దీర్ఘకాల మన్నిక కలిగిన ఈ



కృత్రిమ కాళ్లు దివ్యాంగులు సాధారణ జీవితాన్ని సులభంగా గడపడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. హీల్ సంస్థ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ, దాతల సహకారంతో ఇప్పటి వరకు సుమారు 900 కృత్రిమ కాళ్లను అవసరమైన వారికి అందజేసినట్లు వెల్లడించారు. అనాధలు, అంధులు, దివ్యాంగులకు సంస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు శివబాబు, వై. కిషోర్, వి. రామస్వామి, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా మరియు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సిబ్బందికి రెండు రోజుల శిక్షణా తరగతులు.

**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

మండలంలోని రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పసుపులేటి బాలాజీ తెలిపారు. స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ మొదటి రోజు శిక్షణా తరగతులలో భాగంగా కంసాలికుంట, పులిరాముడుగూడెం, చీమల



వారి గూడెంలలో ఉన్న ప్రకృతి వ్యవసాయ ఆచరించే రైతుల పంట పొలాలను సందర్శించినట్లు చెప్పారు. ఆయా పంటల సందర్శన అనంతరం పంటల రక్షణకు ఉపయోగించే కషాయలు ద్రవ జీవ అమృతం, ఘన జీవ అమృతం, బ్రహ్మాస్త్రం, బీజ అమృతం, విత్తన గుళికల తయారీ విధానం, పంటల రక్షణకు ఏ పంటకి ఏ కషాయాన్ని, ఎంత మోతాదు వాడాలి అనే అంశంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమలో చీమల వెంకటేశ్వరరావు,శ్రీను, సిబ్బంది హాజరయ్యారు.

## డిగ్రీ కళాశాలలో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ద్విదశాబ్ద వేడుక

**మొక్కలు నాటిన అధ్యాపకబృందం**

**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ద్వి దశాబ్ద వేడుకను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీకి అనుబంధ కళాశాల స్థానిక డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ పియు వివిఎన్. మణీంద్రరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మణీంద్రరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. మన పరిసరాలలో మొక్కలు పెంచడం వలన పర్యావరణానికి మేలు జరిగి, పరిశుభ్రమైన





వాతావరణం ఉంటుందని అన్నారు. పచ్చదనంతో ఉన్న పరిసరాలు ఆరోగ్యానికి, ఆహ్లాదానికి తోడ్పడతాయని తెలిపారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ 20 వసంతాలు పూర్తిచేసుకుని తృతీయ దశా బ్దంలోకి అడు గుపెడుతున్న సందర్భంలో శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమము లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వడ్డాది శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.అక్కులన్న, తెలుగు అధ్యాపకురాలు వై. సునీత, పొలిటిక్స్ అధ్యాప కుడు కె.శ్రీను, కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ కె.శాంతిబాబు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.

## అమృత్ 2.0తో ఏలూరులో మంచినీటి వనరుల అభివృద్ధికి వేగం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

నగరంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని మంచినీటి వనరుల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. అమృత్ 2.0 నిధులతో చెరువుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పంపుల చెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి 48 ఎకరాల ఒకటే చెరువుగా రూపుదిద్దే ప్రణాళిక సిద్ధం చేసినట్లు



తెలిపారు. ప్రస్తుతం తక్కువ లోతులో ఉన్న చెరువును మరింత లోతుగా మార్చి, పూడిక మట్టిని తొలగించి, గట్లు బలోపేతం చేసే చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. అదనంగా మరో ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణంపై కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ పనులన్నింటిని అధికారులతో సమన్వయం చేసుకుంటూ వేగంగా పూర్తి చేసి, వేసవిలోనే ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. అధికారులు కూడా క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

### వృత్తి విద్యార్థులకు కిట్ల పంపిణీ





**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో హెల్త్ కేర్ మరియు బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ కోర్సుల్లో శిక్షణ పొందిన విద్యార్థులు స్థానిక ఆసుపత్రులు, బ్యాంకుల్లో పది రోజుల పాటు ఇంటర్న్‌షిప్‌లో పాల్గొని ప్రాథమిక నైపుణ్యాలను సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమగ్ర శిక్ష వృత్తి విద్య విభాగం అందజేసిన కిట్లను ప్రధానోపాధ్యాయులు పి.వి. రమణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే వృత్తి విద్య అందించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. కిట్లు ప్రాయోగిక అభ్యాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య శిక్షకులు గోపి, మౌనికతో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జూదరులపై పోలీసుల దాడి - 10 మంది అదుపులోకి



**ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు పట్టణ శివారు లో జూదం నిర్వహిస్తున్న వారిపై నూజివీడు టౌన్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.15,080 నగదు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్‌కు అందిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారు ఝూమున ఆర్ఆర్ పేట శివార్లలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న వారిపై మహిళా హెడ్ కానిస్టేబుల్ బి. ఝాన్సీ లక్ష్మి భాయి సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో పది మంది వ్యక్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పట్టుబడిన వారిపై నూజివీడు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పట్టణ పరిధిలో జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మాకు, దేశానికి అత్యంత ముఖ్యం

- మంత్రి కందుల దుర్గేష్ భావోద్వేగం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యం కోసం రాజమహేంద్రవరంలో 'రుద్ర ఏకాదశిని సహిత మహా మృత్యుంజయ పాశుపత హవనం'





ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ రాజమహేంద్రవరంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర జనసేన అధ్యక్షులు ఎన్నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆనం కళాకేంద్రం ప్రాంగణంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన రుద్ర ఏకాదశి సహిత మహా మృత్యుంజయ పాశుపత హవనంలో మంత్రి దుర్గేష్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమ గుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి, స్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. "రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మా అందరికీ మార్గదర్శి. ఆయనకు జరిగేది చిన్నపాటి శస్త్రచికిత్స అయినా, అది మాలో ఆందోళన కలిగిస్తుంది. ఆయన ఆరోగ్యం మాకే కాదు, ఈ దేశానికి కూడా చాలా అవసరం. భగవంతుడు ఆయనకు అపారమైన శక్తిని, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, ఆయన త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలోకి రావాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాను." అని మంత్రి దుర్గేష్ అన్నారు. "అధికారం కొందరికే పరిమితం కాకూడదని, పేద ప్రజలకు అండగా ఉండాలని పదేళ్ల పాటు అకుంఠిత దీక్షతో పోరాడి జనసేన పార్టీని అధినేత పవన్ కళ్యాణ్ అధికారంలోకి తీసుకువచ్చారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా తన శాఖల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారు. రాజమహేంద్రవరంలో ఈ యజ్ఞాన్ని అద్భుతంగా నిర్వహించిన ఎన్నాగుల శ్రీనివాస్ కి, పాల్గొన్న జనసేన శ్రేణులకు నా అభినందనలు." అని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, మరింత ఉత్సాహంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజా సేవలో మమేకం కావాలని కోరుకుంటున్నానని భగవంతున్ని ప్రార్థించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి త్వరగా కోలుకోవాలని పాదయాత్ర చేసిన జనసేన నేతలు

ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్య కారణంతో సర్జరీ జరిగిన విషయం అందరికీ తెలిసిందే, ఈ సర్జరీ సమస్య త్వరగా పూర్తి అవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యంతో ప్రజలకు తన సేవ అందించాలని, సమస్య త్వరగా పూర్తయి సంపూర్ణ ఆరోగ్యంతో రాష్ట్ర ప్రజల సేవలో తిరిగి పాల్గొనాలని ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని, కొణిదెల కుటుంబ సభ్యులు ఇంటి ఇలవేల్పు గా కొలిచే ఆంజనేయ స్వామి ఆశీస్సులతో, జగ్గంపేట గ్రామదేవత రావులమ్మ తల్లి ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటూ జగ్గంపేట నియోజకవర్గం జనసేన నేతలు జగ్గంపేట గ్రామం నుండి ఎర్రవరం ఆంజనేయస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎర్రవరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, పుష్కర డీసీ కాకిలేటి బాబ్జి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగూలూరి రామ్ దీపు,సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్,జగ్గంపేట నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ సూరపురెడ్డి నరేష్,బూరుగుపూడి నాయకులు రామిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి దేగల విజయ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బలిరెడ్డి గణేష్,గండేపల్లి నాయకులు సత్తి సోమరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరిగోళ్ల రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పితాని వీరబాబు,రామవరం వేణుగోపాల్,ఉలిసి శ్రీనివాస్, తాతజి,సింహాద్రిపురం నాయకులు దోగన్నేశ్వర రావు, మొగిలి వెంకట రమణ, జవ్వది నానీ,జగ్గంపేట నాయకులు మండపాక శ్రీరామ్,సోమవరం నాయకులు ఏనుగుపల్లి శ్రీనివాస్,వాసిరెడ్డి శ్రీను, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్ లను నిర్మాణం చేసి ఐదు రూపాయలకే మూడు పూటలా భోజనం అందిస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ అతిధి గృహం వద్ద ఏర్పాటైన అన్నా క్యాంటీన్ భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు రూ.5లకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, అన్నా క్యాంటీన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతోంది అని అన్నారు.

## చిక్కాలకు జనసేన శ్రేణులు పరామర్శ.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

జనసేన పార్టీ నాయకులు చిక్కాల దొరబాబు ని రామచంద్రపురానికి చెందిన పలువురు జనసేన శ్రేణులు పరామర్శించారు. ఈ మేరకు బుధవారం చిక్కాల దొరబాబు తల్లి చిక్కాల అమ్మాజి ఇటీవల మృతి చెందిన సందర్భంలో దొరబాబు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,అమ్మాజి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈసందర్భంగా అమ్మాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈపరిమర్శలో జనసేన సీనియర్ నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాసరావు , మట్టదుర్గ ,పోలిశెట్టి పెద్దబాబు పడాల లోవరాజు, తదితరులు ఉన్నారు.

## పేరాయి చెరువులో అంబేద్కర్ జయంతి ఉత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పేరాయిచెరువు గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవములలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కడిమి చిన్నవ రాజుమాట్లాడుతూ ప్రపంచ మేధావని అంబేద్కర్ అని తెలిపారు అంబేద్కర్ అన్ని వర్గాలకు కావలసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గెడ్డం సురేష్ బాబు . పెట్టా అప్పారావు. కొంకి ఏడుకొండలు. పేయ్యల వెంకటరమణ. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్న విద్యాసంస్కరణాలు.

## అఖిలభారత ఆదివాసి వేదిక (ఏ ఐటీఎఫ్ ) జాతీయ కన్వీనర్, ఎస్ రామ్మోహన్.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం.



ప్రభుత్వం తీసుకువస్తున్న విద్యాసంస్కరణాలు గిరిజన విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్నాయని అఖిలభారత ఆదివాసి వేదిక జాతీయ కన్వీనర్ ఎస్ రామ్మోహన్ అన్నారు. స్థానిక పత్రికలకు బుధవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆదివాసి కోట రామచంద్రపురం ఐటిడిఏ పరిధిలో 25 ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు నడుస్తున్నాయని, ఈ పాఠశాలల్లో పులి రామన్నగూడెం (బాలుర) రెడ్డి కోపల్లి ( బాలికలు) కోయిదా (బాలురు) ఇటికల కోట (బాలురు) పాఠశాలల్లో ఇప్పటివరకు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యా బోధన జరుగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన సంస్కరణలలో భాగంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను కోట రామచంద్రపురం ఐటిడిఏ పరిధిలో ఉన్న పాఠశాలల్లో నాలుగు మాత్రమే మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు విద్యాబోధన చేయాలని సంస్కరించడం జరిగిందన్నారు. మిగతా పాఠశాలలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యా బోధన జరగాలని సర్క్యులర్ జారీ చేసినట్లు చెప్పారు. ఈ ప్రభుత్వ నిర్ణయం వల్ల గిరిజన విద్యార్థుల విద్యా భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్కరణల కారణంగా విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉంటుందని రామ్మోహన్ అన్నారు. ఆదివాసి ఏజెన్సీ ప్రాంతంలో గతంలో రద్దు చేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కొత్త సంస్కరణలలో భాగంగా ఈ పాఠశాలలన్నిటిని అప్పర్ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి ఆదివాసి గిరిజన విద్యార్థులకు విద్యా బోధన చేయాలని రామ్మోహన్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు.

# ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలి.

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం





ప్రతిఘటనా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ (ఎం. ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు ధర్మల సురేష్ పిలుపునిచ్చారు.సిపిఐ (ఎంఎల్ )పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని గురుగుమిల్లిలో బుధవారం కాకడ కన్నారావు అధ్యక్షతన జరిగిన సభలో సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేందే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మనదేశంలో ఆహార పంటల ఉత్పత్తికి అత్యధిక శ్రమ, ఖర్చు అవుతుందని మన వ్యవసాయ ఉత్పత్తులను అమెరికాలోఅమ్మితే 10% టాక్స్ ఉందని, అమెరికా సరుకు మనదేశంలో అమ్మితే ఎటువంటి ట్యాక్స్ లేకుండా వెసులుబాటు కల్పించడం వల్ల మన వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతింటుందని విమర్శించారు. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా దేశభక్తి యుత పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు కారం రాఘవ, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ. పిడిఎస్యు జిల్లా నాయకులు ఈ. భూషణం, పి వై ఎల్ జిల్లా కన్వీనర్ తగరం బాబురావు, కెచ్చెల పోతిరెడ్డి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకుడు కె.ప్రతాప్, తదితరులు హాజరై, ప్రసంగించారు.

ప్రభుత్వ స్కూల్ లో చదివించి

# ఆదా అయిన డబ్బుతో ఇంజనీరింగ్ ఫీజులు చెల్లించుకోవచ్చు

## ఎం ఈ ఓ-2 ఎం వెంకటేశ్వరావు

ప్రజాభూమి ప్రతినిధి-సఖినేటిపల్లి



పిల్లలని కార్పొరేట్ పాఠశాల్లో కాకుండా ప్రభుత్వ స్కూల్ లో చదివిస్తే రూ. 5లక్షల నుంచి రూ. 10 లక్షలు వరకు ఆదా చేసుకోవచ్చు అని అలా ఆదా అయిన డబ్బుతో ఇంజనీరింగ్ ఫీజులు చెల్లించుకోవచ్చు అని ఎం ఈ ఓ -2 ఎం వెంకటేశ్వరావు అన్నారు.మండలం లోని మండల ప్రజా పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్ మహాలక్ష్మమ్మ టెంపుల్ మోరి నందు పాఠశాల వార్షికోత్సవం అత్యంత వైభవంగా గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు సమక్షంలో మంగళవారం సాయంత్రం నుండి రాత్రి వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ సభ్యులు గ్రామ వార్డు మెంబర్లు మరియు ప్రముఖులు విచ్చేశారు. ముఖ్య అతిధి గా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి -2 మద్దాలి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ పాఠ శాల ప్రగతి లో మొదటి స్థానం ఉండటం పట్ల ఈసందర్భంగా ఉపాధ్యాయులను అభినందిస్తున్నట్లు తెలిపారు. తాను కూడా ఈ పాఠశాల్లో నే చదువుకుని ఎం ఈ ఓ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. కార్పొరేట్ స్కూల్ కంటే విద్యా ప్రమాణాలు అందించే ప్రభుత్వ పాఠ శాలాల్లో చదువుకున్న విద్యార్థులు నిజజీవితంలో ఎదుర్కొనే కష్టాలను ఎదుర్కొని, విజయాలు సాధించ గలరని అన్నారు. ఆణి ముత్యాలను తయారు చేయవచన్నారు. స్కూలు కాంప్లెక్స్ చైర్మన్ శ్రీధర్ కృష్ణ ఈ ప్రోగ్రాం చివరి వరకు ఉండి విజయవంతం చేసినందుకు పాఠశాల ఉపాధ్యా యులుకు కృతజ్ఞతలు తెలిపారు . పాఠశాల విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులు వివిధ రకాల విద్యా ప్రతిభాపాటవాలు ప్రదర్శించి తల్లిదండ్రులు మరియు గ్రామస్తుల మన్ననలు పొందారు. అలాగే ఈ కార్యక్రమంలో హై స్కూల్ నుండి మరియు ఇతర పాఠశాలల నుండి వచ్చి కార్యక్రమంలో విజయవంతం చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 8 సంవత్సరాల పాటు స్కూల్ అభివృద్ధికి పాటుపడుతూ విద్యార్థులను తీర్చిదిద్ది బదిలీపై వెళ్లిన ఉండపల్లి వెంకట సత్యనారాయణ ని గ్రామస్తులు ఘనంగా సత్కరించడం జరిగింది. పలు విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందాజేశారు. సభకు అధ్యక్షత వహించిన పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ ఆర్ నాగార్జున రావు ఉపాధ్యాయులు వి . మురళీకృష్ణ, టీ . సుబ్బలక్ష్మి పి .రత్న వాణి మరియు ఉండపల్లి గిరిబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా

# రైతులకు పిఎండిఎస్ విత్తనాల పంపిణీ




ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట

రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రైతులకి రుతుపవనాల వర్షం రాకముందే పొడి వాతావరణంలోనే విత్తనాలు వెదజల్లే పద్ధతి, పిఎండిఎస్ ని సిఫార్సు చేసి దానిలో 32 రకాల పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు బుధవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందించడం జరుగుతుంది. జీలుగా జనము మినుము పెసర నువ్వులు అలసందలు మొదలగు వివిధ రకాల వివిధ జాతుల పంట విత్తనాలను తగుపాళ్లల్లో కలిపి పిఎండిఎస్ కిట్ తయారు చేయడం జరుగుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయం విభాగం సిబ్బంది రైతులకి అలవాటు చేస్తూ గ్రామాల్లో ప్రదక్షిణ క్షేత్రాలు నిర్వహిస్తున్నారు . ఈ సంవత్సరం పెద్ద ఎత్తున ఈ పచ్చిరొట్ట విత్తనాలు వేసవి కాలంలోనే వెదజల్లే పద్ధతిని రైతులకి విస్తృత స్థాయిలో పరిచయం చేయడానికి వ్యవసాయ శాఖ కూడా సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపడుతోంది. దీని ద్వారా భూసారం పెరగడంతో పాటు భూ ఉపరితలంపై వేడి తగ్గి భూమిలో సూక్ష్మక్రముల అభివృద్ధి జరిగి పంట పొలాలు సారవంతం అవుతాయని. ఈ విధానాన్ని జగ్గంపేట గండేపల్లి ఏలేశ్వరం ప్రత్తిపాడు నాలుగు మండల లోనూ కూడా అమలు చేస్తున్నట్టు జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు గరిమెల శ్రీనివాస్ తెలిపారు. గొల్లలగుంట గ్రామంలో జగ్గంపేట మండలానికి కావలసిన 2500 ప్యాకెట్లు తయారు జరుగుతోందని రైతులకు 8 కిలోల విత్తనాలు సంచి 500 రూపాయలకి అందిస్తున్నామని జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి నరసింహ తెలియజేశారు. ప్రస్తుత సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు ఉండొచ్చు అన్న అంచనాతో వీటి వినియోగం తప్పనిసరి అని శాసనసభ్యులు సూచించారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు.




ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న జనసేన పార్టీ అధినేత ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా ఉండాలని, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు బుధవారం కాజులూరు మండలం కోలంక గ్రామంలో గల కనకదుర్గమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం తోపాటు శాంతి హోమం చేయించారు. ఈకార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షుడు బొండా వెంకట నరసింహ నాయుడు, కూటమి నాయకులు మేడిశెట్టి తాతారావు, బొండా వెంకటేశ్వరరావు, మరెళ్ళ నాగేశ్వర రావు, కంబాల సూరిబాబు, మేడిశెట్టి శంకర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన మోరి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

-ఆద్యంతం అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు




ప్రజా భూమి ప్రతినిధి-సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండలం మోరి మహాలక్ష్మమ్మ టెంపుల్ మోడల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం సాయంత్రం అత్యంత ఘనంగా జరిగాయి. చిన్నారుల సంస్కృతి కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఐదవ తరగతి విద్యార్థిని ఉండపల్లి శర్మద చేసిన భక్త ప్రహ్లాద ఏకపాత్ర భినయం అందర్నీ అలరించింది. శర్మద భక్త ప్రహ్లాదుడి వేషధారణలో ఏకధాటిగా 15 నిమిషాల పాటు భక్త ప్రహ్లాదుడి శ్లోకాలు ఎక్కడ ఆగకుండా వల్లించడం అందరిని ఆకట్టుకుంది. అదేవిధంగాపాఠశాల మూడో తరగతి విద్యార్థి మోహన్ చేసిన శ్రీనాథ కవి సార్వభౌముడు, నాలుగవ తరగతి విద్యార్థిని హవీలా శ్రేష్ట ఇచ్చిన ఇంగ్లీష్ స్పీచ్ మరియు డాన్స్ పెర్ఫార్మెన్స్, యోహిత్ చేసిన సుభాష్ చంద్రబోస్ వేషధారణ మరియు మానస చేసిన ఝాన్సీ రాణి లక్ష్మీబాయి వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని ప్రదర్శనలు చేసిన విద్యార్థులు అందరికీ ఎం ఈ ఓ -2 ఎం వెంకటేశ్వరావు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శ్రీధర్ కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ ఆర్ నాగార్జున రావు, ఉపాధ్యాయులు వి . మురళీ కృష్ణ , టీ . సుబ్బలక్ష్మి , పి .రత్న వాణి, మరియు ఉండపల్లి గిరిబాబు, గ్రామ పెద్దలు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## ప్రధానోపాధ్యాయులు గారపాటి ప్రకాష్‌రావుకు ఘన వీడ్కోలు

-ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రశంసలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



శనివారపు పేట హై స్కూల్‌లో బుధవారం ఉదయం నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు గార పాటి ప్రకాష్‌రావు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దెందు లూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రకాష్‌రావు దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తన సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ప్రకాష్‌రావు సేవలు అమూల్యమని కొనియాడారు. దెందులూరు నియోజకవర్గంలో ఆయన అందించిన విద్యా సేవలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆనందదాయకంగా, ఆరోగ్యంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూ పరిరక్షణ అందరి బాధ్యత

### -ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




సమాజంలోని వారందరూ భూ పరిరక్షణ బాధ్యతగా కృషి చేయాలని కె.బసవనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. హెచ్. రవీంద్రా రెడ్డి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని పాఠశాలలోని మొక్కలను, చెట్లను రక్షించాలని సూచించారు. అలాగే పరిసరాలలోని చెట్లను పరిరక్షించాలని, నీటిని వృథా చేయకూడదని, విద్యుత్తును ఆదా చేయాలని తెలిపారు. అనవసరమైన చోట్ల లైట్లు, ఫ్యాన్స్ ఆపివేయాలని, గుడ్డ సంచులు వినియోగించి, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న జరుపుకునే భూమి దినోత్సవం, 1970లో కాలుష్యానికి వ్యతిరేకంగా జరిగిన ఒక అవగాహన ప్రచారం నుండి ఒక ప్రపంచ ఉద్యమంగా పరిణామం చెందిందని పేర్కొన్నారు. 2026లో వాతావరణ మార్పుల ప్రభావాలు మరింత స్పష్టంగా కనిపించడంతో దృష్టి కేవలం అవగాహన నుండి స్పష్టమైన చర్యల వైపు మళ్లుతోందని తెలిపారు. అనంతరం విద్యార్థులు మొక్కలకు పాదులు చేసి నీరందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.రాజ శేఖర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మి గవి రంగనాథ కళ్యాణోత్సవం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని చలివెందల గ్రామ పంచాయతీలో వెలసిన లక్ష్మి గవి రంగనాథ స్వామి కళ్యాణ రథోత్సవ బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో వెలసిన మూలవిరాట్ రంగనాథ స్వామి విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం లక్ష్మీ సమేత గవిరంగనాథ స్వామి ఉత్సవ విగ్రహాలను అలంకరించి వేద పండితుల మంత్రోచ్ఛారణలు మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో రథోత్సవాన్ని చేపట్టారు. కాగా హిందూపురం నియోజకవర్గం దీపికా వేణు రెడ్డి ఆయా ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ అధ్యక్షులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు తదితర వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యతని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల వృక్ష, జంతు,రసాయన శాస్త్రాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఆధునికత పేరుతో పర్యావరణాన్ని దెబ్బతీసి, భూమిని కలుషితం చేయడం భావితరాలకు ప్రమాదమన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవడం ద్వారా పర్యావరణం దెబ్బతినకుండా కాపాడుకోవచ్చున్నారు. భూమి, మొక్కల పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించి ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, అధ్యాపకులు భోజప్ప, అమరేష్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు శక్తివంతంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది

### - సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి

### - పులివెందుల డీఎస్పీ మురళి నాయక్

ప్రజాభూమి, వేంపల్లె

మహిళలు శక్తివంతంగా ఉంటేనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకోసమే పోలీస్ శాఖ మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ తెలిపారు. కడప జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై బుధవారం స్థానిక ఎంఎంఆర్ కళ్యాణ మండపంలో మహిళలు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.




ఈ సందర్భంగా డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలపై అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై వేధింపులు, గృహ హింస లేదా ఇతర నేరాలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రాథమిక దశలో చేసే చిన్న తప్పిదాలు కూడా భవిష్యత్తును ప్రభావితం చేయవచ్చని ఆయన హెచ్చరించారు. మహిళల రక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అనంతరం సీఐ. నరసింహులు మాట్లాడుతూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించకూడదని సూచించారు. పాఠశాలలకు వెళ్లే బాలికలు ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తిరుపాల్ నాయక్, తాయార్ హుస్సేన్, శ్రీనివాసరావు, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మా, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వర్ణలత, వెలుగు ఏపీఎం వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపల్ కమిషనర్ తీరును నిరసిస్తూ పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన -నిరసన చేస్తూ సొమ్మసిల్లిన కార్మికురాలు

### -కమిషనర్ లో కనిపించని స్పందన -శానిటరీ ఇన్స్ పెక్టర్స్ హామీతో ఆందోళన విరమణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ కమిషనర్ తీరును నిరసిస్తూ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం ఆందోళనకు దిగారు. సిఐటియూ ఆధ్వర్యంలో ఉదయం నుంచే పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కార్మికులు ధర్నా చేపట్టి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల నిరసనకు మున్సిపల్ కమిషనర్ స్పందించకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆగ్రహంతో కార్మికులు కమిషనర్ ఛాంబర్ ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి, కమిషనర్ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తీవ్ర ఎండలో నిరసన తెలుపుతున్న సమయంలో మల్లేశ్వరి అనే మహిళా పారిశుద్ధ్య కార్మికురాలు అకస్మాత్తుగా సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే తోటి కార్మికులు ఆమెకు ప్రథమ చికిత్స అందించి, నీళ్లు తాగించి చెట్టు కింద విశ్రాంతి కల్పించారు. కొంతసేపటికి ఆమె కోలుకోవడంతో ఆందోళన మళ్లీ కొనసాగించారు. ఈ ఘటన జరిగినప్పటికీ మున్సిపల్ కమిషనర్ తన కార్యాలయం నుంచి బయటకు రాకపోవడం కార్మికుల్లో మరింత అసంతృప్తిని రేకెత్తించింది. అనంతరం శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, నిజాం, కేశవులు కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలను తెలుసుకున్నారు. మధ్యాహ్నం నుంచి విధుల్లో చేరవచ్చని హామీ ఇవ్వడంతో కార్మికులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంపై యూనియన్ల పిలుపుతో సమ్మె చేపట్టారు. హిందూపురంలో కూడా అదే నేపథ్యంతో ఈ ఆందోళన జరిగింది. ఆందోళనలో పాల్గొన్న కార్మికులపై చర్యల భాగంగా అదనపు కార్మికులను విధులకు రానీయవద్దని కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా ఆప్కాస్ కార్మికులు కూడా సంఘీభావంగా నిరసనలో పాల్గొన్నారు. కార్మికులు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలకు సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్పి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి రాము సంపూర్ణ మద్దతు పలికి, మాట్లాడారు.





రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, అదనపు కార్మికులపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలి డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్ కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. కనీసం ఆందోళన చేస్తూ మహిళా కార్మికురాలు సొమ్మసిల్లి పడిపోయినా కమిషనర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కార్మికులకు రాజ్యాంగం కల్పించిన సమ్మె హక్కును సైతం కమిషనర్ కాల రాయడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లు అన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ పై ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కమిషనర్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ మూర్తి, ప్రధాన కార్యదర్శి మురళి, కోశాధికారి మల్లయ్య, నాయకులు రామాంజినప్ప, రంగప్ప, శేఖర్, చంద్ర, మంజు, మూర్తి తో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## రైతు ఆదాయం పెంచే దిశగా కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

### -వివిధ ప్రాథమిక రంగాల అధికారుల సమీక్షా సమావేశం లో వెల్లడి.

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

రైతు ఆదాయం పెంచే దిశగా ప్రాథమిక రంగాల శాఖలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ ప్రాథమిక రంగాల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం చేయడానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గతంలో జరిగిన ప్రైమరీ సెక్టర్ సమావేశంలో చర్చించిన అంశాలు నిర్ణయాలపై సమీక్షించడంతోపాటు ప్రస్తుత ప్రగతి గురించి సంబంధిత శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా పశుసంపద అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి రైతుల ఆదాయం పెంచేలా చూడాలన్నారు. ఎరువుల విక్రయాలు ధరలపై అధికారులు తరచూ పర్యవేక్షించాలని అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సి సి ఆర్ సి కార్డ్స్ పొందిన కౌలు రైతులకు 2026-27 సంవత్సరంనకు సంబంధించి పంట ఋణాలను ఇచ్చే విధంగా అన్ని బ్యాంక్ శాఖలు చర్యలు తీసుకోవాలని ఎల్ డి యంను ఆదేశించడం సూచించారు. జిల్లాలో సాగుతున్న పంటల అనుగుణంగా మాత్రమే ఎరువులు వాడేవిధంగా చర్యలు తీసుకోవాలని అవసరం మేరకు పంటల విధానాన్ని మార్పు చేసి అధికారం వచ్చే దిశగా జిల్లా వ్యవసాయ అధికారి కృషి చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోపి ఎం.డి.ఎస్. ఆఫ్ మూన్ మోడల్ పద్ధతిలో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసే విధంగా ప్రణాళికలు తయారు చేసి వ్యవసాయ శాఖ,ఉద్యానవన అధికారులు ఏపీ సీయన్ ఎఫ్ అధికారులు సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు. దీని ద్వారా రాబోయే రోజుల్లో కరవు వలన రైతులు నష్టపోకుండా దిగుబడి సాధించడానికి అవకాశం ఉందని అలాగే జల ధార జల హారతి కింద చేపట్టే పనుల ద్వారా భూగర్భ జలాలు పెరిగిన చోట అధిక నీటిని వినియోగించే వరి మొక్కజొన్న పంటలు బదులుగా ఉద్యానవన పంటలు డ్రిప్ కింద సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో డ్రిప్పు కింద అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసే విధంగా రాయితీపై డ్రిప్ పరికరాలు ఇవ్వడానికి ప్రణాళికలు తయారు చేసుకుని వాటిని ఏపీఎంఐపీ ద్వారా అమలు చేయాలని సూచించారు. ఫర్టిగేషన్ విధానం ద్వారా అధిక దిగుబడి పొందడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విధానాన్ని రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో అన్ని వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని నూతన విధానాలపైన శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా జిల్లాలో అందరూ రైతులకు చేరే విధంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ వారు ప్రణాళికలు తయారు చేసి వాటిని అమలు పరచవలసిందిగా పేర్కొన్నారు. అలాగే నూతన సాంకేతిక విధానాలను అగ్రి స్టార్టప్ కంపెనీ లను గుర్తించి వాటి యొక్క మోడల్ ను పరీక్షించి అలాగే వాటి సర్టిఫికేషన్ చేయించి రైతులలో తీసుకుని పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మార్కెట్ ధరకే పశుసంవర్ధక శాఖ వారు సహకార సంఘం వారు కలిసి ఏడు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద పాల దాణా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా పాడి పశువులు పాల దిగుబడి పెరగడానికి అవకాశం ఉన్నందున రైతులు సద్వినియోగం చేసుకొని మిగిలిన మండలాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేయవలసిందిగా జెడి పశుసంవర్ధక శాఖ సూచించారు. మార్కెటింగ్ శాఖ పరిధిలో ఉన్నటువంటి గోడౌన్లను అవసరం ఉన్న వారికి ఉపయోగించే విధంగా మార్కెటింగ్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఉత్తమ మార్కెట్ విధానాలను అనుసరించాలని, పంటల వారీగా వస్తున్న ఆదాయాన్ని మరింతగా పరిశీలించాలని ఆదేశించారు. సెరికల్చర్ యందు సాగు చేస్తున్నటువంటి పంటల విస్తీర్ణంలో 6000 ఎకరాలలో ఏపీ సీఎఫ్ పద్ధతుల ద్వారా సాగు చేసే విధంగా రైతులలో అవగాహన కల్పించి మంచి దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సెరికల్చర్ అధికారికి ఆదేశించారు. జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం అవ్వడానికి వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో కృషిచేసి వాటిని బలోపేతం చేయవలసిందిగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవి కుమార్, ఉద్యానవన అధికారి పద్మలత, పి.డి. ఆత్మ, నారాయణ నాయక్, ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి, సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రేణుక , డిఆర్ డి ఏ అడిషనల్ పి.డి. రాధా రాణి, డ్వామా పి.డి. సలీం భాష కో-ఆపరేటివ్ అధికారి అరుణ కుమారి, నాబార్డ్ మేనేజర్ అనురాధ ఎఫ్.పి.ఓ. సభ్యులు, వివిధ అగ్రిటెక్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలి -జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చెన్నారెడ్డి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

సీజనల్ వ్యాధుల పట్ల అటు వైద్య సిబ్బంది ఇటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి చెన్నారెడ్డి పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రతి మగ ఆరోగ్య సహాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. బుధవారం స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వా సుపత్రిలో హిందూపురం, మడకశిర మలేరియా సబ్ యూనిట్ పరిధిలో పనిచేస్తున్న మగ ఆరోగ్య సహాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి చెన్నా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మగ ఆరోగ్య సహాయకులు తమకు నిర్దేశించినటువంటి విధుల లక్ష్యాన్ని వుంది శాతం ప్రగతి సాధించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల ప్రభావం ప్రజల మీద పడకుండా ముందస్తు జాగ్రత్తలుగా ఇంటింటికి తిరిగి లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి డ్రైడే ఫ్రైడే ప్రాముఖ్యతను తెలియచేయాలని కీటక జనిత వ్యాధుల బారిన ప్రజలు పడకుండా జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని అధికారులు, ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందాలని తెలియజేశారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి వ్యాధుల తీవ్రత కలిగిన ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. సహాయ మలేరియా అధికారి లక్ష్మీనాయక్ మాట్లాడుతూ, లార్వా దశ నుండి దోమలను నియంత్రించడం ద్వారా సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలకుండా నియంత్రించవచ్చని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రాబోయే సీజన్ లో వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం, మడకశిర మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు శివన్న, సమీవుల్లా, ఎంపిహెచ్ ఇఓ వెంకటేష్ , మలేరియా సూపర్ వైజర్ గంగాధర్ తో పాటు డివిజనల్ స్థాయి మగ ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.



## మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు-శాఖలు పెద్దపీట: జిల్లా ఎస్పీ పి.జగదీష్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




అనంతపురంలో మహిళలు, చిన్నారుల భద్రతపై క్షుణ్ణంగా అవగాహన చేసిన జిల్లా ఎస్పీ. అనంతపురంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం మహిళలు చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి. జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై, సమాజంలో పెరుగుతున్న వివిధ నేరాల నేపథ్యంలో మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. సదస్సులో భాగంగా ఎస్పీ మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక సేవలను పరిచయం చేశారు. ముఖ్యంగా శక్తి యాప్ స్త్రీ రక్ష పోర్టల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. ఈ యాప్‌లు మహిళలకు రక్షణగా నిలుస్తాయని, ప్రతి మహిళ వీటిని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా... బాల్య వివాహాల దుష్ప్రభావాలు మరియు పోక్సో చట్టం గురించి సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే నేరాలకు ఈ చట్టం కఠినంగా అమలవుతుందని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, ఓటిపి మోసాలు వంటి అంశాలపై కూడా ఎస్పీ వివరించారు. గత ఏడాది జిల్లాలో అన్ని రకాల చోరీలలో రూ. 5 కోట్లు సొత్తులు పోగొట్టుకోగా, అదే సైబర్ నేరాలలో రూ. 61 కోట్లు పోగొట్టుకోవడం చూస్తే సైబర్ నేరస్తుల మోసాలు ఎంత ప్రమాదకరమో అవగతమౌతోందన్నారు. అనుమానాస్పద కాల్స్ మెసేజ్‌లు యాప్‌లకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లా స్థాయిలో మహిళలపై నేరాల పరిస్థితిపై గణాంకాలను వెల్లడిస్తూ, 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో “క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్” కేసులు సుమారు 10 శాతం తగ్గినట్లు తెలిపారు. ఇది పోలీసుల కృషితో పాటు ప్రజలలో పెరిగిన అవగాహన ఫలితమని ఆయన పేర్కొన్నారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాల కట్టడికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా, సాగులు సమాచారం తెలిస్తే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మజ, మహిళా అడ్వకేట్ శశికళ, నగరంలోని పలు కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం : వైబ్రేంట్స్ ఆఫ్ కలాం ఫౌండేషన్

ప్రజాభూమిబ్యూరో మైదుకూరు



మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని వైబ్రేషన్స్ ఆఫ్ కలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెయింట్ అలోఫోన్స్ స్కూలు నుండి మార్కెట్ పోరుమామిళ్ల రోడ్డు కూడలి వరకు సెయింట్ ఆల్ ఫోన్స్ లిగోరి స్కూల్ విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వైబ్రేట్ స్కలాం ఫౌండేషన్ డిస్టిక్ కోఆర్డినేటర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాదకద్రవ్య రహిత సమాజం కోసం పాటుపడాలని మాదకద్రవ్య డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం దేశం కోసం ప్రతి ఒక్కరు బాటుపడాలని సమాజంలో డ్రగ్స్ మాతక ద్రవ్యాలు మహమ్మారిగా తయారై సమాజాన్ని పీడిస్తున్నాయి అని విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన కలిగి జాగ్రత్త ఉండాలన్నారు మాదకద్రవ్యాలు డ్రగ్స్ వాడకం వలన శారీరక ఆరోగ్య సమస్యలు అవయవాల దెబ్బతినడం మెదడు, కాలేయం (లివర్), మూత్రపిండాలు మరియు గుండె వంటి ముఖ్యమైన అవయవాలు తీవ్రంగా దెబ్బతినడం రోగనిరోధక శక్తి తగ్గడం శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ బలహీనపడి, ఇన్ఫెక్షన్లు మరియు రోగాల బారిన పడే అవకాశం పెరుగుతుంది. శ్వాసకోశ సమస్యలు: పొగ ద్వారా తీసుకునే డ్రగ్స్ వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, నిరంతర దగ్గు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. గుండె జబ్బులు రక్తపోటు పెరగడం, హృదయ స్పందన రేటులో మార్పులు మరియు తీవ్రమైన సందర్భాల్లో గుండెపోటు లేదా స్ట్రోక్ వచ్చే ప్రమాదం మానసిక మరియు మెదడు సంబంధిత సమస్యలు మెదడు పనితీరు: నిర్ణయాలు తీసుకునే శక్తి తగ్గడం, జ్ఞాపకశక్తి క్షీణించడం మరియు నేర్చుకునే సామర్థ్యం దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త రాజశేఖర్ క్లస్టర్ కోఆర్డినేటర్ గుడిసినపల్లి ఓబయ్య సెయింట్ అల్ ఫోన్స్ లిగోరిస్ కరస్పాండెంట్ ఎస్ఎం ఎం భాష ,పాఠశాల హెచ్ఎం ఇందిరాదేవి ,పాఠశాల విద్యార్థులు ,ఎన్ సి సి కోఆర్డినేటర్ రవి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు - మాజీ డిప్యూటీ సీఎం ఎస్ బి అంజద్ భాష

ప్రజాభూమి, కడప సిటీ:



ఈరోజు కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్ బి అంజద్భాషనివాసకార్యాలయం నందు విలేకరుల సమా వేశం నిర్వహించినారు. ఈ స సమావేశంలో ఆయన మాట్లా డుతూపెద్ద దస్తగిరి హత్య కు సంబంధించి రాజకీయ హత్య గా మార్చే కార్యక్రమం చాలా బాధాకరం అన్నారు. పెద్ద దస్తగిరిని చంపిను కఠినంగా శిక్ష పడాలని కోరుకుంటున్నాం. ఈ హత్యలో మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యనందరెడ్డి ని నిందితుని గా చేర్చే ప్రయ త్నం చేస్తున్నారు అన్నారు. ఆ హత్య వ్యక్తిగత సమస్య, దా నిలో రాజకీయాలకు సంబం ధం లేదుచనిపోయిన దస్తగిరి వైఎస్సార్సీపీఅభిమానిమంచివాడు. పెద్ద దస్తగిరి కి బండి. నిత్యానంద రెడ్డి కి ఎటువంటి వైషమ్యాలు లేవు. చనిపోయిన పెద్ద దస్తగిరి రాబోయే ఎన్ని కల్లో బీసీకి రిజర్వ్ అయితే,అ తనే అభ్యర్థి అన్నారు. రెండు రోజుల నుంచి దాన్ని రాజకీ యం చేయడం మొదలుపెట్టా రు. నిన్న మొన్న కూటమి ప్రభు త్వం,మంత్రులు మాట్లాడు తూ,వైఎస్ ఆర్ సి పి నా య కుల పై నిందలు మోపడం హా స్యాస్పదం. సొంత పత్రికల్లో దానికి తగ్గట్లు వార్తలు, చర్చ లుచేయించడం హాస్యాస్పదం. రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘట న జరిగినా వైఎస్ ఆర్ సి పి నాయకులపైరుద్దుతున్నారు. క పథకం ప్రకారం ఒక అబద్ధ న్ని పదే పదే చెప్పి నిజం చే యాలనిచూస్తున్నారు. చంద్రబాబు కుట్ర రాజకీయాలకు ఒక బ్రాండ్ అంబాసిడర్. జగన్ కానీ, రాజశేఖర్ రెడ్డి కానీ ఏనాడూ హత్యా రాజకీ యాలను ప్రోత్సహించలేదు. పులివెందులలో వర్గాల మధ్య రాజీ చేసి అభివృద్ధి బాట పట్టి చారు. అధికారులునిష్పక్షపాతంగా విచారణ చేయాలి. సొంత ఎజెండాతో పాత వ్యవ హారాలు మనసులో పెట్టుకుని కేసుల్లో ఇరికించడం మంచి పద్ధతి కాదు. టిడిపి ఆఫీసు ను చి వచ్చిన స్క్రిప్ట్ మంత్రులు చదువుతూ లేనిపోని ఆరోప ణలుచేస్తున్నారు. భవిష్యత్తులో దీనికి పర్యవసానం ఎదు ర్కోవాల్సి వస్తుంది గుర్తుంచు కోండి. ఇప్పటికైనా బురద జల్లే కార్యక్రమాలు మానుకోవాలి. రాష్ట్రంలో జరిగే హత్యలను రాజకీయాలకు వాడుకోవడాన్ని ఖండించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బసవ రాజు,మొహమ్మద్ షఫీ, అజ్మ తుల్లా ఖాన్, షంషేర్, శ్రీరంజన్ రెడ్డి, కే బాబు,మాజీ కో ఆప్షన్ సభ్యులు జహీర్, మరియలు, జిల్లా అధికార ప్రతినిధి జయ చంద్ర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, దాసరి శివప్రసాద్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి షిండే రవిచంద్రరావు, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ఇలియాజ్, వెస్ట్ జోన్ మండల అధ్యక్షులు నాగమల్లారెడ్డి, సౌత్ జోన్ మండల అధ్యక్షులు ఐస్క్రీం రవి, వైఎస్ఆర్ టి యు సి జిల్లా అధ్యక్షులు జాషువా, జిల్లా మహిళా అధ్యక్షురాలు టి పి వెంకట్ సుబ్బమ్మ, ఎస్సీ సెల్జిల్లాఅధ్యక్షులువెంకటేశ్వర్లు,నగరఅంగన్వాడిఅధ్యక్షురాలు చైతన్య,నగర రైతు విభాగ అధ్యక్షుడు రూక అశోక్ రెడ్డి, మేధావుల విభాగం నగర అధ్యక్షుడు డాక్టర్ అజ్గర్ అలీ ఖాన్, ఐటీ విభాగం నగర అధ్యక్షుడు నందలూరు ఫయ జ్,నగర సోషల్ మీడియా అ ధ్యక్షులు నిశాంత్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు కంచుపాటి బాబు, నాయకులు సంపత్ కుమార్, వినోద్ కుమార్, ఇబ్రహీం మియా, అజయ్, సలీం సాహెబ్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలలో బదిలీల పేరుతో జరిగే బలవంతపు డేటా సేకరణ ఆపాలి

## సమస్యలు పరిష్కరించకపోగా ఒత్తిడి పెంచడం సరికాదు -ఏఐఎఫ్ఈటిఓ జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




చాలీచాలని వేతనాలతో బతుకులు వెళ్లదీస్తూ,బాలికల విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న కేజీబీవీలలో పనిచేస్తున్న సిఆర్టీలు,పిజిటిలు, మరియు స్పెషలాఫీసర్ల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి, బదిలీల పేరుతో బలవంతపు సమాచార సేకరణ చేస్తూ,వారిపై ఒత్తిడి పెంచడం తగదని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఏఐఎఫ్ఇటిఓ)జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ, మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని బాలికల విద్యాభివృద్ధి కోసం తమ శాయశక్తులా కృషి చేస్తూ, మెరుగైన ఫలితాలు సాధిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పని చేస్తున్న బోధనా సిబ్బందిని బదిలీల పేరుతో దూర ప్రాంతాలకు పంపి, మరింత ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం లాంటి ఆలోచనను విరమించుకోవాలని హితవు పలికారు. అరకొర వేతనాలతో చాలాకాలం పాటు పనిచేస్తూ, దుర్భర జీవితాలను గడుపుతున్న వారి విషయంలో మానవతా దృక్పథంతో స్పందించి,సమస్యలు పరిష్కరించాల్సింది పోయి, ప్రతిసారి ఏదో ఒక సమస్యను వారిపై రుద్దుతూ,వారిని తీవ్ర మానసిక వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. ఎటువంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా బదిలీలు చేస్తున్నాము మీ సమాచారం తీసుకుని జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయాలకు రండి అని హుకుం జారీ చేసి వారిని ఎండలలో వందల కిలోమీటర్లు తిప్పడం సరైన పద్ధతి కాదన్నారు. బదిలీలు కానీ లేదా ఏదైనా పరిపాలనాపరమైన ప్రక్రియలు చేపట్టేటప్పుడు ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, అమలుకు అడుగులు వేయాలే తప్ప నిరంకుశ విధానాలతో సమగ్రశిక్షకు, ప్రభుత్వ విద్యాశాఖకు చెడ్డ పేరు తెచ్చే ఆలోచనలను విరమించుకోవాలన్నారు. న్యాయస్థానాలు వారికి సరైన ఉద్యోగ భద్రత కల్పించండి అని చెప్తున్నప్పటికీ,ఆ విషయాన్ని పట్టించుకోకుండా,అరకొర జీతాలు అయినప్పటికీ స్థానికంగా ఉ ండే సొంత ఇళ్ళలో ఉంటూ,విధులు నిర్వహిస్తున్న వారిని,బలవంతపు బదిలీల పేరుతో దూర ప్రాంతాలకు పంపితే,వారి జీవితాలు మరింత దుర్భరమవుతాయన్నారు. అంతలా బదిలీలు నిర్వహించాలనుకుంటే రిక్వెస్ట్ బదిలీలు, మ్యూచువల్ బదిలీలు నిర్వహించవచ్చని తెలిపారు. వెంటనే మినిమం టైం స్కేల్ అమలు చేయడంతో పాటు,ఇతర అలవెన్సులు,ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించి బదిలీలు చేపడితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

# జననేత జగనన్నకు అడుగడుగునా నీరాజనాలు

## ఎండలను సైతం లెక్కచేయక పోటెత్తిన వీరాభిమానం
## దారి పొడవునా ఆప్యాయతతో చిరునవ్వులతో పలకరింపులు
## జనహృదయనేతతో జనం సెల్ఫీలు

ప్రజాభూమి,పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి పులివెందుల మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండవ రోజు బుధవారం ఇప్పట్ల గ్రామ చేరుకోబోతున్నారని తెలుసుకున్న జనాలు దారి పొడవునా జగన్ కోసం వేచి ఉండడంతో మెయిన్ బజార్ జనసం ద్రోహంతో నిండిపోయింది. దారి పొడవునా మహిళలు ప్రజలు నాయకులు ఆయనను జగనన్న అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటే వారి కోసం ఆయన కాన్వాయ్ నిలబెట్టి వారిని ఆప్యాయంగా పలకరించారు. యువత ఆయనతో సెల్ఫీలు దిగేం దుకు ఉత్సాహం చూపడంతో ఆయనే స్వయంగా సెల్ఫోన్ తీసుకొని సెల్ఫీలు తీసి వారిని ఆనంద పరిచారు. మరి కొంతమంది మహిళలు ఆయనకు చెరుకు రసాన్ని అందజేస్తూ జై జగన్ అంటూ కాబోయే ముఖ్యమంత్రి జగన్ అంటూ కేరింతలు కొడుతూ విజిల్స్ వేస్తూ ఆయనను పల కరించారు. వారిని చూసి అక్కడ కూడా వారితో ఆప్యాయంగా మాట్లాడారు. మరి కొంతమంది వృద్ధులు జగన్మో హన్ రెడ్డి వస్తున్నాడని తెలుసు కొని వయసు లెక్క చేయకుండా గోడలపై నిలబడి జగనన్న అంటూ ఆప్యాయంగా పలకరించారు. కొంతమంది వికలాంగులు జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు వచ్చి ఆయనను ఆప్యాయంగా పలకరిస్తే వారి కోసం ఆయన కాన్వాయ్ దిగి వారి వద్దకు వచ్చి వారిని పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. దారి పొడవునా ఇప్పట్ల వరకు జన సంద్రంలో జగన్ కాన్వాయ్ కొనసాగిం ది. గ్రామాల వద్ద మహిళలు, రోడ్డు పైకి వచ్చి జగన్ ను ఆప్యాయంగా పలకరించారు. వారితో జగనన్న మమేకమై వారిని ఆప్యాయంగా పలక రించారు. చిన్నారులను ఆప్యాయంగా హత్తుకొని ముద్దు పెట్టుకుని వారిని ఆశీర్వదించారు. ఎండను కూడా లెక్కచేయకుండా జగనన్న కోసం జనాలు వేసి ఉండడం చూస్తే జగన్ పై జనానికి ఎంత ప్రేమ ఉ oదో తెలుస్తుంది. జగనన్న ఒక సెల్ఫీ అన్న అంటూ యువతులు ముందుకు రావడంతో ఆయన కాన్వాయ్ నుండి వారితో ఫోటోలు తీసుకోవడంతో వారు చాలా ఆనందించారు. ఇప్పట్ల వరకు జన సంద్రోహంలో జగన్ కాన్వాయ్ కొనసాగా ఇప్పట్ల గ్రామం చేరుకున్న జగన్ కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.

# నాదెండ్ల భాస్కర్ రావు మృతి తీరని లోటు

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

జనసేన పార్టీ పిఏసి చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి భాస్కర్ రావు మృతి తీరని లోటు అని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆకాల మరణానికి చింతిస్తూ పవిత్రాత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# విద్యాభివృద్ధికి వెంకటనాయుడు చేసిన సేవలు అమూల్యమైనవి, వెలకట్టలేనివి

ప్రజాభూమి,పులివెందుల



విద్యాభివృద్ధికి వెంకటనాయుడు చేసిన సేవలు అమూల్యమైనవి,వెలకట్టలేనివి అని ఎంఈఓ 2 రామానాయుడు అన్నారు. బుధవారం పులివెందు ల మం డలం అచ్చవెల్లి గ్రామం లోని జిల్లాప రిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు నంబూరి వెంకట నాయుడు పదవీ విరమణ సన్మాన సభను రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత లో పాఠశాల ఉపాధ్యా యులు అంగడి నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖదికారి -2 రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ వెంకట నాయుడు గారు గణితం ఉపాధ్యాయుడుగా, ఎమ్మార్పీ గా తన ఉద్యోగ జీవితం లో 37 సంవత్సరం లపాటు సుదీర్ఘ ప్రయా ణం చేసి విద్యార్థుల చైతన్యమునకు ఎనలేని కృషి చేసి అంకిత భావంతో సేవలందిస్తూ వివాదరహి తుడిగా పేరొందాడని చెప్పారు. అలాగే సింహాద్రి పురం, లింగాల మండల విద్యాశాఖధికారులు శారదదేవి, రామకృష్ణయ్య, విశ్వనాథరెడ్డి లు వెంకట నాయుడు విద్యాభివృద్ధికి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు సజ్జల రమణారెడ్డి,బండి సుధా కర్ రెడ్డి, నారాయణ స్వామి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, గంగిరెడ్డి, కృష్ణారెడ్డి, మహేశ్వర రెడ్డి,దాదాపీర్,రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, సూర్యుడు నాయక్, మధుసూదన్ రెడ్డి, నాగరాజు నాయక్, వల్లి సాహెబ్ శ్రీనివాసులు బాలయ్య, జార్జ్, సరోజవాణి, విజయలక్ష్మి, విద్యా ర్థుల బృందం వెంకటనాయుడు దంపతులను ఘనంగా సన్మానం చేశారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పై కాంగ్రెస్ వ్యాఖ్యలను ఖండించిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రపంచ ప్రజల అభిమానాలను చూరగొన్న ప్రధాని మోడీపై కాంగ్రెస్ నాయకులు చేసే వ్యాఖ్యలు సంస్కారహీనంగా ఉన్నాయని సుప్రజ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిని ఇష్టమొచ్చిన రీతిలో దూషించడం కాంగ్రెస్ నాయకుల మనస్తత్వాన్ని తెలియజేస్తుందని అన్నారు. పెద్ద నోట్ల రద్దు, 370 ఆర్టికల్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, త్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్య రామాలయ సమస్య పరిష్కారం ఒంటి దేశ సమస్యల పరిష్కారానికి ఆయన ఒక దిక్సూచి అని అటువంటి రాజనీతిజ్ఞున్ని మల్లికార్జున ఖర్గేను ముందు పెట్టి కాంగ్రెస్ నాయకుల దుర్మార్గపు ఆలోచనలను ఆయన నోటి గుండా చెప్పించడం క్షమించరాని విషయమని, దేశ ప్రజలు దీనిని గమనిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ప్రధానిపై విమర్శలు చేసే సందర్భంలో హుందాతనాన్ని ప్రదర్శించాలని ఆమె సలహా ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

## యుటిఎఫ్ నేత సమీర్ బాషా



ప్రజాభూమి, సిద్ధవటం: విద్యార్థుల మేధో వికాసానికి మరియు వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే సరైన వేదిక అని యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సమీర్ బాషా స్పష్టం చేశారు. సోమవారం సిద్ధవటం మండలంలోని పలు గ్రామాల్లో 'బడి పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ బృందం విస్తృత ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా సమీర్ బాషా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్ని వసతులు ఉన్నాయని, ఇక్కడ చదువుకున్న వారు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య మాట్లాడుతూ.. ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తోందని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరికొందరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు ఆశాదీపాలని, పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి సామాజిక బాధ్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సమాజ భవిష్యత్తు అంధకారమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా మూలపల్లి, ఎస్. రాజంపేట, వంటటిపల్లి, జంగాలపల్లి, వెలుగుపల్లి, మాధవరం, భాకరాపేట వంటి పలు గ్రామాల్లో ఉపాధ్యాయులు పర్యటించి, ప్రభుత్వ పథకాలు మరియు సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, రవిశంకర్, సిరాజుల్లా, రామయ్య, చంద్రశేఖర్, షేక్ మౌలాలీ, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వారంలోగా ఉపాధి హామీ బకాయిల చెల్లింపు

## - ఏపీవో నరసింహులు



ప్రజాభూమి, సిద్ధవటం: జాబ్ కార్డు కలిగిన ప్రతి ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని ఏపీవో నరసింహులు తెలిపారు. బుధవారం సిద్ధవటం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కూలీల వేతనాల కోసం బడ్జెట్ విడుదల చేసిందని, గత 6 నెలలుగా ఆగిన వేతనాలు వారం రోజుల్లోపు కూలీల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు. చెల్లింపుల విషయంలో కూలీలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని ఆయన స్పష్టం చేశారు

# మాచుపల్లిలో రేణుక ఎల్లమ్మ తిరునాళ్ల ఏర్పాట్లు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాచుపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ జగజ్జని రేణుక ఎల్లమాంబ అమ్మవారి వార్షిక తిరునాళ్ల మహోత్సవం ఏప్రిల్ 30 నుండి మే 4 వరకు వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సర్వం సిద్ధం చేశారు. ఈ ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గ్రామ సరిహద్దులను కాపాడే గ్రామ దేవతగా అమ్మవారిని భక్తులు విశ్వసిస్తారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుండి భక్తులు హాజరవుతారని ఆలయ పూజారి నరసింహారాజు పేర్కొన్నారు. మే 2 కళ్యాణోత్సవం వేద మంత్రాల నడుమ జరిగే అమ్మవారి దివ్య కళ్యాణాన్ని తిలకించేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. మే 3 బండ లాగుడు పోటీలు రాయలసీమ సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించే వృషభ రాజముల బండ లాగుడు పోటీలు ఈ తిరునాళ్లకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ప్రతిరోజూ రాత్రి వేళల్లో భక్తి సంగీతం, నాటకాలు మరియు వివిధ జానపద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తిరునాళ్లకు వచ్చే భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేలా గ్రామ పెద్దలు చర్యలు తీసుకున్నారు. కడప నుండి సిద్ధవటం మీదుగా మాచుపల్లికి చేరుకోవడానికి ప్రత్యేక ఆటోలు మరియు బస్సు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

# భక్తి శ్రద్ధలతో శ్రీ దుర్గమ్మ ఆలయ మండల పూజ

## - పంచామృతాభిషేకం, చండీ పారాయణం, హోమాలు నిర్వహణ - భక్తులకు తీర్థప్రసాదం, అన్నదానం
## - ఆలయ వ్యవస్థాపకులు ఎమ్. రవికుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని సాయి నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో బుధవారం మండల పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఆలయ అర్చకులు విష్ణు స్వామి నేతృత్వంలో పంచామృ తాభిషేకం నిర్వహించారు. అనంతరం మండల పూజ కార్యక్రమాలలో భాగంగా బ్రహ్మశ్రీ రాయిపెద్ది సుబ్బరామశర్మ నేతృత్వంలో అభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ మండప ఆరాధన, చండీ పారాయణం, చండీ హోమం, గోమాత పూజ, మహా మంగళహారతి, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం దుర్గమ్మ నామస్మరణతో మారుమ్రోగింది. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలదండలతో అలంకరించారు. ప్రతి మంగళవారం సుమంగళి పూజ, ప్రతి శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఒంటిమిట్ట నూతన సీఐగా పి. వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకారం



ప్రజాభూమి, ఒంటిమిట్ట: కర్నూలు రేంజ్ డిఐజి కోయా ప్రవీణ్ ఆదేశాల మేరకు బదిలీపై వచ్చిన పి. వెంకటేశ్వర్లు బుధవారం ఒంటిమిట్ట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్య ధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని, చట్టవిరోధ పనులు చేస్తే ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు.

## ఓయమ్మో వాకాడు ఉప ఖజానా కార్యాలయం.... ఆ పేరు వింటే ప్రజల గుండెల్లో వణుకు




ప్రజా భూమి వాకాడు22:

ప్రజలకు ఉపయోగపడని ఉప ఖజానా కార్యాలయం సిబ్బంది.ప్రజాధనం దుర్వినియోగానికి అండా, దండా అందిస్తున్న అధికారులు. వాకాడు మండలం తిరుపతి జిల్లా ఉప ఖజానా కార్యాలయం సిబ్బంది ప్రజల హక్కులను కాలరాస్తున్నారు.సమాచార హక్కు చట్టాన్ని హేళన చేస్తూ... సమాచారాన్ని దాచిపెడుతూ దరఖాస్తుదారులకు తప్పుడు సమాచారాన్ని అందిస్తూ చట్టం కళ్ళు కాపెడుతూ అధికార దుర్వినియోగం చేస్తూ ప్రజల సొమ్మును దోచుకుంటున్న అధికారులకు వంత పాడుతున్నారు. ఉప ఖజానా కార్యాలయం సిబ్బంది.వాకాడు ఉప ఖజానా కార్యాలయానికి సమాచార హక్కు చట్టం ద్వారా ఒక వ్యక్తి దరఖాస్తు చేసుకున్నాడు. సదరు వ్యక్తి అధికారులు పంపించిన సమాచారం చూసి నిర్ఘాంత పోయాడు.తప్పుడు సమాచారాన్ని అందించిన పౌర సమాచార అధికారి మీద మొదటి అప్పీల్ కి వెళ్లి అక్కడ కూడా న్యాయం జరగకపోతే సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ కు రెండో అప్పీల్ కి వెళ్లే యోజనలో దరఖాస్తుదారుడు ఉన్నాడని తెలుస్తోంది.

## విద్యార్థులకు వేసవి సెలవుల సందర్భంగా జాగ్రత్తలు పాటించాలని సూచించిన శ్రీసిటీ డి.ఎస్.పి బీవీ శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు తమ ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని శ్రీసిటీ డీఎస్పీ బి.వి. శ్రీనివాసులు సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే ఈ కాలంలో పిల్లలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు కూడా వారిపై పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన తెలిపారు. విద్యార్థుల కోసం పలు ముఖ్యమైన సూచనలు వెల్లడిస్తూ, మధ్యాహ్నం 11 గంటల నుండి 4 గంటల వరకు ఎండలో తిరగకుండా ఉండాలని, డీహైడ్రేషన్ నివారించేందుకు ఓ ఆర్ ఎస్ వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు టోపీ లేదా గొడుగు ఉపయోగించడం మంచిదని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రత విషయంలో కూడా విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉపయోగించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం అవసరమన్నారు. సైకిల్ లేదా బైక్ ఉపయోగించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. నీటి వద్ద ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పెద్దల పర్యవేక్షణ లేకుండా చెరువులు, కాలువలు, స్విమ్మింగ్ పూల్‌లలో ఈతకు వెళ్లకూడదని ఆయన హెచ్చరించారు. ఇక ఆన్‌లైన్ భద్రత విషయంలో విద్యార్థులు మొబైల్, ఇంటర్నెట్‌ను పరిమితంగా ఉపయోగించాలి, అపరిచితులతో ఆన్‌లైన్‌లో మాట్లాడకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోకూడదని తెలిపారు. వ్యక్తిగత భద్రత కోసం అపరిచితుల మాటలు నమ్మకూడదని, ఎక్కడికి వెళ్తున్నామో ఇంటివారికి తెలియజేయాలని, అత్యవసర నంబర్లు గుర్తుంచుకోవాలని సూచించారు. ఇంట్లో కూడా ప్రమాదకర వస్తువులకు దూరంగా ఉండాలని, ఎలక్ట్రిక్ పరికరాలు జాగ్రత్తగా వాడాలని, ఒంటరిగా ఉన్నప్పుడు తలుపులు సురక్షితంగా ఉంచాలని చెప్పారు. వేసవి సెలవులను సురక్షితంగా, ఆరోగ్యంగా గడపాలని విద్యార్థులకు శ్రీసిటీ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## చలివేంద్రం ప్రారంభించిన వన్ టౌన్ ఎస్ఐ సుబ్బారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి పట్టణంలో సూపర్ బజార్ వద్ద హోటల్ జయం సురేంద్రబాబు నాయుడు. ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం శ్రీకాళహస్తి వన్ టౌన్ ఎస్ఐ సుబ్బారెడ్డి ప్రారంభించారు ఎస్ఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం వచ్చే భక్తులకు చలివేంద్ర ఏర్పాటు చేయడం చాలా గొప్ప మనస్తత్వాన్ని పేర్కొన్నారు అలాగే శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు వ్యాపార వ్యక్తులు స్వచ్ఛంద సేవ సంస్థలు ఎండ తీవ్రంగా ఉన్నందువలన శ్రీకాళహస్తి దేవస్థానం కు వచ్చే భక్తులకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మురళి నాయుడు సూపర్ మార్కెట్ ఎండి నాజర్ నాగరాజు నాయుడు రాజేష్ నాయుడు దుర్గ రత్నం సుబ్బమ్మ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

## నాయుడుపేట పోలీస్ స్టేషన్‌లో కొలువుదీరిన కొత్త ఎస్ఐ.. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

### డక్కిలి నుంచి నాయుడుపేటకు బదిలీపై వచ్చిన ఎం. శివశంకర్.. నేడు విధుల్లో రిపోర్ట్



ప్రజాభూమి నాయుడుపేట 22:

నాయుడుపేట సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. శివశంకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డక్కిలి పోలీస్ స్టేషన్ నుండి నాయుడుపేటకు బదిలీ అయిన ఆయన, ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేశారు.ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన బ్రహ్మనాయుడు డక్కిలికి బదిలీ అవ్వడంతో, ఆయన స్థానంలో శివశంకర్ నియమితులయ్యారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కొత్త ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ గారికి పోలీస్ సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు

## ఇలాగనూరు గ్రామం ఐదవ తరగతి విద్యార్థి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం ఇలాగనూరు గ్రామం నందు ఉన్నటువంటి ప్రైమరీ పాఠశాల నందు ఐదవ తరగతి చదివి ఆరవ తరగతి హై స్కూల్ కి వెళ్లేటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఉత్తీర్ణమైన విలువలు నేర్పించి నేడు పాఠశాల నందు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించి విద్యార్థిని విద్యార్థులు ఆటల మాటలతో నేడు సంతోషంగా నిర్వహించుకున్నారు ఐదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు తమ యొక్క ప్రైమరీ పాఠశాల జ్ఞాపకాలని గుర్తు చేసుకుని యొక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పంచుకున్నారు ఈ యొక్క పాఠశాల ఐదవ తరగతి విద్యార్థుల విద్యార్థులు వీడ్కోలు ఆవేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఒకటి నుంచి నాలుగవ తరగతి విద్యార్థుల విద్యార్థులకు కూడా పాల్గొని యొక్క విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఆ కార్యక్రమాన్ని లు వారి యొక్క తల్లిదండ్రులకు కూడా పాల్గొన్నారు.



## 25 న జరగనున్న పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పాలీసెట్-2026), నిర్వహణ కు పగడ్బందీగా ఏర్పాట్లు :జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

ఈ నెల 25 న జరగనున్న పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పాలీసెట్-2026) నిర్వహణ కు పగడ్బందీగా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి తెలియజేసారు. జిల్లాలో తిరుపతి నందు 7 సెంటర్లు, శ్రీకాళహస్తి నందు 2 సెంటర్లు, నాయుడుపేట నందు 3 సెంటర్లు, పుత్తూరు నందు 2 సెంటర్లు మరియు రేణిగుంట, వేంకటగిరి, సత్యవేడు నందు ఒక్కో సెంటర్లో మొత్తము 17 పరీక్ష కేంద్రాలలో 5143 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పాలీసెట్-2026) పరీక్షల నిర్వహణకు సంబంధించిన లైసన్ అధికారులు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పాలీసెట్, వా.ఎ పాల్టీటెక్నిక్, తిరుపతి, సెంటర్ సూపర్వైజర్లు మరియు సంబందిత ఆదికారులతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సమావేశము నిర్వహించారు. పరీక్షలు ఉదయం 11.00 నుండి మ 01.00 వరకు నిర్వహించబడునని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారులు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పాలీసెట్, ఎస్. వి పాల్టీటెక్నిక్, తిరుపతి, సెంటర్ సూపర్వైజర్లు మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు .

## ప్రత్యేక ఆపరేషన్ ద్వారా ఒరిస్సాకు చెందిన 60 మంది వెట్టిచాకిరీ కార్మికులకు పునరావాసం కల్పించిన జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, లేబర్ శాఖల అధికారుల సమన్వయంతో తిరుపతి గ్రామీణ ప్రాంతంలోని పలు ప్రదేశాలలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో 60 మంది వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించి సురక్షితంగా రక్షించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కుటుంబాలు పుదిపట్ల గ్రామంలోని ఇటుక బట్టీలో ఐదు నెలలుగా పనిచేస్తున్నాయి. ప్రతి కుటుంబానికి రూ.45,000 అడ్వాన్స్ ఇచ్చి వారానికి కేవలం రూ.1,000 చెల్లిస్తూ, వారిని బానిసలుగా చేసుకుంటున్నారు. ఇటుక బట్టీల యాజమాన్యం కార్మికులను తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, కలెక్టర్ తక్షణమే వ్యూహాన్ని మార్చి రెవెన్యూ, కార్మిక శాఖ అధికారులు, డీఎస్పీ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, స్థానిక పోలీసుల బృందాలను పంపి కార్మికులను ట్రేస్ చేసి సురక్షితంగా కలెక్టర్ కార్యాలయానికి తరలించారు. మహిళలు, పిల్లలతో సహా మిగిలిన వారిని గుర్తించి రక్షించి ఆహారం, ఆశ్రయం, భద్రత వంటి తక్షణ సహాయాన్ని అందించారు. రక్షించబడిన కార్మికులకు బుధవారం విడుదల సర్టిఫికెట్లు జారీ చేసి, పునరావాసానికి అర్హత కల్పించి, అనంతరం సురక్షితంగా రైలు ద్వారా ఒడిస్సాకు తరలించారు. వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం, 1976 ప్రకారం విచారణ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. బట్టి యజమానులు మరియు వారి అనుచరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు కొనసాగించాలని ఆదేశించారు. ఇటువంటి కార్మికులను గుర్తించి రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, రెవెన్యూ, పోలీస్, కార్మిక శాఖ, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

### ప్రధానోపాధ్యాయులు పెరిమిడి దేవేంద్ర




ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు

ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం నందు పాఠశాల వార్షికోత్సవం మరియు సరస్వతి పూజ ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా విచ్చేసిన క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు ముని తిరుమలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి నిలయాలు అని ,పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు చియ్యవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి చేతుల మీదుగా అందజేశారు. విద్యా కమిటీ చైర్మన్ శ్రీమతి నాగమణి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య ఉన్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ధన శేఖర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సుహాసిని, గంగారావు, రాజేంద్రప్రసాద్ , సుబ్రహ్మణ్యం, యాదగిరి, చంద్రశేఖర్ , అంగన్ వాడి మేడం సుజాత , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడా సామాగ్రిని ప్రధాన ఉపాధ్యాయులు కి డాక్టర్ చంద్రప్ప అందజేత



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి ఆర్ పి జెడ్పి బాయ్స్ హై స్కూల్ రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రగతి పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ తిరుపతి జిల్లా బి.జె.పి అధ్యక్షులు , మాజీ ఎల్.ఐ.సి డెవలప్ మెంట్ అధికారి మరియు వ్యక్తిత్వ వికాస నిపుణులు అయిన డా: చంద్రప్ప మా పాఠశాలను సందర్శించి రాష్ట్రస్థాయిలో క్రీడలలో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రగతి పత్రాలను పంచిపెట్టారు. అంతేకాకుండా విద్యార్థులకు సాధారణ స్థాయినుండి అసాధారణ స్థాయిని అందుకున్న అంతర్జాతీయ విజేతల జీవితాలను తెలియజేస్తూ



విద్యార్థులను ప్రోత్సహించారు. మరియు విద్యార్థులకు దాదాపు రు.12000/-(పంనెండు వేల రుపాయలు ) విలువచేసే క్రీడాపరికరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య కి బహుకరించారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలోకూడా చక్కగా రాణించాలని, ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనస్సు దాగి ఉంటుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. క్రీడా ఉపాధ్యాయులు ఎన్. వెంకటముని ని ఇందిరమ్మల కృషిని కొనియాడారు. ఈ కార్యాక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. కీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కి కృతజ్ఞతలు

**500రూ.లు రాహు-కేతు పూజలు యధాతథం... అధికారులకు ధన్యవాదాలు**
**సామాన్య భక్తుల 500రూ.లు రాహు-కేతు పూజలు కొనసాగింపు హర్షణీయం**
**--మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు**



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

శ్రీకాళహస్తి దేవస్థానంలో సామాన్య భక్తుల కోసం 500రూ.లు రాహు-కేతు పూజలను రద్దును ఉపసంహరించుకుని యధాతథంగా అమలు చేయడం హర్షణీయమని భారతీయ జనతా పార్టీ నేతలు పేర్కొనడం జరిగినది. బీజేపీ నేత రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ . సూచనలు మేరకు గత శనివారం నాడు ఈఓ గారిని కలసి రద్దును ఉపసంహరించుకోవాలని బిజెపి నేతలు వినతి పత్రం సమర్పించిన వెంటనే పెద్ద మనస్సుతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. సామాన్య భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని దేవస్థానంలో 500రూ.లు రాహు-కేతు పూజలను తిరిగి యధాతథంగా ప్రారంభించడం పేద భక్తులకు ఎంతో ఉపశమనం కలిగించే అంశం. అందులకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ కోలా ఆనంద్ , ఆలయ ఈఓ బి. కె. వెంకటేశులు గారు, పాలకమండలి చైర్మన్ కొట్టేసాయి మరియు సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజకీయ కోణంలో కాకుండా దేశం కోసం, ధర్మం కోసం, సామాన్య ప్రజల సౌకర్యాలు కోసం మరియు సనాతన ధర్మం కోసం పుట్టిన పార్టీయే భారతీయ జనతా పార్టీ అని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలుజేస్తూ... ఈ క్రమంలో కృషిచేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి, కోలా ఆనంద్ కి, ఆలయ ఈఓ బి కె వెంకటేశులు కి మరియు రాష్ట్రీయ స్వయం సేవక్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఏ బి వి పి సంస్థలు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా అభినందనలు, కృతజ్ఞతలను మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు.

## గ్రామస్థులే నిర్మించిన రహదారి - చెంగలమ్మ ఉత్సవాలకు కొత్త ఊపు !



ప్రజాభూమి సూళ్లూరుపేట 22:

సూళ్లూరుపేట మండలం నాదెండ్ల వారి కండ్రిగ గ్రామంలో గ్రామదేవత శ్రీ చెంగలమ్మ పరమేశ్వరి ఆలయం వద్దకు వెళ్లే రహదారిని గ్రామస్థులే తమ సొంత డబ్బులతో నిర్మించుకున్నారు.దాదాపు రెండు వందల కుటుంబాలు ఉన్న ఈ గ్రామంలో, గత పది సంవత్సరాలుగా రోడ్డు కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించినా స్పందన లేకపోవడంతో ప్రజలే ముందుకొచ్చారు.దేవస్థానం వద్దకు



వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తాత్కాలికంగా అయినా రహదారి నిర్మించుకోవాలని నిర్ణయించారు.గ్రామస్థుల ఐక్యతతో స్వచ్ఛందంగా నిధులు సమీకరించి రహదారి పనులు పూర్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.రోడ్డు సౌకర్యం కలగడంతో దేవస్థానం వద్దకు భక్తులు సులభంగా చేరుకుంటున్నారు.ఈ నెల 21 నుంచి 26 వరకు చెంగలమ్మ పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.కొత్తగా నిర్మించిన రహదారి వల్ల ఉత్సవాలకు మరింత ఊపు వచ్చింది. భక్తులు విధి తీపలతో, బాణాసంచా మధ్య ఆనందంగా వేడుకల్లో పాల్గొంటున్నారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, చెంగలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

## దేశం నాయకుడు వెంకటయ్య నాయుడు మృతి బాధాకరం: గాలి చలపతినాయుడు, గాలి మురళినాయుడు



ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు

నియోజికవర్గంలోని తొట్టంబేడు మండలం ఎగువ కొణతనేరి గ్రామానికి చెందిన యలకాటి వెంకటయ్య నాయుడు మృతి చాలా బాధాకరమని గుండె నొప్పితో హాస్పిటల్ కు వెళ్తుండగా మార్గం మధ్యంలోనే తుధి శ్వాస విడిచారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు అన్నారు.వెంకటయ్య నాయుడు భౌతికాయానికి పూల మాలాలు వేసి నివాళులు ఆర్పించారు.అనంతరం వెంకటయ్య నాయుడు కుటుంబ సభ్యులకు తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.మీ తండ్రి వెంకటయ్య నాయుడు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారని కొనియాడారు.పలువురు టిడిపి నాయకులు, గ్రామస్తులు, తదితరులు నివాళులర్పించారు.

## మౌలిక వనరుల అభివృద్ధి కోసం జనగణన ముఖ్యం


### స్వీయ జనగణన అవగాహనలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్.




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

మౌలిక వనరుల అభివృద్ధి కోసం జనగణన ముఖ్యమని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఓ.హరి ప్రసాద్ ఆధ్వర్యంలో జనగణన స్వీయ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,విద్య,వైద్యం,మౌలిక వనరుల అభివృద్ధికి అవసరమైన సమాచారం జనగణనతోనే సాధ్యమవుతుందన్నారు.ఇందుకోసం డిజిటల్ పరిజ్ఞానం ఉన్న యువత స్వీయ జనగణ నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జన గణనకు సంబంధించి ఎవరికి వారు వారి మొబైల్ ఫోన్ లోనే జనగణనపై వివరాలను నమోదు చేసుకోవచ్చనన్నారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఓ హరి ప్రసాద్ మాట్లాడుతూ జనగణనపై సంబంధిత ఎన్యుమేరేటర్లు వచ్చేవరకు వేచి చూడకుండా స్వతహాగా డిజిటల్ పరిజ్ఞానం ఉన్న ప్రతి ఒక్కరూ స్వీయ జనగణనను చేసుకోనే అవకాశం ఉందన్నారు. దీనిపై విద్యార్థులు వారి వారి గ్రామాల్లో అవగాహన కల్పించి స్వీయ జనగణన నమోదు ప్రక్రియను వేగరపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హన్నా,ఎం.హరి ప్రసాద్, మురళీమోహన్,సుధాకర్,రవిశంకర్,వెంకటేశులు, కోటీశ్వర్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పార్వతి తండ్రి మురుగయ్య కర్మ క్రియలలో కూరపాటి శంకర్ రెడ్డి.



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మల్లవారిపాలెం తూర్పు పంచాయతీ మాజీ సర్పంచ్ పార్వతి సన్యాసయ్య తండ్రి మద్దాలి మురుగయ్య కర్మ క్రియల కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి హాజరయ్యారు. బుధవారం కూరపాటి శంకర్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడు,కేవీబీ పురం మండల అధ్యక్షుడు మునుస్వామి యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి,మురళి( చికెన్ చిన్న) మాజీ సర్పంచులు గోవింద్ స్వామి,రూబెన్,రాజశేఖర్ రెడ్డి , లక్ష్మీనారాయణ,వాసు,కార్తీక్,బాలమురళీకృష్ణ తదితరులతో కలిసి చెంగంభాకం గ్రామంలో సన్యాసయ్య నివాసానికి చేరుకున్నారు. అక్కడ మద్దాల మురుగయ్య కర్మ క్రియల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలతో శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు సురేష్ నాయుడు,వెంకటేశు నాయుడు, ప్రసాద్,మనోహర్,ఆనంద్ తదితరులు ఉన్నారు.

# స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లలతో పెద్దలు సమయం గడపండి,.. చిన్నారులకు ఫోను వాడకం తగ్గించండి- ప్రగతి స్వచ్ఛంద సంస్థ

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి మండలంలోని పోషణ పక్వాడా పక్షోత్సవాలను ఎంపేడు గ్రామంలో ముఖ్య అతిధి గా తెలుగుదేశం మండల నాయకుడు రవీంద్ర రెడ్డి హాజరు అయ్యారు. అక్కడ మహిళలు, పిల్లలతో మాట్లాడి పిల్లల పోషణ, అట పాటల పట్ల శ్రద్ధ తీసుకోమన్నారు. అదేవిధంగా ముద్దుమూడి గ్రామంలోని అంగన్వాడికేంద్రం నందు సిడిపిఓ బి.శాంతిదుర్గ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పదార్థాలు, వివిధ ఆట వస్తువులతో పిల్లలకు అవగాహన కల్పిస్తూ వివిధకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులచే నీతిబోధలను అవగాహన కలిగించే నీతి చంద్రిక కథలు వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శాంతి దుర్గా మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, చిన్నా రులు శారీరక, మానసిక ఇబ్బందులు లేకుండా ఎదిగేందుకు వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని



సూచిస్తు ఏడాది వయస్సు దాటిన నుంచి చిన్నారులకు ఎటువంటి పౌష్టికాహారం అందించాలి, టీకాలు, ఇతర ఆరోగ్య సంరక్షణ చర్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామని. ప్యాకెట్లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని, తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటివి ఎక్కువగా తీసుకోవాలని, జంక్ ఫుడ్‌తో అధిక బరువు, మధుమేహం,ం రక్తపోటు, మూత్రపిండాల సమస్యలు వచ్చే అవకాశంపైన వివరిస్తారు. ప్రధానంగా జంక్‌ఫుడ్‌గా బదులుగా మిల్లెట్ (తృణధాన్యాలు)తో పలు లడ్డూల తయారీని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు నేర్పుతూ.మిల్లెట్ వాడకం వల్ల విద్యార్థులు ఏ విధంగా శారీరక ఎదుగుదల వస్తుందో వివరించామన్నారు, పిల్లలకు వ్యాయామం ఉండేలా ఆటలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించామని, చిన్నారులు చిన్న వయసులోని సెల్ఫోన్లు వాడకం దూరంగా పెట్టాలని సెల్ఫోన్ వాడటం వల్ల శారీరక ఎదుగుదలతో పాటు మెదడు ఎదుగుదల పూర్తిస్థాయిలో తగ్గిపోతుందని కాబట్టి చిన్నారులను సెల్ఫోన్ వాడకంకు దూరంగా పెట్టాలని, ఆటబొమ్మలతో పిల్లలను ఎత్తుకొని తిప్పుతూ చిన్నారులకు భోజనం తినిపించే విధంగా తల్లిదండ్రులు మొదట తర్ఫీ దవ్వాలని ఆమె తల్లిదండ్రులు తెలియజేశారు. తాము ఐసిడిఎస్ విభాగం ద్వారా దాతల వద్ద నుంచి బొమ్మలను విరాళంగా తీసుకొని, వాటిని తమ అంగన్వాడీలోని తమ పరిసర గ్రామాల్లోని చిన్నారుల తల్లిదండ్రులకి ఇచ్చే విధంగా కార్యాచరణ చేపట్టామని ,తాము ఇచ్చే బొమ్మలతో పిల్లలకు తల్లితండ్రులు మచ్చికఅవతు పిల్లలతో ఎక్కువ సమయం గడిపేలా, తల్లిదండ్రులు ఉండాలని సందర్భంగా ఆమె చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమం నందు ప్రగతి స్వచ్ఛంద సంస్థ చంద్రశేఖర్ , సూపర్వైజర్ హరిత, అంగన్వాడి కార్యకర్తలు కళావతి, మాధవి, రంగమ్మ, తల్లులు, అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్య, తదితరులు పాల్గొన్నారు

# 125 కోట్ల భారీ వ్యయంతో రాచర్ల లో నిర్మించిన 220/132/33కె వి సబ్ స్టేషన్‌ను ఈరోజు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



## కార్యక్రమంలో పాల్గొన్న కూరపాటి శంకర్ రెడ్డి...

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీ, ఏపీఐఐసీ పరిశ్రమలు మరియు గృహ అవసరాల కోసం 125 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన 220/132/33కె వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ కి సత్యవేడు నియోజకవర్గం టిడిపి ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలతో భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం రాచర్ల లో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ 2019లో ప్రారంభమై, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన ఈ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం రాగానే ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేసింది.పారిశ్రామిక ప్రాంతానికి స్థానిక ప్రజలకు విద్యుత్ కోతలు లేని సరఫరాను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ సహకారంతో ఈ సబ్ స్టేషన్ ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో రాచర్ల వద్ద ?125 కోట్లతో నిర్మించిన 220 కె వి సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సబ్ స్టేషన్ వల్ల పరిశ్రమలతో లో వోల్టేజి సమస్యతో గ్రామాలలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సర్వేపల్లి నియోజకవర్గంలో బహుజన ఐక్య వేదిక ప్రస్థానం మొదలు

ప్రజాభూమి వెంకటాచలం 22:

సర్వేపల్లి నియోజకవర్గం లో తమ కార్యకలాపాలకు శ్రీకారం చుట్టిన బహుజన ఐక్యవేదిక.గ్రామ గ్రామ వారిగా ప్రజల్లో బహుజన వాదం తీసుకెళ్తున్న బహుజన ఐక్యవేదిక.కట్టువపల్లి గ్రామంలో పర్యటించిన బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్ – టీం, కట్టువపల్లి గ్రామ అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో డా,అంబేద్కర్ గారి విగ్రహ నిర్మాణానికి నాంది.గ్రామ అంబేద్కర్ యువత కుంపటి రమణయ్య, గిద్దలూరు హరికృష్ణ, నవీన్‌డ టీం ఆధ్వర్యంలో జరిగిన సమావేశం.భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ నిర్మాణం చేపట్టాలి అనే ఆలోచన చాలా అభినందనీయం.బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్ కట్టువపల్లి గ్రామం అంబేద్కర్ యువతను కండువాతో సత్కరించిన , రాజ్యాంగ పుస్తకాలును అందించిన బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సర్వేపల్లి నియోజకవర్గం లోని కట్టువపల్లి గ్రామం నందు కట్టవపల్లి అంబేద్కర్ యూత్ ఆహ్వానం మేరకు బహుజన ఐక్య నాయకులు గ్రామ పర్యటన చేసి, అక్కడ యువత త్వరలో అంబేద్కర్ గారి విగ్రహ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్ అక్కడ యువత తో సమావేశం



నిర్వహించి,వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఎన్నో వివక్షలు ఎదుర్కొని మన బాగు కొరకు బాటలు వేశారని గుర్తు చేశారు,డా., అంబేద్కర్ గారి భావజాలంతో యువత ముందుకు నడవాలని పిలుపునిస్తూ, ఇక్కడ నిర్మాణం చేయనున్న డా.,అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ట కు తన వంతుగా 10 వేల రూపాయలు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్,బహుజన ఐక్య వేదిక నాయకులు పాల మల్లికార్జున రావు, మీదూరు శ్రీనివాసులు, మీజూరు రమేష్,భూపతి మోహన్ సాయి, కట్టువపల్లి గ్రామ అంబేద్కర్ యువత కుంపటి రమణయ్య,ఓప్పుతాటి అయ్యప్ప, కాపులూరి రవీంద్రబాబు, గిద్దలూరు హరికృష్ణ, కుంపటి సాయి మోహన్, నల్లమాక లోకేష్, గిద్దలూరు సిద్ధార్థ, గిద్దలూరు జితేంద్ర, గిద్దలూరి పవన్, కావలి కార్తీక్, గిద్దలూరి రవిచంద్ర, కావలి కోటయ్య, దాసరి పుష్పనాథ్, కావలి మనోజ్, వాకాటి ప్రసన్నకుమార్, మైలారి వినయ్ పాల్గొన్నారు.

# హామీల హడావిడి... అమలు ఎక్కడ? సబ్సిడీ రుణాల పేరుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు నిరాశే మిగిల్చిన కూటమి ప్రభుత్వం

## రెండేళ్లుగా ఎదురుచూపులు -- దరఖాస్తులకే పరిమితమైన పథకాలు -- నిరుద్యోగ యువతలో పెరుగుతున్న అసంతృప్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధి కోసం కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తామని భారీగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ హామీలు ఇప్పటివరకు అమలు దిశగా ముందుకు సాగకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ ప్రకటనలు ప్రజల్లో ఆశలు రేకెత్తించగా, ఆ ఆశలు నెరవేరకపోవడంతో ఇప్పుడు ఆవేదన, ఆగ్రహం పెరుగుతోంది.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగ యువకులు, స్వయం ఉపాధి ఆశతో ఈ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు జిరాక్స్ సెంటర్లు, ఆన్‌లైన్ సేవా కేంద్రాల వద్ద ఫీజులు చెల్లించి అప్లికేషన్లు సమర్పించారు. కొంతమంది పలుమార్లు సవరించిన దరఖాస్తులు కూడా సమర్పించాల్సి వచ్చిందని బాధితులు చెబుతున్నారు.దరఖాస్తుల తర్వాత కొన్నిచోట్ల బ్యాంకుల సహకారంతో వెరిఫికేషన్ ప్రక్రియ కూడా నిర్వహించారు. అధికారులు, బ్యాంకర్లు కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక "త్వరలోనే రుణాలు మంజూరు అవుతాయి'' అనే నమ్మకం కలిగించినప్పటికీ, ఆ తర్వాత పూర్తిగా నిశ్శబ్దం నెలకొంది. ఎంపికైన అభ్యర్థులకు కూడా ఇప్పటివరకు రుణాలు అందకపోవడం ఆశ్చర్యకరం.

### రెండేళ్లుగా అదే పరిస్థితి

ఈ పథకాలు ప్రారంభమై దాదాపు రెండు సంవత్సరాలు గడిచినా, లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని పలువురు పేర్కొంటున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది అప్పటికే వ్యాపార ప్రణాళికలు సిద్ధం చేసుకుని, స్థలాలు చూసుకుని, యంత్రాలు కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. కానీ రుణాలు రాకపోవడంతో వారి ప్రణాళికలు మధ్యలోనే నిలిచిపోయాయి.

### ఖర్చులు మాత్రం ప్రజలవే

దరఖాస్తుల కోసం, డాక్యుమెంట్ల కోసం, ఆన్‌లైన్ ఫీజుల కోసం, మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగడానికి ఆటోలు, బస్సులపై ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఒక లోన్ వస్తుందని నమ్మి వందల నుంచి వేల రూపాయలు ఖర్చు చేసిన వారు ఇప్పుడు నిస్సహాయంగా ఉన్నారు.

### యువతలో నిరాశ -- ఉపాధి అవకాశాలు కోల్పోతున్నాయి

ఈ పథకాల ద్వారా చిన్న చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు ప్రారంభించి కనీసం 5 నుంచి 10 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆశించిన యువత ఇప్పుడు తీవ్ర నిరాశలో ఉంది. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఉపాధి అవకాశాలు కూడా తగ్గిపోతున్నాయని వారు అంటున్నారు.

### పథకాలపై స్పష్టత లేకపోవడం

రుణాల మంజూరు ఎప్పుడు జరుగుతుందో స్పష్టమైన సమాచారం లేదు

ఎంపిక ప్రక్రియ పూర్తయ్యాక కూడా ఫాలోఅప్ లేకపోవడం

కార్పొరేషన్లు, బ్యాంకుల మధ్య సమన్వయం లోపం

లబ్ధిదారులకు అధికారిక సమాచారం ఇవ్వకపోవడం

ఈ అంశాలు ప్రజల్లో అనుమానాలకు దారితీస్తున్నాయి

### ప్రజల డిమాండ్లు:

ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే రుణాలు విడుదల చేయాలి

ప్రతి కార్పొరేషన్ ద్వారా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వైట్ పేపర్ విడుదల చేయాలి.

దరఖాస్తు ప్రక్రియలో ప్రజలు ఖర్చు చేసిన డబ్బులకు పరిహారం ఇవ్వాలి.

భవిష్యత్తులో ఇలాంటి పథకాల కోసం స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలి.జిల్లా స్థాయిలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు సమాచారం అందించాలి.ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది'' అని సామాజిక సంఘాలు, నిరుద్యోగ యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని, కేవలం రాజకీయ ధీమా కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రజలకు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదని, వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

ప్రకటనలు కాదు... అమలు కావాలి అంటూ ప్రజల గళం మరింత గట్టిగా వినిపిస్తోంది.

# జనసేన జిల్లా అధ్యక్షులు డా. హరిప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

ఉమ్మడి చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ జన్మదినం సందర్భంగా కే.వీ.బి.పురం మండల జనసేన పార్టీ నాయకులతో జిల్లా కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ లావణ్య కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల అధ్యక్షులు వి. థామస్ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి సతీష్, నాయకులు నరేష్, పాపయ్య, నాదముని, విజయ్ కుమార్, చైతన్య, తేజ, భారత్, సింసన్, సందీప్, హరేష్, సిద్దు, తిరుమల, మునేంద్ర, జయచంద్ర, రాజేష్, విజయ్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొని డా. హరిప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ లావణ్య కుమార్ మాట్లాడుతూ, డా. హరిప్రసాద్ గారి నిబద్ధత, పార్టీ కోసం వారు చేస్తున్న కృషి ప్రతి జనసైనికుడికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో సత్యవేడు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లాల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



# శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడిగా చాట్ల వెంకటేశ్వర్లు నియామకం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాకు చెందిన చాట్ల వెంకటేశ్వర్లును మానవ హక్కులు మరియు అవినీతి వ్యతిరేక అసోసియేషన్‌లో శ్రీకాళహస్తి మండల అధ్యక్షునిగా నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి మరియు జాతీయ బోర్డు ఆఫ్ డైరెక్టర్ రొడ్డా తిరుపతయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామాజిక సేవా భావనతో పనిచేస్తున్న చాట్ల వెంకటేశ్వర్లు తన పదవికి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన వంటి అంశాల్లో ఆయన చురుకుగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంస్థ నాయకత్వానికి చాట్ల వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సమాజ సేవకు కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఏపీటీఎఫ్ (1938) లో 60 మంది చేరిక

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



నెల్లూరు జిల్లా గూడూరు అర్బన్ యూనిట్ నుండి సీనియర్ బాధ్యులు శివరామప్రసాద్ ,రమణయ్య ,షఫీ తదితరుల ఆధ్వర్యంలో 60 మంది కార్యకర్తలు ఏపీటీఎఫ్ (1938)లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి చేతుల మీదుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం పిచ్చి బాబు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జైపాల్,గూడూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి ,బి.శివకుమార్ పాల్గొన్నారు. ఏపీటీఎఫ్ 1938లో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు

# సూళ్ళూరుపేట పోలీస్ స్టేషన్‌లో 'చల్లని' సేవ: వాటర్ కూలర్ వితరణ చేసిన దాత గంగాప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.




స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చే సందర్శకులు, ప్రజల సౌకర్యార్థం ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు దాత కొండేపాటి గంగాప్రసాద్ ఉదారత చాటుకున్నారు. స్టేషన్ అవసరాల నిమిత్తం ఆయన అందజేసిన వాటర్ కూలర్‌ను బుధవారం నాడు పోలీస్ స్టేషన్ రిసెప్షన్ వద్ద అధికారికంగా ప్రారంభించారు.

సి.ఐ. మురళీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభం: ఈ వాటర్ కూలర్‌ను సూళ్లూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సి.ఐ) ఎం. మురళీకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండ తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో స్టేషన్‌కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు గంగాప్రసాద్. ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని, ఆయన సామాజిక బాధ్యత అభినందనీయమని కొనియాడారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు: శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమయ్యే పోలీసు సిబ్బందికి మరియు ఫిర్యాదుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూళ్లూరుపేట ఎస్సై గంటా అజయ్ కుమార్ తెలిపారు. దాత గంగాప్రసాద్ చేసిన ఈ సాయానికి పోలీస్ శాఖ తరపున అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలోఘనంగా నిర్వహించారు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.




ఏర్పేడు మండలంలోని కోబాక అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్. సూపర్వైజర్ భారతి 3–6 పిల్లలకు ప్రీ స్కూల్ ఎంతో ముఖ్యం అని,పిల్లలు సర్వతోముఖాభివృద్ధి కోసం అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించే సేవల్ని పిల్లలు ,తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ముఖ్యం గా పిల్లలు అంగన్వాడీ కేంద్రం లో క్రమశిక్షణ,శారీరకాబివృద్ధి ,మేధోభివృద్ధి, సృజనాత్మకత, భావోద్యాగభవృద్ధి ని మరియు మంచి అలవాట్లను 4 కార్నర్స్ ద్వారా నేర్చుకుంటారు కాబట్టి ప్రభుత్వం నిర్వహించే అంగన్వాడీ కేంద్రాలలో తమ పిల్లలను చేర్పించాలని తల్లి తండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోబాక టీచర్ స్వరూపరాణి అంగన్వాడీ వర్కర్ శారద ప్రగతి సంస్థ శిరీష సిబ్బంది మరియు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై సత్యవేడు సీఐ మురళి నాయుడు ఉక్కుపాదం.. పిల్లల ఫోన్లపై తల్లిదండ్రులు నిఘా పెట్టాలి

**మైనర్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్‌పై కఠిన చర్యలు.. రూ.10,000 జరిమానా తప్పదని సీఐ మురళి నాయుడు హెచ్చరిక**

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



సత్య వేడు పట్టణంలోని యువత మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణ సీఐ మురళి నాయుడు బుధవారం పలు కీలక సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా ఐపీఎల్ సీజన్ నేపథ్యంలో యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వైపు మళ్లుతుండటంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

**బెట్టింగ్ యాప్‌లపై కఠిన నిఘా :**ఐపీఎల్ సీజన్ సాగుతున్న తరుణంలో చాలామంది యువకులు థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీఐ తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపైనే కాకుండా, ఆ యాప్‌ల నిర్వహకులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ ఫోన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వారు ఏయే యాప్స్ వాడుతున్నారో గమనించి, వారి భవిష్యత్తు పాడవకుండా చూసుకోవాలి" అని హితవు పలికారు. మైనర్ పిల్లలకు బైక్‌లు ఇచ్చి రోడ్డు మీదకు పంపే తల్లిదండ్రులకు సీఐ గట్టి వార్నింగ్ ఇచ్చారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురైతే, వాహన యజమానిని కూడా ముద్దాయిగా చేరుస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండావాహనాలు నడిపితే రూ. 10,000 జరిమానా విధిస్తామని, ఈ వారం తర్వాత నిబంధనలను మరింత కఠినంగా అమలు చేస్తామని తెలిపారు.

**మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలుకే :**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై 'ఆపరేషన్ నైట్ డామినేషన్' ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే జరిమానాతో పాటు శిక్షలు కూడా పడేలా చర్యలు చేపడతామన్నారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

## చంద్రశేఖరపురంలో ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నట్టు ప్రతి ఒక్కరికి కంటిచూపు ఎంతో ప్రాముఖ్యమైనదని కంటి చూపును అశ్రద్ధ చేయవద్దని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె మస్తాన్ భాష , విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు కటికల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెందోడు గ్రామానికి చెందిన విద్యాప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎంఈఓ ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా గోడల పంచాయతీ పరిధిలోని చంద్రశేఖరపురం గ్రామపంచాయతీ సచివాలయం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎస్. కె.మస్తాన్ భాషా ప్రారంభించి వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళ లర్పించారు. మా గురువు వెంకటేశ్వరరావు వద్ద విద్యను అభ్యసించామని వారి మరణానంతరం వారి కుటుంబ సభ్యులు వారి పేరిట ఎంవి రావు ఫౌండేషన్ ఏర్పాటు చేసి నిత్యం నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు.. మా గురువు పేరు దశదిశల వ్యాప్తి చెందేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నేడు మా చంద్రశేఖరపురం గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎం వి రావు ఫౌండేషన్ సేవలు ప్రతినిత్యం గూడూరు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సేవలందించడం లక్ష్యంగా పెట్టుకొని సేవలను అందిస్తున్నారని మస్తాన్ భాష కే సత్యనారాయణ అన్నారు. అనంతరం కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి ముందుగా మస్తాన్ భాష కంటి పరీక్షలు చేయించుకున్నారు. తదుపరి చంద్రశేఖరపురం గ్రామంలోని ప్రజలందరికీ ఉచితంగా కోట పట్నానికి చెందిన రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు వంబకాకు. రమేష్ కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించారు. దృష్టిలోపం ఉన్నవారికి అత్యంత తక్కువ ధరకు కంటి అద్దాలు, కంటిలో శుక్లాలు ఇతర సమస్యలు ఉన్నవారికి నెల్లూరు వాసన ఐ కేర్ నందు కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు . ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మందికి పైగా రోగులకు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, ఎస్.కె మస్తాన్ భాష, గౌస్ బాషా, కటికాల సత్యనారాయణ, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు చిరంజీవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కే సంపూర్ణమ్మ, కే శ్రీదేవి, మాదన కోటేశ్వరరావు ప్రధానోపాధ్యాయిని వేలాంగనమ్మ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మంత్రి చేతుల మీదుగా, నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధిరేణిగుంట.

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం తూకివాకలో 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పర్యటనలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తూకివాక సబ్‌స్టేషన్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా పరిసర ప్రాంతాల పరిశ్రమలకు లోవోల్టేజ్ సమస్యలు తగ్గుతాయని, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.6 వేల కోట్ల వ్యయంతో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి వెల్లడించారు. పారిశ్రామిక రంగానికి తగిన విద్యుత్ సరఫరా అందిస్తే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించవచ్చని అన్నారు.అలాగే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 2 కిలోవాట్ వరకు విద్యుత్ సౌకర్యం కల్పించే పీఎం సూర్యఘర్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే మూడు నెలల్లో 6 లక్షల పీఎం సూర్యఘర్ కనెక్షన్లు పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ , సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, ముని చంద్రారెడ్డి,భాస్కర్ యాదవ్, మాభాష,మణి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,పుష్ప నాధన్, గోపి, వన్నెకుల రాష్ట్ర డైరెక్టర్ చిన్న రెడ్డి, అమీదా,కుసుమ కుమారి ,మేరి , శివ, కృష్ణ ,మోహన తదితరులుపాల్గొన్నారు....

# కోట పట్టణంలో మళ్ళీ హిజ్రాల అలజడి

ప్రజా భూమి కోట 22:

కోట పట్టణంలో గతంలో చోటుచేసుకున్న వివాదాలు మరువకముందే, హిజ్రాల కార్యకలాపాలు మళ్లీ ప్రారంభమవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. కొంతకాలం పోలీసుల చర్యలతో ప్రశాంతంగా ఉన్న పరిస్థితులు, ఇటీవల మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి.ప్రధాన కూడళ్లు, ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు, అరుణ థియేటర్ ప్రాంతాల్లో హిజ్రాలు గుంపులుగా చేరి ప్రజలను అసౌకర్యానికి గురిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేసి హెచ్చరించినప్పటికీ, ప్రస్తుతం అదే తరహా ప్రవర్తన కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఇటీవల జరిగిన ఒక ఘటనలో, చిల్లకూరు మండలం కాకువారిపాళెం గ్రామానికి చెందిన మహిళ పర్సులో నుంచి రూ. 500 దొంగిలించినట్లు సమాచారం. ఆశీర్వచనం పేరుతో దగ్గరయ్యి చాకచక్యంగా డబ్బు తీసుకున్నట్లు బాధితురాలు తెలిపింది. ఈ ఘటనతో ప్రజల్లో భయం, ఆందోళన పెరిగింది. పట్టణంలో శాంతిభద్రతలు దెబ్బతినకుండా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

# అన్నా క్యాంటీన్లను పరిశుభ్రంగా నిర్వహించాలి

## - ఇంచార్జి కమిషనర్ శారదా దేవి

ప్రజాభూమి తిరుపతి 22:



తిరుపతి నగరంలోని అన్నా క్యాంటీన్లను పరిశుభ్రంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను బుధవారం మధ్యాహ్నం ఇంచార్జి కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం



తింటున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఒక్కొక్కరికి ఒక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. అన్నం వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని తెలిపారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. అన్నా కాంటీన్లలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

# ఘనంగా ఐ ఐ టి అచీవర్స్ సెర్మని

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




గూడూరు రెండో పట్టణంలోని వివిఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గూడూరులో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ఐఐటి అచీవర్స్ సెరిమనీను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి తరగతిలో టాప్ 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులను నగదు బహుమతులు, పతకాలు అందించి సత్కరించారు. అలాగే వారి తల్లిదండ్రు లను కూడా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమానికి మా పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ డి. వెంకట కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని మరింత గౌరవప్రదంగా తీర్చిదిద్దారు. ఆయన ఎస్ ఎస్ సి సిజిఎల్ లో ఆల్ ఇండియా 52వ ర్యాంక్ సాధించి, ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్‌గా ఎంపిక కావడం మా పాఠశాలకు గర్వకారణం. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎన్. బాలకృష్ణం రాజు , విట్రాన్ ఐఐటి ఇన్‌చార్జ్ శ్రీహరి మరియు మా ఐఐటి అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా అన్ని విజేత విద్యార్థులకు మా పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# ఆత్మహత్యకు పాల్పడబోయిన వ్యక్తి రక్షించిన పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




తేదీ 21.4. 20 26 న రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో గూడూరు రైల్వే స్టేషన్ నుంచి చెన్నై ఔటర్ సిగ్నల్ నెల్ క్యాస్ట్ దగ్గరలో ఒక గుర్తు తెలియని వ్యక్తి పట్టాలపై రైలు పట్టాలపై కూర్చొని ఉండగా అదే సమయంలో రైలు చెన్నై నుంచి గూడూరు వస్తుశీడగా చెన్నై ఔటర్ సిగ్నల్ పాయింటు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ గూడూరు వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ మస్తానయ్యలు సదరు పట్టాలపై ఉన్న వ్యక్తిని చూచి పక్కకు తప్పించి కాపాడి వివరాలు అడుగ్గా సదరు వ్యక్తి పేరు ముఖేష్ కుమార్ సింగ్ తండ్రి పేరు బజాజ్ సింగ్ వయసు 42 సంవత్సరాలు ఇండోర్ మధ్యప్రదేశ్ చెందిన వ్యక్తిగా తెలిపి తను చెన్నైలో టిసిఎస్ కంపెనీలో సాఫ్ట్వేర్ జాబ్ చేస్తున్నట్లు ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పగా సదరు ముఖేష్ కుమార్ సింగ్ ను రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ గూడూరు వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ మస్తానయ్య లు గూడూరు గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషను కు రాత్రి 11. 00 గంటలకు తీసుకొని వచ్చి వారి బంధువులతో మాట్లాడి వారి తమ్ముడైన మునిష్ కుమార్ సింగ్ హైదరాబాదులో ఉండగా విషయం తెలియపరచగా అతను ఈ దినం అనగా తేదీ 22. 4.2026 న గూడూరు కు రాగా అతనికి గూడూరు రైల్వే పోలీసులు అప్పగించినారు.

# సత్యవేడు ప్రభుత్వ వైద్యశాలలో అభివృద్ధి పనులకు వేగం

## త్వరలో డయాలిసిస్ కేంద్రం ప్రారంభం -- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం




ప్రజాభూమి సత్యవేడు 22:

సత్యవేడు సముదాయ ఆరోగ్య కేంద్రంలో వైద్యశాల అభివృద్ధి సంఘం సమావేశం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే, వైద్యశాల కమిటీ అధ్యక్షుడు కోనేటి ఆదిమూలం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు ప్రభుత్వ వైద్యశాలలో త్వరలోనే డయాలిసిస్ కేంద్రాన్ని ప్రారంభించేందుకు ప్రతిపాదనలు పంపించామని, వాటికి ఇప్పటికే అనుమతులు లభించాయని తెలిపారు. త్వరలోనే ప్రధాన కార్యాలయం నుండి అధికారులు వచ్చి పరిశీలనలు నిర్వహించి అవసరమైన పరికరాలు ఏర్పాటు చేసి, సిబ్బంది నియామకం పూర్తి చేసి కేంద్రాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. వైద్యశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి త్వరలోనే పరిష్కారం తీసుకువస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, అవసరాలపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం పొందాల్సిన అవసరం లేకుండా సత్యవేడు వైద్యశాలలోనే అన్ని వైద్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైద్యశాల వైద్యాధికారి శోయల్ అహమ్మద్ మాట్లాడుతూ డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే ఒప్పంద ప్రాతిపదికన ప్రసూతి వైద్య నిపుణుడు, సాధారణ వైద్యుడు, సాధారణ శస్త్రచికిత్స నిపుణుడు, మత్తు వైద్య నిపుణుడు వంటి నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ప్రయోగశాలకు అవసరమైన పరికరాల విషయాన్ని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎల్.సి. హేమభూషణం, శోభా, ధన, మండల అభివృద్ధి అధికారి త్రివిక్రమ్, వైద్యులు రత్నం, హరిప్రసాద్, చంద్రన్, విద్యాసాగర్, రిహన, మానషా, ప్రేమ, అనూష, సిబ్బంది నర్సులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు : టిటిడి ఈవో ఎం. రవిచంద్ర.

## పిఏసి-1, ఆస్థాన మండపాల ఆధునీకరణ

ప్రజా భూమి తిరుమల 22:



శ్రీవారి సేవ వ్యవస్థ బలోపేతం. భక్తుల అభిప్రాయాలతో సేవల మెరుగుదల శ్రీవారి దర్శనార్థం తిరుమల, తిరుపతికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు.ప్రతిరోజూ వేలాదిగా వచ్చే భక్తులకు ప్రస్తుత వసతి సదుపాయాలు సరిపోవడం లేదని, వాటిని విస్తరించేందుకు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా తిరుపతిలో వసతి సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో మాడవీధులు, ఆలయ పరిసరాలు మరియు ముఖ్య ప్రదేశాల్లో నిరంతరం నీటి పిచికారీ చేయాలని ఆదేశించారు.భక్తుల నుండి అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవలను మరింత మెరుగుపరచాలని చెప్పారు. అన్ని ఆలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు.తిరుమలలో నెయ్యి నిల్వ ట్యాంకులు, ముడి సరుకుల గోదాముల సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త గోదాములు నిర్మించాలని, పెండింగ్ వ్యర్థాలను త్వరగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఏసి-1, ఆస్థాన మండపాలను ఆధునికీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.శ్రీవారి సేవ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ఇతర ఆలయాలకు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సిపిఆర్వో డా. టి.రవికి సూచించారు. భవిష్యత్తులో వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ నిపుణుల సేవలను వినియోగించుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.ఈ సమావేశంలో టిటిడి కళ్యాణ మండపాల నిర్వహణ, ఎస్వీబీసీ, స్విమ్స్, ఎఫ్ ఎం ఎస్, వసతి గృహాలు, ఎస్ ఎస్ డి, ఎస్ ఈ డీ, శ్రీవాణి దర్శనం టికెట్ల జారీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎం.శరత్, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణ, సీఈ శ్రీ టి వి సత్యనారాయణ, అడిషనల్ ఎఫ్.ఏ.సి.ఏ.వో రవిప్రసాద్, ఇంఛార్జి లా ఆఫీసర్ వెంకట సుబ్బానాయుడు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గుడిమల్లం పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా పూజా కార్యక్రమాలు

ప్రజాభూమి గుడిమల్లం 22:



గుడిమల్లం పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో విఘ్నేశ్వర పూజ, సోమ పూజ, సూర్య పూజ, భూత శుద్ధి, పంచగవ్యం, మండప పూజ, పంచాసన పూజ, మూల మంత్ర హోమం, పూర్ణాహుతి, చతుర్వేద స్వస్తి వంటి పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. పరశురామేశ్వర స్వామి దేవస్థానం పురాతన శైవక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రంలో స్వామి స్వయంభూగా వెలసినట్లు విశ్వాసం. భక్తులు స్వామిని దర్శించుకుంటే పాప పరిహారం, ఆయురారోగ్యాలు కలుగుతాయని నమ్మకం ఉంది. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించడం ద్వారా గ్రామం మరియు ప్రాంతానికి శాంతి, సౌభాగ్యాలు చేకూరుతాయని పండితులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి, గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించబడగా, భక్తులు స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు సమర్పించారు.

# భూమిని కాపాడుకోవడం అందరి బాధ్యత: స్కాట్స్ సందేశం

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కసా గార్డెన్ డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి జి. విజయ్ కుమార్ మాట్లాడుతూ భూమి మనకు జీవనాధారం అయిన నీరు, ఆహారం, వనరులను అందిస్తోందని తెలిపారు. అయితే ఆధునిక కాలంలో పెరుగుతున్న పర్యావరణ సంక్షోభం మానవాళికే కాకుండా భూమికే తీవ్రమైన ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా భూమి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిజ్ఞ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం మాధవి లత, యూత్ చైర్మన్ ఎస్.కె. అజరుద్దీన్, స్కాట్ మాస్టర్లు వెంకటాద్రి, శ్రీహరి, గైడ్ కెప్టెన్ కుసుమ కుమారి పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు ఉపాధి హామీ నిధుల విడుదలపై కృతజ్ఞతలు.

ప్రజాభూమి చంద్రగిరి 22:



కేంద్ర ప్రభుత్వం వి.బి.జి--ఆర్.ఏ.ఎం.జి పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన ఉపాధి హామీ నిధులలో భాగంగా ?1805.24 కోట్లను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి రూరల్ మండలం సి. మల్లవరం గ్రామపంచాయతీ స్వర్ణ గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శికి మోదీ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయప్రకాశ్ రెడ్డి, ఇతర వెనుకబడిన వర్గాల మోర్చా నాయకులు మురళి, వేణుగోపాల్, పాల్యం గురమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ నాయుడు, పురుషోత్తమ నాయుడు, మేడసాని అన్నపూర్ణ ఆధ్వర్యం వహించారు. కార్యక్రమం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో జరిగింది.

# మాజీ సీఎం నాదెండ్ల మృతి పై దండి రాఘవయ్య సంతాపం



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

మాజీ ముఖ్యమంత్రి , తన చిన్ననాటి మిత్రుడు అయిన నాదెండ్ల భాస్కరరావు(90) మృతి పట్ల ప్రముఖ సీనియర్ జనసేన నాయకుడు, శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ధర్మకర్తల మండల సభ్యుడు దండి రాఘవయ్య బుధవారం తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాఘవయ్య చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుతో తనకున్న అనుబంధాన్ని, తనతో కలిసి తిరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావు మంత్రిగా ,ముఖ్యమంత్రిగా అందించిన సేవలు మరువలేనిదని అన్నారు .ఒక కీలక మలుపులో ఆయన రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేశారని పేర్కొన్నారు.ఆయన హయాంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు మరియు పరిపాలనా సంస్కరణలు నేటికీ చిరస్మరణీయాలని రాఘవయ్య గుర్తుచేశారు. నాదెండ్ల భాస్కరరావు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు రాఘవయ్య తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాదెండ్ల భాస్కరరావు మరణం పట్ల రాజకీయ వర్గాల్లో పెను విషాదం నెలకొందని, ఆయన మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని ఆయన అన్నారు.

# తాడేపల్లి ఆదేశాలతో నే పెద్ద దస్తగిరి హత్య

## -వైసీపీ నాయకుడు నిత్యానంద రెడ్డి హస్తం



ప్రజా భూమి, కడప సిటీ :

పెద్ద దస్తగిరి హత్య తాడేపల్లి ఆదేశాలతోనే జరిగిందని ఆయన హత్యలో జగన్ మేన మామ రవీంద్రారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి హస్తముందని టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు బి హరి ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డిలు అన్నారు బుధవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పెద్ద దస్తగిరి హత్య తాడేపల్లి పెద్దల ప్రమేయం లేకుండా హత్య జరగలేదని అన్నారు జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు నిత్యానంద రెడ్డి అని జగన్ మేనమామ రవీంద్రారెడ్డి నిత్యానంద రెడ్డి లకు పెద్ద దస్తగిరి బినామీ అని వారి వ్యాపార లావాదేవీల్లో వచ్చిన గొడవల్లో ఈ హత్య జరిగిందని అన్నారు వారు హత్య చేసి ఎన్నికల కోసం టిడిపి ఈ హత్య చేసింది అనడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు ఆనాడు జగన్ చిన్నాన్న వివేకానంద రెడ్డిని చంపి తమ పత్రికలో నారాసుర రక్త చరిత్ర అని రాసుకున్నారని కానీ దర్యాప్తులో ఎవరు హత్య చేసింది తెలిసిపోయిందని అలాగే ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ను హత్య చేసి డోర్ డెలివరీ చేశాడని అన్నారు హత్యలను ప్రోత్సహిస్తున్నది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ఆనాడు రంగా ను చంపింది రాజశేఖర్ రెడ్డి అని ఆయన ప్రమేయంతోనే ఆయన హత్య జరిగిందని ప్రజలందరికీ తెలుసని అన్నారు దస్తగిరి హత్యలో రవీంద్రనాథ్ రెడ్డి నిత్యానంద రెడ్డిల హస్తము ఉందని కాదని వారు చెప్పగలరా అని అన్నారు హత్య చేసిన నిందితులు నీత్యానందం రెడ్డితో ఎందుకు కలిశారో చెప్పాలన్నారు ఆ హత్యను గంజాయి బ్యాచ్ హత్యగా చిత్రీకరించారని కానీ పోలీసులు దర్యాప్తులో నిజానిజాలు బయటకు వచ్చాయని పేర్కొన్నారు కొంతమంది అధికారులు ప్రభుత్వం మారిన ఇంకా వారు మారడం లేదని అన్నారు రవీంద్రనాథ్ రెడ్డి నిత్యానందరెడ్డి ల చరిత్ర తమకు తెలుసని ఏమీ లేని వీరికి ఇన్ని కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు ఇప్పటికైనా ఇతరుల పై బురద జల్లే కార్యక్రమాలు మానుకోవాలని అన్నారు నిత్యానందరెడ్డి ఎక్కడున్నా పోలీసులకు లొంగి పోవాలన్నారు అన్నారు కూటమి ప్రభుత్వం ఇలాంటి హత్య రాజకీయాలను ఉపేక్షించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మన్సూరు అక్బర్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఖాజాపీర్, గోపిశెట్టి నాగరాజు, పసుపులేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు క్రమశిక్షణతో భవిష్యత్తు లక్ష్యాలను సాధించాలి

ప్రజాభూమి,పులివెందుల



విద్యార్థులు క్రమశిక్షణతో భవిష్యత్తు లక్ష్యాలను సాధించాలి అని ఎంఈఓ- 1 చంద్రశేఖర్ రావు ఎంఈఓ- 2 రామానాయుడు లు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (రమణప్ప సత్రం) లలో 5 వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయే షన్ డే ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు చంద్రశేఖర రావు రామానాయుడు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలల్లో మాత్రమే నిర్వహించే ఈ కార్యక్రమం, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో చాలా బాగా నిర్వహించా రన్నారు . ప్రభుత్వము పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ముఖ్యంగా పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. కావున విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించాలని వారు విద్యార్థులకు సూచించారు. భవిష్యత్ పట్ల లక్ష్యాలను నెరవేర్చు కోవడం లో శ్రద్ధ వహించాలి అని తెలిపారు. ఈ సందర్భంగా 5 వ తరగతి విద్యార్థులకు ప్రధానో పాధ్యాయురాలు వద్ది. వరలక్ష్మి టాలెంట్ టెస్ట్ నిర్వహించి మంచి మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున 7500 రూపాయలు క్యాష్ ప్రైజ్ లు అందజేశారు. అంతే కాకుండా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ తరగతి లో ఎస్ ఏ -2 పరీక్షలల్లో మంచి మార్కులు సాధించిన వారికి, అలాగే హాజరు శాతం ఎక్కువ ఉన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థు లచే సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఎంఈఓలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సూర్యనారాయణ రెడ్డి , సుమాంజలి , శిరీష , ఫారీదా విద్యార్థుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఆరంభం!.. - పట్టణ ప్రజల కల సాకారం!!..

## నాణ్యమైన విద్యకు నూతన ద్వారం!.. త్వరలో ఐదు ఎకరాల్లో శాశ్వత భవనాలకు శ్రీకారం -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి



మదనపల్లి పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం కావడం గర్వకారణమని, దీని ద్వారా పట్టణ వాసుల ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ స్థాయి విద్యాసంస్థ మదనపల్లిలో ఏర్పాటు కావడం ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. బుధవారం మదనపల్లి పట్టణంలోని వలసపల్లిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల బ్యాండ్ మేళంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపాల్, అధ్యాపకులు పుష్పగుచ్ఛాలతో ఆత్మీయ ఆహ్వానం అందించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. క్లాస్ వన్ గదిని ఒక విద్యార్థితో కలిసి ప్రారంభించి విద్యా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఘన చరిత్ర కలిగిన మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయం స్థాపన ఎంతో విశేషమని అన్నారు. అనేక అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి విద్యాలయం ప్రారంభం కావడం శుభ పరిణామమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, వారి మార్గదర్శకత్వంలో కేంద్రీయ విద్యాలయం స్థాపన త్వరితగతిన సాధ్యమైందన్నారు. మంజూరైన ఈ విద్యాసంస్థ ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రారంభం కావడానికి ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ జరిపిందని చెప్పారు. ఈ విద్యాలయం ద్వారా నాణ్యమైన, ఆధునిక విద్య అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందన్నారు. ప్రభుత్వం విద్యాలయం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, త్వరలోనే శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఆధునిక తరగతి గదులు, ల్యాబొరేటరీలు, క్రీడా మైదానం వంటి అన్ని సౌకర్యాలతో విద్యాలయాన్ని అభివృద్ధి చేయడంపై జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే కొత్త భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ విద్యాలయం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర వృత్తులలో పనిచేసే కుటుంబాలు, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మెరుగైన విద్య అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే అడ్మిషన్ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యాలయం స్థాపనలో జిల్లా కలెక్టర్ అందించిన సహకారం అమూల్యమని తెలిపారు. ఆయన చొరవతో ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన లభించాయని, భవన నిర్మాణానికి స్థల కేటాయింపు కూడా సాధ్యమైందని పేర్కొన్నారు. అడ్మిషన్ ప్రక్రియను కలెక్టర్ నియమించిన కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనురాధ, డిప్యూటీ డిఇఓ లోకేశ్వర్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఊరు బడి ముద్దు వేరే బడి వద్దు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.




తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం, పాగాలి గ్రామంలోనున్న ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులను యధావిధిగా కొనసాగించాలంటూ సిపిఎం నాయకులతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, స్థానిక విద్యాశాఖ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రంగయ్య మాట్లాడుతూ, పాగాలి ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులు చదువుతున్న విద్యార్థులను పంగూరు మోడల్ ప్రైమరీ స్కూలులో విలీనం చేయడంతో రోడ్లు సరిగా లేక రవాణా సమస్యతో 20 మంది విద్యార్థులు పాఠశాలకు దూరమయ్యారని. బడికి పిల్లల్ని ఆటోలలో పంపేందుకు వారి తల్లిదండ్రులు సామూహికంగా లేరని తెలిపారు. అధికంగా గిరిజనులు పిల్లలు కావడంతో వారి తల్లిదండ్రులు రవాణా చార్జీలు భరించలేక డ్రాపోర్ట్స్ గా మిగిలిపోతున్నారన్నారు . విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ పిల్లలను పాగాలి బడిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, హేమాద్రి మరియు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# "న్యాయ సమాజం: ఆశల మధ్య వాస్తవాల పోరాటం"

## అభ్యుదయ వేదిక కడప జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవాచారి



ప్రజా భూమి తొండూరు: న్యాయం అనేది ప్రతి మనిషికి సమానంగా అందాల్సిన ప్రాథమిక హక్కు. రాజ్యాంగం అందరికీ సమాన న్యాయం హామీ ఇస్తుందని చెప్పినా, వాస్తవ జీవితంలో పరిస్థితులు చాలా భిన్నంగా కనిపిస్తున్నాయి. న్యాయవ్యవస్థ పేదలకు, బలహీన వర్గాలకు అందుబాటులో ఉందా? లేక ఇది ధనికులకే పరిమితమైపోయిందా? అనే ప్రశ్నలు రోజురోజుకూ తీవ్రంగా వినిపిస్తున్నాయి. మన సమాజంలో న్యాయం చాలా సందర్భాల్లో ఆలస్యమవుతోంది. "ఆలస్యమైన న్యాయం అనేది అన్యాయం" అని చెప్పినా, కోర్టుల్లో సంవత్సరాల తరబడి కేసులు పెండింగ్‌లో ఉండటం వల్ల బాధితులు నిరాశ చెందుతున్నారు. ఒక చిన్న కేసు కూడా తేలడానికి సంవత్సరాలు పడుతున్నాయి. దీనివల్ల న్యాయం మీద ప్రజల విశ్వాసం క్రమంగా తగ్గిపోతోంది. పోలీసు వ్యవస్థ కూడా కొన్నిసార్లు న్యాయాన్ని సక్రమంగా అమలు చేయడంలో విఫలమవుతోంది. దర్యాప్తులో లోపాలు, ఆధారాల సేకరణలో నిర్లక్ష్యం కారణంగా నిజమైన నేరస్థులు తప్పించుకుంటున్నారు. దీనివల్ల బాధితులకు న్యాయం దూరమవుతోంది. అయితే, న్యాయ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని చెప్పడం కూడా సరికాదు. చాలా సందర్భాల్లో న్యాయస్థానాలు కీలక తీర్పులు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నాయి. కానీ ఈ విజయాలు కొద్దిపాటి సందర్భాల్లో మాత్రమే పరిమితం అవుతున్నాయి. నేటి పరిస్థితుల్లో న్యాయ వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. వేగవంతమైన విచారణలు, తక్కువ ఖర్చుతో న్యాయం అందించడం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెంపు, మరియు న్యాయ అవగాహన పెంపు వంటి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పేదలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. చివరగా, న్యాయం కేవలం చట్ట పుస్తకాలలో మాత్రమే కాకుండా, ప్రతి మనిషి జీవితంలో ప్రతిఫలించాలి. నిజమైన న్యాయం అంటే సమానత్వం, పారదర్శకత, మరియు వేగం. ఈ విలువలు అమలులోకి వస్తేనే మన సమాజం నిజంగా న్యాయ సమాజంగా మారుతుంది.

# స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు పాదరక్షలు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు



గూడూరు రెండవ పట్టణంలోని మాలవ్య నగర్ సెంటర్లో బుధవారం స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఆ సంస్థ ట్రెజరర్ వి.పురుషోత్తం రాజు తల్లిదండ్రులైన వి.రామకృష్ణంరాజు రుక్మిణమ్మల జ్ఞాపకార్థం ఎండలు ఎక్కువగా ఉన్నందున పేదలకు పాద రక్షలు(చెప్పులు)మరియు చల్లదనం కోసం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు డి.దామోదర్ రాజు మాట్లాడుతూ... పేదలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను స్ఫూర్తి సేవా సమితి ద్వారా నిర్విరామంగా నిర్వహించడం జరుగుతుందని, ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నందున పేదలకు పాదరక్షలు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.బాలకృష్ణం రాజు, ప్రముఖ చార్టర్ అకౌంటెంట్ శ్రీ కంటి రామ్మోహనరావు, మండ్ల సురేష్, ఎం.లక్ష్మీనారాయణ, ఎం.వి నరసరాజు, సుధాకర్ రాజు, సురేంద్ర రాజు, పురుషోత్తం రాజు, కె.వి.కృష్ణంరాజు,కోదండపాణి, నారాయణరాజు, వెంకటరమణ రాజు,సుబ్రహ్మణ్యం రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మృతి చెందిన కూలి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య



చిన్నమండెం మండలం మల్లూరు కస్పాలో ఉపాధి హామీ పనికి వెళ్లి వడదెబ్బకు గురై మరణించిన షేక్ అబ్దుల్ రజాక్ కుటుంబాన్ని లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని సహాయాలను త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం మరియు ఇతర లబ్ధులను వెంటనే అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుడి కుటుంబానికి అండగా ప్రభుత్వం నిలుస్తుందని మంత్రి గారు తెలిపారు. ఈ ఘటన పట్ల మంత్రి గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించిన వేదపండితులు

ప్రజాభూమి,పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం పులివెందులలోని ఆయన నివాసంలో, కోదండ రామాలయానికి చెందిన వేదపండితులు ఆయన నివాసానికి విచ్చేసి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణానికి సంబంధిం చిన ముత్యాల తలంబ్రాలు, పవిత్ర ప్రసాదాన్ని పండితులు వైయస్ జగన్ కు అందజేశారు. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో పండితులు ఆయనకుఆయురారోగ్యాలు, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. ఆలయాల పవిత్రత, ఆగమ శాస్త్రాల పరిరక్షణ,సంప్రదాయాల ప్రాముఖ్య తపై వైయస్ జగన్ వేదపండితులతో చర్చించారు. దేవాలయాలలో నిత్య పూజలు, ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించడం ఎంతో అవసరమని, తద్వారా ఆధ్యాత్మిక విలువలు తరతరాలకు సంక్రమిస్తాయని వారు పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధి, వేద విద్య ప్రోత్సాహానికి గతంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని వైయస్ జగన్ కు వారుతెలిపారు. అనంతరం వైయస్ జగన్ వేదపండితులను ఆత్మీయంగా ఆహ్వానించి, వారి ఆశీర్వాదాలను వినమ్రంగా స్వీకరించారు.

# పులివెందుల అభివృద్ధి,సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం-ప్రజా దర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల అభివృద్ధి సంక్షేమమే నా ప్రధాన ధ్యేయమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటు లో ఉంటామని పులివెందు ల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పలు సమస్యల వినతులను స్వీక రించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తా అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయంఅని ఆయన అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు విని సంబంధి త అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునేలా తెలియ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి సంజీవరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ పుస్తక దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఉపాధ్యాయులు, పుస్తక ప్రియులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులారా... ఏప్రిల్ 23వ తేదీ సందర్భంగా, అంబేద్కర్ స్టాచ్యూ సమీపంలో, మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ పుస్తక దినోత్సవ వేడుకలకు మీ అందరికీ హృదయపూర్వక స్వాగతం. ప్రతి ఒక్కరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం

సాయంత్రం ఐదు గంటలకు సరస్వతి దేవి విగ్రహం వద్ద దీపప్రజ్వలన, ప్రార్థన గీతం, చైర్మన్ వాయిస్ ఓవర్, పుస్తక దానం కార్యక్రమం, ఫౌండేషన్ లైబ్రరీ అభివృద్ధి కోసం, ఈ కార్యక్రమానికి విచ్చేస్తే అతిథులు తమ ఇళ్ల నుంచి కనీసం ఒకటి లేదా రెండు పుస్తకాలను తీసుకురావాల్సిందిగా కోరుతున్నాం .ఒక్క పుస్తకం ఒక జీవితం మార్చగలదు" అనే సందేశంతో ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

రచయితల సన్మానం :మన ప్రాంతానికి గర్వకారణమైన రచయితలను సన్మానించబోతున్నాము. వారి సాహిత్య సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రం, మెమెంటో, గౌరవ కండువా, మెడల్, బ్యాడ్జి అందజేస్తూ సన్మానం స్వామి వివేకానంద బుక్స్ పంపిణీ యువతకు ప్రేరణగా నిలిచిన స్వామి వివేకానంద ఆలోచనలను అందించేందుకు, ఆహ్వానిస్తున్నాం అన్నారు.

# అశోక్ బాబు కి ఒక న్యాయం - వెంకట్రామిరెడ్డి కి మరో న్యాయమా?

## రెడ్లపై పెరుగుతున్న అన్యాయం ఖండనీయము

ప్రజాభూమి, పులివెందుల

రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్ర దేశ్‌లో ప్రభుత్వం ఒకే విధమైన న్యాయం పాటించ డం లేదనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో ఏపీ ఎన్జీవో అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు అధికార పార్టీకి మద్దతుగా పనిచేసి, అనం తరం ఎమ్మెల్సీ పదవి పొందారు. ఇదే సమయంలో ఉద్యోగుల హక్కుల కోసం ప్రశ్నిస్తున్న ఉద్యోగ సంఘం నాయకుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి అసిస్టెం ట్ సెక్రటరీ పదవి నుండి డిస్మిస్ చేయడం పూర్తిగా కక్ష సాధింపు చర్యగా కనిపిస్తోంది. కేవలం రెడ్డి కమ్యూనిటీకి చెందినవారు కావడం వల్లే లక్ష్యంగా చేసుకుంటున్నారా అనే అనుమానం ప్రజల్లో పెరుగుతోంది. రెడ్లకు ఒక న్యాయం,మిగతా వారికి మరో న్యాయమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉద్యోగుల గొంతును నొక్కే చర్యలు ప్రజాస్వామ్యా నికి విరుద్ధం. ప్రశ్నించే వారిని శిక్షించడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను దాచలేదు. వెంకట్రామి రెడ్డి పై తీసుకున్న డిస్మిస్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి ఉద్యోగ సంఘాలపై కక్ష సాధింపు చర్యలను నిలిపివేయాలి. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఆలోచించే సమయం వచ్చింది. మనకు గౌరవం, విలువ, సమాన న్యాయం ఇచ్చే ప్రభుత్వాన్ని గుర్తించాలి. రెడ్లకు విలువ ఇచ్చే ప్రభుత్వాన్ని మనమే సాధించుకుందాం. ఐక్యంగా ముందుకు వచ్చి మన గౌరవాన్ని కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికంఠ రెడ్డి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రజాభూమి
జనరల్
గురువారం, ఏప్రిల్ 23, 2026


# పసిమొగ్గల విక్రేతలపై విద్యాసాగర్ నాయుడు ఉక్కుపాదం



(క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి)
అమాయక పసిపిల్లలన ఎరగా వేసుకుని, వారిని తల్లి ఒడి నుంచి వేరు చేసి సొమ్ము చేసుకుంటున్న కిడ్నాప్ ముఠా ఆగడాలకు కృష్ణా జిల్లా పోలీసులు చెక్ పెట్టారు. పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కిడ్నాప్ కేసును ఛేదించడమే కాకుండా, మరో బాలుడిని కూడా సురక్షితంగా రక్షించి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తనదైన శైలిలో విచారణను ముగించారు.ఆపరేషన్ సక్సెస్.. ముగ్గురు మహిళా కిడ్నాపర్ల అరెస్ట్ఈ నెల 17న నమోదైన కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు, ప్రాథమిక విచారణలో ఆటో డ్రైవర్ సహా కొనుగోలుదారులను అదుపులోకి తీసుకున్నారు. వారిచ్చిన సమాచారంతో ఈ ముఠాలోని కీలక సూత్రధారులైన ముగ్గురు మహిళలను తాజాగా అరెస్ట్ చేశారు.అరెస్టయిన వారుగంటా మేరీ (26), రాజరాజేశ్వరి పేట, విజయవాడపెడమర్తి కనకమ్మ (23), కొత్త రాజరాజేశ్వరి పేట గండికోట గురమ్మ (30), అయ్యప్ప నగర్, విజయవాడభిక్షాటన చేసే మహిళలే లక్ష్యంగా.. ఈ ముఠా నేరానికి పాల్పడే తీరు విస్తుగొలుపుతోంది. భిక్షాటన చేసుకునే మహిళల వద్దకు వెళ్లి, మాటలతో నమ్మించి పసిపిల్లలను అపహరిస్తారు. అనంతరం వారిని వేరే ప్రాంతాలకు విక్రయించి నగదు దండుకుం టారు.

పోలీసుల సోదాల్లో వీరి వద్ద నుంచి రూ. 80,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. మరో బాలుడికి విముక్తి..విచారణలో మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. గతంలో విజయవాడలోని ఓ దేవాల యం వద్ద 16 నెలల వయసున్న శివం అనే బాబును వీరు



కిడ్నాప్ చేశారు. అయితే కొనుగోలుదారులు నిరాకరించడంతో ఆ బాలుడిని బం ధు వుల ఇంట్లో ఉంచారు. ఎస్పీ ఆదేశాలతో పోలీసులు ఆ బాలుడిని కూడా క్షేమంగా రక్షిం చారు. పిల్లల కిడ్నాప్‌లు మరియు వారిపై జరిగే నేరాలను ఎంతమాత్రం సహించేది లేదు. ఇలాంటి ముఠాలపై కఠినంగా వ్యవహరిస్తాం. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది, మరిన్ని వివరా లు త్వరలోనే వెల్లడిస్తాం. కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియాకు తెలిపారుపిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలి.వేసవి సెలవుల దృష్ట్యా పిల్లలు బయట ఆడుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.అపరిచితుల మాటలు నమ్మి పసిబిడ్డలను వారికి అప్పగించవద్దు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.కిడ్నాప్ గురైన పిల్లలను వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తోందని ఎస్పీ స్పష్టం చేశారు.

## ధరిత్రిని కాపాడుకుందాం.. మనుగడను నిలుపుకుందాం

**కృష్ణా విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం**
**కాలువ నీరు తాగిన కాలం నుంచి.. కొనుక్కునే స్థితికి వచ్చాం**
**ప్రిన్సిపాల్ ఆచార్య వైకే సుందరకృష్ణ ఆవేదన**



మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి
నేలతల్లిని మనం కాపాడుకుంటేనే.. ఆ తల్లి మనల్ని కాపాడుతుంది. ఈ అనంత విశ్వం లో భూమికి మించిన దైవం మరొకటి లేదు అని కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వైకే సుంద రకృష్ణ పేర్కొన్నారు. బుధవారం విశ్వవిద్యాలయ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వ హించిన ప్రపంచ ధరిత్రీ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అప్పుడు దోసిళ్లతో దాహం.. ఇప్పుడు బాటిళ్లలో విషయసుందరకృష్ణ గారు తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ నేటి దారుణ పరిస్థితులపై చురకలు అంటించారు. మా బాల్యంలో దాహం వేస్తే కాలువల్లో పారుతున్న స్వచ్ఛమైన నీటిని దోసిళ్లతో తాగి ప్రాణం నిలుపుకునేవాళ్లం. కానీ నేడు గాలి, నీరు సైతం కలుషితమైపోయాయి. మన బాధ్యతారాహిత్యమే ఈ వినాశనానికి కారణం అని ఆందోళన వ్యక్తం చేశారు.మార్పు మనతోనే మొదలు కావాలి..ఈ సందర్భంగా పలువురు వక్తలు పర్యావరణ పరిరక్షణపై కీలక సూచనలు చేశారుఆలోచన మారాలి ప్రజలు తమ జీవనశైలిని, ఆలోచనా విధానాన్ని మార్చుకున్నప్పుడే పర్యావరణంలో మార్పు సాధ్యమవుతుందని సుందరకృష్ణ స్పష్టం చేశారు. బయో టెక్నాలజీ విభాగం అధిపతి ఆచార్య మారుతి మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమం ప్రారంభంలో వర్సిటీ రెక్టర్ ఆచార్య ఎం.వి. బసవేశ్వరరావు ప్రాంగణంలో మొక్కలు నాటి, ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి సల్మా బేగం అధ్యక్షత జరిగిన ఈ సదస్సులో ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ ఎం. శ్రావణి, ప్రోగ్రామ్ అధికారి రవి, పలువురు అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి పర్యావరణాన్ని రక్షిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మచిలీపట్నం విద్యార్థినులు

**33%మహిళా రిజర్వేషన్ బిల్లు అడ్డుకోవడమేంటని ఆగ్రహం**
**బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో హిందూ కాలేజీలో భారీ నిరసన**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మహిళల సాధికారతకు ఆమడదూరంలో ఉండే కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ మచిలీపట్నం హిందూ కాలేజీ వేదికగా విద్యార్థినులు కదం తొక్కారు. కృష్ణాజిల్లా బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు యిర్రింకి నాగ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై విద్యార్థి లోకం నిప్పులు చెరిగింది.నాడు అడ్డుకున్నారు.. నేడు డ్రామాలాడుతున్నారుఈ సందర్భంగా జిల్లా యువ మోర్చా అధ్యక్షులు యిర్రింకి నాగ శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలని రిజర్వేషన్ బిల్లు తెస్తుంటే, కాంగ్రెస్ పార్టీ పదే పదే అడ్డంకులు సృష్టించడం సిగ్గుచేటని విమర్శించారు. మహిళల అభివృద్ధికి అడ్డుపడే ఏ శక్తినైనా యువత సహించదని హెచ్చరించారు.మహిళల సాధికారతకు అడ్డుగా నిలిచే కాంగ్రెస్ విధానాలను మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. చట్టసభల్లో మా హక్కులను కాలరాయాలని చూస్తే ఊరుకోంనిరసనలో పాల్గొన్న విద్యార్థినులుతరలివచ్చిన నేతలు – పార్టీ శ్రేణులుఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మరియు యువ మోర్చా ముఖ్య నాయకులు పాల్గొని విద్యార్థినులకు మద్దతు తెలిపారుకూన పరెడ్డి శ్రీనివాస్ (జిల్లా ఇంచార్జ్ ప్రెసిడెంట్)పంతం గజేంద్ర (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)ఆలపాటి లక్ష్మి నారాయణ (సీనియర్ నాయకులు)ఘంటా సతీష్ (జిల్లా కార్యదర్శి)మరియు జిల్లా యువ మోర్చా నాయకులు మదిరి కిరణ్, అవినాష్, ఆఫీస్ కార్యదర్శి వెంకటరమణ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసన్న కుమార్, వీబీ రాంజీ జిల్లా కన్వీనర్ నాగరాయలు, హరీ కృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.మహిళా రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ మచిలీపట్నంలో జరిగిన ఈ నిరసన రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మహిళా లోకం మేల్కొంటే ఫలితం ఎలా ఉంటుందో ఈ నిరసనే సాక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

## విద్యార్థుల తెలివికి పదునుపెడితే గర్వకారణంగా ఎదుగుతారు

-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ / నాగాయలంక ప్రజా భూమి ప్రతినిధి
విద్యార్థుల తెలివికి పదునుపెడితే గర్వకారణంగా ఎదుగుతారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం సాయంత్రం నాగాయలంక మండలం ఎదురుమొండిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మె ల్యే మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న అభిలాష, ప్రావీ ణ్యం, ఆసక్తి గమనించి వారి ప్రతిభకు పదును పెడితే ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, అభ్యసన సామర్థ్యం, వారిలో దాగి ఉన్న కళలు తల్లిదండ్రులు గుర్తించేందుకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించి సత్ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా, క్రీడా అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహు మతులు అందచేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మాజీ సర్పంచ్ కన్నా సుధ కీర్తన, మాజీ జడ్పీటీసీ కన్నా నాగరాజు, నాయకులు బండ్రెడ్డి హరి, భోగాది శివవిష్ణు, కోడూరు ఎంఈఓ టీవీఎం రాందాస్, హెచ్ఎం బడే లలిత కుమారి, దీవుల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రామచంద్ర మోహన్ దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఒక భూ బకాసురుడు

అడిషనల్ కమిషనర్‌పై పోతిన మహేష్ సంచలన ఆరోపణలు



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్‌పై మాజీ నేత పోతిన మహేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేవాదాయ శాఖలో వేల కోట్ల అవినీతి జరుగుతోందని, కమిషనర్ ఒక 'భూ బకాసురుడి'లా వ్యవహరిస్తూ సుమారు 5 వేల ఎకరాల దేవుడి భూములను అన్యాక్రాంతం చేశారని ఆయన ఆరోపించారు. బుధవారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను లేవనెత్తారు.గతంలో దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారులను నియమించేవారని, కానీ ఇప్పుడు ఐఏఎస్ కాని వ్యక్తిని ఎలా నియమించారని మహేష్ ప్రశ్నించారు. అదనపు కమిషనర్‌గా ఆరు నెలలు మాత్రమే ఉండాల్సిన వ్యక్తి, ఏడాది గడిచినా ఇంకా ఆ పదవిలో ఎలా కొనసాగుతున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయాల్సిన ఏడీసీ 1, ఏడీసీ 2 పోస్టులను 14 నెలలుగా ఎందుకు భర్తీ చేయకుండా తన దగ్గరే ఉంచుకున్నారని కమిషనర్‌ను నిలదీశారు.బదిలీలు, ప్రమోషన్లలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయని మహేష్ ఆరోపించారు. జీవో 888 ప్రకారం ఎక్కడ పనిచేసే వారికి అక్కడే ప్రమోషన్ ఇవ్వాల్సి ఉన్నా, దానిని పక్కన పెట్టి 46 మందికి ప్రమోషన్లు ఇచ్చేందుకు రూ. 15 కోట్లతో బేరం కుదుర్చుకున్నారని విమర్శించారు. కోర్టులో కేసులు పెండింగ్‌లో ఉండగానే గ్రేడ్-1, గ్రేడ్-2 అధికారులకు పదోన్నతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అన్నవరం ఈవోగా నియామకానికి రూ. 2 కోట్లు తీసుకున్నారని ఆరోపించారు.కమిషనర్ హయాంలో దేవుడి భూములు ప్రైవేటు వ్యక్తుల పాలవుతున్నాయని మహేష్ ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో 200 ఎకరాలు, గొల్లపూడిలో 18 ఎకరాల భూములను తక్కువ ధరకే వేరే వాళ్లకు కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. సింహాచలం భూములను సెక్షన్ 39 కింద తొలగించినందుకు ప్రతిఫలంగా ఓ అధికారికి పదోన్నతి ఇచ్చారని ఆరోపించారు. ప్రధాన దేవాలయాల ఆవరణలో హోటళ్లు నిర్మించి, అక్కడ మద్యం, మాంసం విక్రయాలకు అనుమతులు ఇచ్చేందుకు కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.గత వైకాపా ప్రభుత్వం రామచంద్ర మోహన్‌పై త్రిసభ్య కమిటీ వేసి, అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఆయన్ను సస్పెండ్ చేసిందని మహేష్ గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా కమిటీ వేసినప్పటికీ, విచారణ ఎందుకు ఆగిపోయిందని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. విచారణ జరగకుండా అడ్డుకుంటున్నది ఎవరని, 'అవినీతి ప్రసాదాన్ని' ఎవరికి పంపిస్తున్నారని నిలదీశారు. కమిషనర్ రామచంద్ర మోహన్‌పై తక్షణమే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మహేష్ డిమాండ్ చేశారు. ఆయనకు సామాజిక వివక్ష కూడా ఉందని, బీసీలను ద్వేషిస్తూ ఓసీల పట్ల ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. హిందూ ధర్మాన్ని, దేవాలయ ఆస్తులను కాపాడుకోవడానికి భక్తులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి
యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు టోర్నమెంట్ల నిర్వహణ అభినందనీయం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం మోపిదేవి మండలం పెదకళ్లేపల్లిలో శ్రీదుర్గా నాగేశ్వర స్వామి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పా టు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే పోటీలకు తరలివచ్చిన క్రీడాకారులను, టోర్నమెంట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పూషడపు రత్నగోపాల్, గ్రామ అధ్యక్షుడు కేతరాజు శ్రీనివాస రావు, సొసైటీ చైర్మన్ అరజా రాధిక, ఏఎంసీ డైరెక్టర్ మెరకనపల్లి నరేష్, దేవస్థానం చైర్మన్ అరజా వెంకట బసవయ్య, సొసైటీ పర్సన్ అనుమకొండ రాజు, మాజీ ఎంపీటీసీ తోట విజయలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ అడపా దుర్గాప్రసాద్ (చోటే), నాయకులు గోళ్ళ శ్రీనివాసరావు, తోట కృష్ణాంజనేయులు, అరజా కిరణ్ కాంత్, బాదర్ల లోలాక్షు నాయుడు, గండు సత్యనారాయణ, గంధం వీరాంజనేయులు, చోడగం రాధాకృష్ణ (నాని), కూరేటి జగన్, మేడిశెట్టి పవన్, గుమ్మడి నరసింహారావు, అనుమకొండ వాసు, గండు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు అనుమకొండ చిన్నా, గండు తాండవ, అరజా రాము, హర్ష పోటీలను పర్యవేక్షించారు.



## నందిగామ మున్సిపల్ ఆఫీస్ లో ఏసిబి విచారణ

ప్రజా భూమి నందిగామ :
నందిగామ మున్సిపల్ ఆఫీస్ లో గతంలో జరిగిన గ్రావెల్ అక్రమణా, నిధుల దుర్వినియోగంపై ఎసిబి అధికారులు నందిగామ మున్సిపల్ ఆఫీస్లో విచారణ చేపట్టారు.ఏసీబీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి.గతంలో పనిచేసిన ఇద్దరు మున్సిపల్ అధికారులు, ఇద్దరు కౌన్సిలర్లు సహా ఎనిమిది మంది సిబ్బందిని అధికారులు ప్రశ్నించారు.భారీ స్థాయిలో అవినీతి జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులతో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.



## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా సదస్సు

**ముందుగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మహిళలు**



ప్రజాభూమి పెడన
కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం ది పెడన ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన ఐదు జిల్లాలకు చెందిన జోన్ 3 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లానియోజకవర్గ, మండల గ్రామ స్థాయిలకు చెందిన మహిళలతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసిన కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మరియు ఐదు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ శఉప్పాల హారిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూఈ కార్యక్రమంలో,కృష్ణాజిల్లా మహిళా అధ్యక్షురాలు మాజీ మేయర్ సేలం భారతి,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి,రాష్ట్ర మహిళా సెక్రటరీ పేరం త్రివేణి రెడ్డి,స్టేట్ మహిళా విభాగం సమాచార విభాగం అధ్య క్షు రాలు సంపత్తి విజిత ,మహిళా విభాగం జాయింట్ సెక్రెటరీ కందుకూరి జ్యోతిగారు,జాయింట్ సెక్రెటరీ ముని పురి హారీష్య,గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బూరెల్లా నాంచారమ్మ, బా పట్ల జిల్లా మహిళా అధ్యక్షు రాలు అశ్విని రెడ్డి, కృత్తివెన్ను జడ్పిటిసి మైలా రత్న కుమారి, గన్నవరం జడ్పిటిసి అన్నవరపు ఎలిజిబత్తి రాణి ,చీరాల నియోజకవర్గం మహిళా అధ్య క్షు రాలు మద్దులూరి సీతామాలక్ష్మి ,పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు పమిడిమల్ల గీతా వసంతి మరి యు జోన్3 లో ఉన్న మహిళా ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణ యూనివర్సిటీలో కొలువుల జాతర

**122 మంది విద్యార్థులకు ప్రాంగణ ఎంపిక**
**రూ. 3 లక్షల వార్షిక ప్యాకేజీతో బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు**
**వీసీ ఆచార్య కే. రాంజీ చేతుల మీదుగా నియామక ప్రక్రియ ప్రారంభం**



మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా విశ్వవిద్యాలయం విద్యా ర్థులు తమ ప్రతిభను చాటుకుని కార్పొరేట్ రంగంలో అడుగుపెట్టారు. బుధవారం వర్సిటీ ప్రాం గణంలో నిర్వహించిన మెగా క్యాంపస్ సెలక్షన్స్ (ప్రాంగణ ఎంపికలు) విజయవంతమయ్యా యి. ఇంజనీరింగ్, ఫార్మసీ, పీజీ విద్యా ర్థులకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే. రాంజీ లాంఛనంగా ప్రారంభించారు.15 బహుళజాతి సంస్థల భాగస్వామ్యంఫ్రాంక్లిన్ టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ ఆర్. శివకుమార్ సమన్వయంతో మొత్తం 15 జాతీయ, అంతర్జాతీయ బహుళజాతి సంస్థలు, హెచ్‌సీ గ్రూపుకు చెందిన ప్రతినిధులు ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించిన అనంతరం వివిధ విభాగాల్లో ఉద్యోగాలకు ఎంపిక చేశారు.విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుఈ ఏడాది క్యాంపస్ డ్రైవ్‌లో మొత్తం 122 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికయ్యారని వర్సిటీ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య వై.కె. సుందర కృష్ణ వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి దాదాపు రూ. 3 లక్షల ప్యాకేజీ లభిం చడం విశేషం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇటువంటి అవకాశాలు దక్కడం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని వీసీ రాంజీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టర్ ఆచార్య ఎం.వి. బసవేశ్వరరావు, ప్రాంగణ ఎంపికల సమన్వయకర్త కిషోర్, వివిధ కంపెనీల ప్రతినిధులు మరియు కళాశాలల ప్లేస్‌మెంట్ ఇన్-చార్జులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను వర్సిటీ యాజమాన్యం మరియు అధ్యాపకులు అభినందించారు.

## కృష్ణా యూనివర్సిటీలో ఘనంగా ధరిత్రీ దినోత్సవం

మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రకృతిని కాపాడుకోవడం ద్వారానే భావి తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించగలమని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విద్యా సాగర్ నాయుడు పేర్కొన్నారు. బుధ వా రం అంతర్జాతీయ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా కృష్ణా యూనివ ర్సిటీ (కెయూ) క్యాంపస్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటారు.
పర్యావరణ పరిరక్షణలో యూనివర్సిటీ ముందడుగు:ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యా సంస్థలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణలో పాలు పంచుకోవడం అభినందనీయమన్నారు. కృష్ణా యూనివర్సిటీ క్యాంపస్‌ను పచ్చదనంతో నింపేం దుకు యాజ మాన్యం తీసుకుంటున్న చొరవను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ ప్రతినిధులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పాల్గొన్న వారిలోవైకే సుందరకృష్ణ (ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్)ఎం శ్రావణి (ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త) సల్మా బేగం (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి)బ్రహ్మజీ (బోధనేతర సిబ్బంది)వీరితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యూనివర్సిటీ సిబ్బంది ఈ వన మహోత్సవంలో పాల్గొని క్యాంపస్ లో మొక్కలు నాటారు.

## నాదెండ్ల భాస్కర్ రావు మృతి రాష్ట్రానికి తీరని లోటు



ప్రజా భూమి పెడన
ఎల్ వీ ఆర్ ఫౌండేషన్ అధినేత జనసేన పార్టీ సీనియర్ నేత లింగం నాగేశ్వరరావు.రాష్ట్ర మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తండ్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఈ రోజు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మరణ వార్త విని ఎల్ వీ ఆర్ ఫౌండేషన్ అధినేత జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగం నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ మేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మృతి చెందిన నాదెండ్ల భాస్కర్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఏపీ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావు విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రజాసేవలో ఆయన నిబద్ధత, రాజకీయ అనుభవం తరతరాలకు ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

### గోదావరి పుష్కరాల దృష్ట్యా ఘాట్ల అభివృద్ధిపై

# కొవ్వూరు నుంచి తాళ్లపూడి వరకు వివిధ ఘాట్స్ పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఘాట్ల అభివృద్ధిపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం కొవ్వూరు వైపు గోదావరి ఘాట్లను కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్ కం రైలు వంతెన, స్పెక్ లే అవుట్, గోష్పాద ఘాట్ , సుబ్రమణ్య స్వామి ఘాట్ , పిండ ప్రదానం ఘాట్ భక్తాంజనెయ ఘాట్, కృష్ణ చైతన్య ఘాట్ లను క్షేత్ర స్థాయిలో పరిశీలనా చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, 2027 గోదావరి పుష్కరాలకి 14 నెలల సమయం మాత్రమే ఉందని, ఇప్పటి నుంచి కొవ్వూరు డివిజన్ పరిధిలో అన్ని గుర్తింపు ఘాట్ల ను అందుబాటులోనికి తీసుకుని రావడం పై తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గోష్పాద ఘాట్ పరిధిలో సుమారు 304 మీటర్ల మేర ఉన్న ఘాట్లను అనుసంధానం చేసి ఐదు ఘాట్లను ఒకే ఘాట్‌గా అభివృద్ధి చేయడానికి తగిన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సుబ్రహ్మణ్య స్వామి పిండ ప్రదానం ఘాట్, భక్తాంజనేయ ఘాట్, కృష్ణ చైతన్య ఘాట్, గోష్పాద ఘాట్ మరియు పిండ ప్రదానం ప్రాంతాలను కలుపుతూ సుమారు 1200 మీటర్ల మేర ఏక రూప ఘాట్ వలన భక్తులు సులభంగా పుణ్య స్నానాలు చేయడం సాధ్యం అవుతుందని తెలిపారు. అదే సమయంలో మరికొన్ని తాత్కాలిక ఘాట్స్ ఏర్పాటుకు అనుకూల ప్రదేశాలను గుర్తించాలని తెలిపారు. ఈ ఘాట్లకు సంబంధించి ప్రతి ప్రదేశానికి విడివిడిగా ఆర్థిక అంచనాలతో, ఎంత మంది భక్తులు పుణ్య స్నానాలు చేయడం సాధ్యం అవుతుంది అనే విషయం తో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాత్కాలిక ఘాట్ల వద్ద నీటి లోతు, భక్తులు ఎంతవరకు పుణ్యస్నానాలు చేయగలరనే అంశాలను సమగ్రంగా పరిశీలించి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్నానాల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో భద్రతా చర్యలను బలోపేతం చేస్తూ రక్షణ ఏర్పాట్లను కూడా ప్రతిపాదనల్లో పొందుపరచాలని సూచించారు. అనుమతుల ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గత పుష్కరాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని రాజమండ్రి వైపు మాత్రమే కాకుండా కొవ్వూరు వైపున కూడా భక్తులు అధికంగా పుణ్యస్నానాలు చేయడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఈఈ జి. శ్రీనివాస్ రావు గోదావరి పరివాహక ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఘాట్లు, అలాగే కొత్తగా ప్రతిపాదించాల్సిన ఘాట్ల వివరాలను వివరించారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ భక్తుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నది మధ్యలోకి వెళ్లకుండా బారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పుణ్యస్నానాలు చేసే భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా సౌకర్యవంతమైన మార్గాలను ఏర్పాటు చేసి, సక్రమంగా దారి చూపించడం కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఇరిగేషన్ ఈఈ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్ డి. దుర్గాప్రసాద్, కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర రావు, డీఎస్పీ దేవకుమార్, మున్సిపల్ ఏఈ పి. సందీప్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

జనసేన యువనేత నాగేంద్ర



ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపకులు పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ త్వరగా కోలుకోవాలని బందనపుడి గ్రామానికి చెందిన జనసేన యువనేత, డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు (ఎన్నారై)డాక్టర్ నాగేంద్ర ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో విషయాలు పేర్కొన్నారు .తమ అధినేత కళ్యాణ్ కి ఆరోగ్య రీత్యా శస్త్ర చికిత్స జరిగిన సందర్భంగా ఆయన త్వరగా కోలుకొని ప్రజా పాలనకు ఆయన సేవలు కొనసాగి , జన సైనికులు అందరికీ ధైర్యం తెచ్చే విధంగా ఉండాలని ఆయన దుబాయ్ లో పూజలు చేసినట్లు పేర్కొన్నారు.ఆంజనేయ స్వామి ఆశీస్సులు మన పవనన్నకు మెండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి ప్రతినిధి – జగ్గంపేట

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్ లను నిర్మాణం చేసి ఐదు రూపాయలకే మూడు పూటలా భోజనం అందిస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ఏర్పాటైన అన్నా క్యాంటీన్ భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు రూ.5లకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, అన్నా క్యాంటీన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతోంది అని అన్నారు.

## తూర్పు లక్ష్మీపురంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన



ప్రజాభూమి ప్రతినిధి – ప్రత్తిపాడు

మండలంలో తూర్పులక్ష్మిపురం గ్రామంలో, రాష్ట్రీయ గోకుల్ మిషన్,రాష్ట్ర పాడి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి హాజరయ్యారు.పాడి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు దీనిలో భాగంగా ఒక సంవత్సరం లోపు వయస్సు ఉన్న 40 పెయ్యి దూడల ప్రదర్శన చేపట్టారు.ప్రదర్శనలో పాల్గొన్న 40 పెయ్యి దూడలకు ఏలిక పాముల నివారణకు మందును దూడలకు అందించారు.అనంతరం లేగ దూడల పోటీలను నిర్వహించారు.ప్రథమ స్థానంలో వీరంరెడ్డి దొరబాబు, ద్వితీయ స్థానంలో పేరుపురెడ్డి సూరిబాబు,తృతీయ శ్రేణిలో మజ్జి శ్రీనుబాబు, గల లేగ పెయ్యి దూడల గెలుపొందగా ఆయారైతులకు నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ప్రదర్శనకు వచ్చిన లేగ దూడలకు లీవర్ టానిక్స్, మినరల్ బ్లాక్స్ అందించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ రైతులు తమ పాడిపశువులను పెంపొందించే దిశగా పశువర్ధక శాఖ సూచనలు పాటించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అండగా ఉండాలనే ధ్యేయంగా పెయి దూడలు ఉత్పత్తి పథకం ద్వారా రైతుకు ఎదసూది 150 రూపాయలు మాత్రమే అందిస్తుందని తెలిపారు. ప్రతి రైతు పాడి పశువుల అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్జనగిరి ప్రసాద్, వీరంరెడ్డి దొరబాబు, నైనాలశెట్టి బృహత్,పెంటకోట మోహన్,గంగిశెట్టి ప్రసాద్,పశు సంవర్ధక శాఖ జేడీ కాంతారావు,చిక్కం బాలచంద్ర యోగేశ్వర్,పశు వైద్యాధికారులు ఈ సతీష్ కుమార్, సాయి కృష్ణ ,టీవీ కళ్యాణి,పంచాయతీ కార్యదర్శి ఆర్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.


## తుని ఏరియా ఆసుపత్రి ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమి – తుని

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం తుని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్, అత్యవసర విభాగం, ఈఎన్టీ, డెంటల్, జనరల్ మెడిసిన్, కుటుంబ నియంత్రణ, ఫార్మసిస్, ప్రసూతి శిశు విభాగం, లేబరేటరీ, స్త్రీ, పురుషుల వార్డులను పరిశీలించి వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో మాట్లాడి ఆస్పత్రి ద్వారా అందుకున్న వైద్య సేవలు, సదుపాయాల వివరాలు ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తుని ఏరియా ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి కారణంతో పాటు వార్డులను, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో ఆస్పత్రి సిబ్బంది హుందాగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అన్నపూర్ణ ఇతర వైద్య అధికారులు పాల్గొన్నారు.

## జనగణనపై అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – ప్రత్తిపాడు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనాభా గణనను డిపార్ట్మెంట్ ఒఫ్ పోలిటికల్ సైన్స్,ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి సునీత అధ్యక్షతన అవగాహన కార్యక్రమ్యాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ జనగన ప్రతి పది సంవత్సరాలకు ఒక సారి జరుగుతుందని దీని వల్ల దేశ జనాభా, పురుషులు, మహిళలు, చిన్న పిల్లలు ఇలా చాలా విషయాలు డేటా ఏర్పాటుచేయడం జరుగుతుందని కాబట్టి అందరూ స్వీయ జనగణనలో పాల్గొని జనగణన నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కె. కుశరాజు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ సెల్ఫ్-ఎన్యూమరేషన్ అంటే జనాభా గణనలో మన వివరాలను మనమే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం. అని అధికారిక పోర్టల్ ద్వారా 2027 జనగణన కోసం ఏప్రిల్ 16, 2026 నుండి ఈ సదుపాయం ప్రారంభమైందని మొబైల్ నంబర్, ఆధార్ కార్డుతో లాగిన్ అయి కుటుంబ,వ్యక్తిగత వివరాలను నమోదు చేసి, రిఫరెన్స్ నంబర్‌ను సేవ్ చేసుకోవాలని, పేరు, వయస్సు, విద్య, ఉద్యోగం, వివాహ స్థితి, భాష, మతం,ఇంటి అడ్రస్,సభ్యుల సంఖ్య, హౌసింగ్ వివరాలు నమోదు చేసి సబ్మిషన్ చేయాలని తరువాత వచ్చే రిఫరెన్స్ ఐడిని భద్రపరుచుకోవాలని తెలియజేశారు.ఈ ప్రక్రియ తప్పులు లేకుండా సురక్షితమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లో చేయాలని .సెల్ఫ్-ఎన్యూమరేషన్ పూర్తి చేసిన వారికి కూడా ఎన్యుమరేటర్ (గణకుడు) ఇంటికి వచ్చినప్పుడు ఈ నంబర్ చూపించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ,వైస్ ప్రిన్సిపాల్ కె. వేంకటేశ్వర రావు, అధ్యాపకులు వి రామ రావు, కె. సురేశ్. శివప్రసాద్. వీరభద్ర రావు, ఎస్కే మదీనా, శ్రీ లక్ష్మి ,కె బంగారాజు, మేరి రొసిలిన పుష్పా, సతీశ్, అద్యపకేత సిబ్బంది పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం వాడపల్లి వెంకన్నకు ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని కోరుతూ కొత్తపేట జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన ఆరోగ్యం మెరుగుపడి, త్వరితగతిన ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ బుధవారం కోనసీమలోని వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కలిసి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఏడు ప్రదక్షిణలు చేశారు. 111 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజల్లో పాల్గొన్న నాయకులు, పవన్ కళ్యాణ్ ఆరోగ్యం సంపూర్ణంగా కుదుటపడాలని ప్రార్థించారు. కార్యక్రమం అనంతరం బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఉప ముఖ్యమంత్రి త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో నిమగ్నం కావాలని మనమందరం స్వామివారిని ప్రార్థించాం. రాష్ట్ర ప్రజలకు ఆయన సేవలు ఎంతో అవసరం" అని తెలిపారు. ఆలయ అర్చకులు బండారు శ్రీనివాస్‌తో పాటు పాల్గొన్న జనసేన నాయకులకు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బందనపూడి మాజీ సర్పంచ్ తిరుమల వేణికి శుభాకాంక్షలు వెల్లువ





ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

కాజులూరు మండలం బంధనపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేగల తిరుమల వేణి పుట్టినరోజు పురస్కరించుకుని ఆ గ్రామ ప్రజలతోపాటు పలువురు నేతలు శుభాకాంక్షలు తెలియజేసారు. గత ఐదు సంవత్సరాలుగా బందనపూడి గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన తిరుమల వేణి గ్రామాభివృద్ధికి విశేష సేవలు చేయడంలో ప్రజల మన్ననలు పొందిన ఆమె పదవీకాలం ఇటీవల ముగిసింది . పదవిలో ఉన్నంతకాలం ప్రజల మధ్య ఉండి వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆపన్నులకు అవసరమైన సహాయాన్ని తన తనయుడు జనసేన యువనేత, డీఎన్ఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నాగేంద్ర తల్లిగా తిరుమల వేణి సేవా దృక్పథంతో గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామంలోనే కాకుండా నియోజకవర్గంలో ప్రజలు మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆమె పుట్టినరోజు పరిష్కరించుకుని కాజులూరు మండల పరిధిలో కూటమి పార్టీకి చెందిన పలువురు నేతలు,నాగేంద్ర అభిమానులు, గ్రామప్రజలు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఢిల్లీలో అరుదైన గౌరవం దక్కించుకున్న తిరుమల వేణి :** ఇది ఇలా ఉండగా బందనపూడి సర్పంచ్‌గా తిరుమల వేణి ఇటీవల రిపబ్లిక్ డే పురస్కరించుకుని దేశరాజధాని ఢిల్లీలో దేశవ్యాప్తంగా సుమారు 250 మంది అతిరథ మహారథులు పాల్గొన్న గణతంత్ర వేడుకలు వీక్షించడంతోపాటు ప్రధానమంత్రి మోడీ సమావేశంలోనూ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు జార్జికురియన్, సురేష్ గోపిలతో అల్పాహార విందులోనూ పాల్గొన్న తిరుమల వేణి మారుమూల గ్రామానికి చెందినవారు సర్పంచ్ హోదాలో ఈ అరుదైన అవకాశం దక్కించుకున్న విషయం విదితమే.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా రైతులకు పిఎండిఎస్ విత్తనాల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి – జగ్గంపేట

రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రైతులకి రుతుపవనాల వర్షం రాకముందే పొడి వాతావరణంలోనే విత్తనాలు వెదజల్లే పద్ధతి, పిఎండిఎస్ ని సిఫార్సు చేసి దానిలో 32 రకాల పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు బుధవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందించడం జరుగుతుంది. జీలుగా జనము మినుము పెసర నువ్వులు అలసందలు మొదలగు వివిధ రకాల వివిధ జాతుల పంట విత్తనాలను తగుపాళ్లల్లో కలిపి పిఎండిఎస్ కిట్ తయారు చేయడం జరుగుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయం విభాగం సిబ్బంది రైతులకి అలవాటు చేస్తూ గ్రామాల్లో ప్రదక్షిణ క్షేత్రాలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం పెద్ద ఎత్తున ఈ పచ్చిరొట్ట విత్తనాలు వేసవి కాలంలోనే వెదజల్లే పద్ధతిని రైతులకి విస్తృత స్థాయిలో పరిచయం చేయడానికి వ్యవసాయ శాఖ కూడా సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపడుతోంది. దీని ద్వారా భూసారం పెరగడంతో పాటు భూ ఉపరితలంపై వేడి తగ్గి భూమిలో సూక్ష్మక్రముల అభివృద్ధి జరిగి పంట పొలాలు సారవంతం అవుతాయని. ఈ విధానాన్ని జగ్గంపేట గండేపల్లి ఏలేశ్వరం ప్రత్తిపాడు నాలుగు మండలలొనూ కూడా అమలు చేస్తున్నట్టు జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు గరిమెల శ్రీనివాస్ తెలిపారు. గొల్లల గుంట గ్రామంలో జగ్గం పేట మండలానికి కావలసిన 2500 ప్యాకెట్లు తయారు జరుగుతోందని రైతులకు 8 కిలోల విత్తనాలు సంచి 500 రూపాయలకి అందిస్తు న్నామని జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి నరసింహ తెలియజేశారు. ప్రస్తుత సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు ఉండొచ్చు అన్న అంచనాతో వీటి వినియోగం తప్పని సరి అని శాసనసభ్యులు సూచించారు.

## వి ఐ లెనిన్ 156వ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్గంపేటలో శాంతి ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి – జగ్గంపేట

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు వి ఐ లెనిన్ 156వ జయంతి, సిపిఐ ఎం.ఎల్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, ఏఐఎఫ్ టు యు, పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి, పిడిఎస్‌యు (విజృంభణ) ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంగా జగ్గంపేటలో స్థానిక ట్రావెల్స్ బంగ్లా నుండి పోలీస్ స్టేషన్, బస్టాండ్ మీదుగా పంచాయతీ కార్యాలయం నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాలు నశించాలి, సామ్రాజ్యవాద దోపిడీ విధానాలు నశించాలి, నూతన ప్రజా స్వామిక విప్లవం వర్ధిల్లాలి అంటూ వి ఐ లెనిన్కు జోహార్లు అర్పిస్తూ ప్లకార్డులతో లెనిన్ చిత్రపటాన్ని ప్రదర్శించారు, అనంతరం ఎంపీడీవో ఆఫీస్ వద్ద పిడిఎస్యు (విజృంభణ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ నేతృత్వంలో ఆటో స్టాండ్ లో ఏర్పాటుచేసిన సిపిఐ (ఎం.ఎల్) జెండాను ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, ఆవిష్కరించారు. అనంతరం మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు వి ఐ లెనిన్ చిత్రపటానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రమేష్, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు,ఏఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మడికి సత్యం, కుంచె అంజిబాబు, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, తదితర ప్రజా సంఘాల నాయకులు వి ఐ లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సామ్రాజ్యవాదం ప్రపంచ యుద్ధాలకు కారణమని అన్నారు. ఐక్యరాజ్యసమితి చాటర్ను, జెనీవా ఒప్పందాలను, వినాశకర యుద్ధాల్లో పర్యావరణ పరిరక్షణను అన్నింటిని ఉల్లంఘిస్తోందన్నారు. ఇరాన్ పై జరుగుతున్న అమెరికా ఇజ్రసామ్రాజ్యవాద దురాహంకార అధర్మ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా లెనిన్ స్ఫూర్తితో, ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు డాన్ శీను, సోమరాజు, శ్రీను,లోవరాజు, రాంబాబు, రమణ, వేరు గనకమ్మ, సోమాయిలీ, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి త్వరగా కోలుకోవాలని పాదయాత్ర చేసిన జనసేన నేతలు



ప్రజా భూమి ప్రతినిధి – జగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్య కారణంతో సర్జరీ జరిగిన విషయం అందరికీ తెలిసిందే, ఈ సర్జరీ సమస్య త్వరగా పూర్తి అవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యంతో ప్రజలకు తన సేవ అందించాలని, సమస్య త్వరగా పూర్తయి సంపూర్ణ ఆరోగ్యంతో రాష్ట్ర ప్రజల సేవలో తిరిగి పాల్గొనాలని ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని, కొణిదెల కుటుంబ సభ్యులు ఇంటి ఇలవేల్పు గా కొలిచే ఆంజనేయ స్వామి ఆశీస్సులతో, జగ్గంపేట గ్రామదేవత రావులమ్మ తల్లి ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటూ జగ్గంపేట నియోజకవర్గం జనసేన నేతలు జగ్గంపేట గ్రామం నుండి ఎర్రవరం ఆంజనేయస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎర్రవరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, పుష్కర డీసీ కాకిలేటి బాబ్జి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగూలూరి రామ్ దీపు,సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్,జగ్గంపేట నియోజకవర్గం ఐటి కోఆర్డి నేటర్ సూరపురెడ్డి నరేష్,బూరుగుపూడి నాయకులు రామిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి దేగల విజయ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బలిరెడ్డి గణేష్,గండేపల్లి నాయకులు సత్తి సోమరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరిగోళ్ల రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పితాని వీరబాబు,రామవరం వేణుగోపాల్, ఉలిసి శ్రీనివాస్, తాతజి, సింహాద్రిపురం నాయకులు దోగన్నేశ్వర రావు, మొగిలి వెంకట రమణ, జవ్వది నానీ, జగ్గంపేట నాయకులు మండపాక శ్రీరామ్, సోమవరం నాయకులు ఏనుగుపల్లి శ్రీనివాస్, వాసిరెడ్డి శ్రీను, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 23, ఏప్రిల్ 2026

# అభివృద్ధిని పట్టించుకోని వైసీపీని నిలదీయండి

## రూ 4.15 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నిమ్మల.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గంలో గత వైసిపి ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదని, ఆ పార్టీ నాయకులు మీ వద్దకు వస్తే ఎందుకు చేయలేకపోయారని నిలదీయాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు, యలమంచిలి మండలాల్లోని నేరేడుమిల్లి, రావుపాడు, వద్దిపర్రు కే ఎస్ పాలెం, బూరుగుపల్లి, దొడ్డిపట్ల గ్రామాల్లో ఇరిగేషన్ నిధులు రూ 4.15 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాల్లో మండుటెండను సైతం లెక్కచేయకుండా మోటార్ సైకిల్ పై పర్యటిస్తూ ప్రజా సమస్యల ఆలకిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో మంత్రి నిమ్మలకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా దొడ్డిపట్ల గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పాలకొల్లు నియోజకవర్గంలో పాటు ఆరు గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇటువంటి అభివృద్ధి జరగలేదని కేవలం ఆ పార్టీ నాయకులు జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ, టిటిడి బోర్డు సభ్యుడు, డీసీఎంఎస్ చైర్మన్ వంటి పదవులను అనుభవించారే గాని ప్రజల ఆలోచన లేదన్నారు. తాళాలు ఇచ్చే కార్యక్రమంలో ఎమ్మెల్యేగా పాల్గొంటే నన్ను వేదిక పై నుంచి గెంటేయడంతో పాటు దాడి చేసి బటన్ కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన అరాచక నైజం వైసీపీ శ్రేణులదన్నారు. రాష్ట్రంలో జగన్ గొడ్డలి పార్టీ హింసను రెచ్చగొడుతూ రఫా రఫా అంటూ నరుకుతామని, చంపుతామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అటువంటి పార్టీ అధికారంలోకి వస్తే భావితరాల పిల్లల భవిష్యత్తు ఉండదన్నారు. అటువంటి గొడ్డలి పార్టీని



శాశ్వతంగా సమాధి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి , సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ మంచి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల కోరారు. సభలో కూటమి నాయకులు బోనం నాని, బొప్పన హరి కిషోర్, పెన్మెత్స రామ భద్ర రాజు, యు కబర్ది, బోనం శ్రీరామ కృష్ణ, దేగల సత్యనారాయణ,చెగొండి రవిశంకర్,మామిడిశెట్టి పెద్దిరాజు, కడలి గోపి పాల్గొన్నారు.

# అన్నవరంలో ఈ నెల 27న శ్రీ అనంతలక్ష్మి సత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవం

## ప్రచారం చేపట్టిన నల్లమిల్లి కృష్ణబాబు

ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రం అన్నవరం లో ఈ నెల 27 తేదీన జరగనున్న శ్రీ అనంతలక్ష్మీ సత్యదేవుల దివ్య కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని ఆలయ చైర్మన్ ఐ.వి. రోహిత్ ఈవో.నల్లచక్రధరరావు ఆదేశంమేరకు ఆహ్వాన పత్రికలు భక్తులకు అందజేస్తున్నానని సత్య దీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణ బాబు తెలిపారు.ఈనెల 26-4-26వ తేదీ నుండి2-5-26 వరకు అన్నవరం పుణ్యక్షేత్రంలో అనంతలక్ష్మీ సత్యదేవుల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత రమణీయంగా నిర్వహించబడుతోందని తెలిపారు. దీనిలో భాగంగా ఈరోజు పెద్దనాపల్లి యర్రవరం, తిరుమాలి, ఏలేశ్వరం, లింగంపర్తి, బద్రవరం, సిరిపురం, చిందింపేట, గ్రామాలలో స్వామివారి కళ్యాణ ఆహ్వాన పత్రికలను భక్తులకు అందజేస్తూ ప్రచారం చేపట్టారు.ఈ నెల.26 4.26.తేదీన ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామి అణివేటి మండపం వద్ద స్వామిఅమ్మవారిని.



పెళ్ళికొడుకు పెళ్ళికుమార్తె చేయడం, రాత్రి 7 గంటలకు ఎదుర్కోలుఉత్సవాలు.27.4.26 సోమవారంరాత్రి 9 గంటలకు శ్రీ అనంతలక్ష్మి సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, భక్తులందరూ స్వామి కళ్యాణాన్ని చూసి తరలించాలని కృష్ణబాబు తెలిపారు. కళ్యాణం గురించి భక్తులకు వివరిస్తూ ఆహ్వానంపత్రికలు అందజేసారు. అలాగే 30.4.26. తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుండి కొండ దిగువన తొలిపాదాలువద్ద నుండి రథోత్సవం జరుపబడుతుందని భక్తులు గమనించాలని కోరారు. 2.5.26. శనివారం రాత్రి 7 గంటల నుండి నిత్య కళ్యాణ మండపం వద్ద స్వామి అమ్మవారి శ్రీ పుష్పయాగం మహోత్సవంలో భక్తులు పాల్గొనాలని స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందాలని.కృష్ణబాబు తెలియజేశారు.ఈ ప్రచారంలో భక్తులు సూర్యావతి, గంగాపార్వతి, వీరబాబు, ఈశ్వరరావు, నాగలక్ష్మి, తదితర భక్తులు పాల్గొన్నారు.

### తుని మండలం లోవ కొత్తూరు గ్రామ సచివాలయం,

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి-తుని

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం తుని మండలం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా లోవ కొత్తూరు గ్రామ సచివాలయం, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. లోవ కొత్తూరు గ్రామ సచివాలయాని హాజరు రిజిస్టర్, సచివాలయ ఇతర పరిసరాలను పరిశీలించారు. సచివాలయం కార్యదర్శితో మాట్లాడి గ్రామంలో రోజువారి జరిగే పారిశుధ్య కార్యకలాపాలు, హౌసింగ్, రీసర్వే, తాగు నీరు లబ్యత, ఉద్యాన, అంతర



పంటల సాగు విస్తీర్ణం, కేపీఐ ఇండికేటర్స్ లోని అంశాలు వంటి వివరాలు ఆరా తీశారు. అనంతరం రామాలయం దగ్గర ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్ అందుబాటులో లేకపోవడం, అంగన్వాడీ కేంద్రంలోని వంట గది, స్టోర్ రూమ్ పరిసరాలు శుభ్రంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సక్రమంగా అమలైయ్యేలా సచివాలయం సిబ్బంది కృషి చేయాలన్నారు. రోజు గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్యం, ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తల సేకరణ పటిష్టంగా చేపట్టాలన్నారు. గ్రామస్థాయిలో మాతృ మరణాలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పౌష్టికాహారం అందించాలని సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి ప్రీ స్కూల్ ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం గుడ్లు వంటి సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని విటిని సక్రమంగా వినియోగించేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# జలధారా - జల హారతి కార్యక్రమం ద్వారా జిల్లాలోని చెరువులు, కాలువలకు మహర్దశ

- భూగర్భ జలాలు పెంచేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు
- తుని మండలం టీ.తిమ్మాపురం, లోవ కొత్తూరు గ్రామాల్లో జరధార - జలహారతి పనులకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి-తుని

జలధారా - జల హారతి కార్యక్రమం ద్వారా జిల్లాలో భూగర్భ జలాలు పెంచేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. తుని మండలం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. డ్వామా పీడీ ఎస్. మధుసూదన్ తో కలిసి తుని మండలం టీ.తిమ్మాపురం గ్రామంలోని గణేశుని చేరువు, లోవ కొత్తూరు గ్రామంలోని మట్లవాని చేరువులకు జరధార - జల హారతి కార్యక్రమం పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం కింద చెరువులకు చేపట్టిన పనులను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడి వారి అవసరతలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జలధార - జల హారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా లోని చెరువులు, కాలువలకు మహర్దశ రానుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని అన్ని చెరువులు, కాలువులకు పూడికతీత ఇతర పనులు చేపట్టి ఎక్కువ నీరు




నిల్వ ఉండేలా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రాబోయే వంద రోజుల్లో జలధారా - జల హారతి కార్యక్రమం కింద జిల్లాలో భూగర్భ జలాలు పెంచేందుకు ప్రణాళిక బద్ధంగా పని చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు జిల్లాలోని మేజర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలో శివారు భూములకు కూడా నీరు అందేలా డ్రైనేజీలకు, కాలువలకు డీసెల్టేషన్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం సజావుగా జరిగేందుకు నీటిపారుదల, డ్వామా ఇతర శాఖల అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులను, స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రోజు రోజుకు ఎండ తీవ్రత ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు పనిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తుని ఎంపీడీవో జి.మరిదయ్య, ఏపీడీ ఎం.భానుప్రకాశ్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్ పై చిన్నారి 'చిత్ర'మైన అభిమానం!

- మంత్రి కందుల దుర్గేష్‌పై కుంచెతో అభిమానం చాటిన 5వ తరగతి విద్యార్థిని పూజిత .. మురిసిపోయిన మంత్రి దుర్గేష్
- ప్రజల మనిషికి పాపాయి కానుక! మంత్రి దుర్గేష్ ఆప్యాయతకు చిన్నారి ఫిదా..చిన్నారిలోని సృజనాత్మకతను ప్రశంసించిన మంత్రి కందుల దుర్గేష్.

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పై ఓ చిన్నారి తనకున్న అపారమైన అభిమానాన్ని చాటుకుంది. రాజమహేంద్రవరం సుబ్బరాజుపేట పర్యటనలో చోటుచేసుకున్న ఈ ఆసక్తికర



ఘటన అందరినీ ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళ్తే స్థానిక కెవిఎస్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న వై. పూజిత అనే విద్యార్థిని మంత్రి దుర్గేష్ పట్ల ఉన్న అభిమానంతో గత రెండేళ్లుగా (2025, 2026) ఆయన ఫోటోలను క్షుణ్ణంగా గమనిస్తూ, తనలోని చిత్రకళా



నైపుణ్యంతో మంత్రి దుర్గేష్ బొమ్మలను అద్భుతంగా గీసింది. బుధవారం రాజమహేంద్రవరంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన మంత్రిని ఆ చిన్నారి కలిసి తాను గీసిన ఆ చిత్రపటాలను వారికి బహుమతిగా అందజేసింది.చిన్నారి పూజిత తనపై చూపిన ఆప్యాయతకు, ఆమెలోని అసాధారణ సృజనాత్మకతకు మంత్రి కందుల దుర్గేష్ అబ్బురపడ్డారు. చిన్న వయస్సులోనే ఫోటోలోని హావభావాలను గమనిస్తూ బొమ్మ గీయడం ఆమె ప్రతిభకు నిదర్శనమని మంత్రి ప్రశంసించారు. పూజితను ఆత్మీయంగా అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ ఘటన అక్కడ ఉన్న వారిని విశేషంగా ఆకర్షించింది. తన అభిమాన నాయకుడిని నేరుగా కలిసి, తాను గీసిన చిత్రాన్ని స్వయంగా అందజేయడం పట్ల ఆ చిన్నారి మరియు ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ గుర్తింపుపై పునఃసమీక్ష కోరిన కొత్తపేట టీడీపీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వరుసగా వెలుగు చూస్తున్న హత్యలు, అవినీతి ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో ఆందోళన కలిగిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నేతలు విమర్శించారు. ఈ సంఘటనల వెనుక వైఎస్ఆర్సిపి (వైసీపీ)కు చెందిన కొందరు నేతలు, అనుచరుల ప్రమేయం ఉన్నట్లు వస్తున్న కథనాలు తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వైసీపీ నేరచరిత్ర కలిగిన వ్యక్తులను ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తూ, అలాంటి పార్టీకి రాజకీయంగా కొనసాగేందుకు అర్హత ఉందా అనే విషయాన్ని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పునఃసమీక్షించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలు అరాచక శక్తులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. న్యాయం కోసం ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తారని, అయితే వైసీపీ నాయకులు మాత్రం హింసాత్మక విధానాలను అనుసరిస్తున్నట్లు కనిపిస్తోందని టీడీపీ నేతలు ఆరోపించారు. "న్యాయపరమైన మార్గాలను పక్కన పెట్టి, ఎలిమినేషన్ విధానాన్ని అవలంబిస్తున్నట్టు వారి వ్యవహారం ఉంది" అని వారు పేర్కొన్నారు. అదేవిధంగా, అవసరానికి అనుగుణంగా కార్యకర్తలను ఉపయోగించుకుని, తర్వాత వారిని నిర్లక్ష్యం చేయడం వైసీపీకి అలవాటైందని



విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, అక్రమాలు జరిగాయని, అధికారాన్ని కోల్పోయిన తరువాత అమాయక కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ఈ పరిణామాలపై రాష్ట్ర ప్రజలు, సామాజిక వర్గాలు స్పందించి ఖండించాలని కోరుతూ టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రకటనపై సంతకం చేసినవారిలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, కొత్తపేట నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్, మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, బూత్ కన్వీనర్ అత్తిలి వెంకటేశ్వరరావు, కో-కన్వీనర్ డి. నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## శ్రీ విజయ డయాగ్నస్టిక్ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు లోని పెద్ద పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో శ్రీ విజయ డయాగ్నస్టిక్ సెంటర్ లో బుధవారం పాలకొల్లు వెల్డిం గ్, వర్కర్స్, ఓనర్స్ యూనియన్ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరం ను యూనియన్ గౌరవాధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి ప్రారంభించారు. శిబిరంలో శ్రీ శ్రీ విజయ డయాగ్నస్టిక్ సెంటర్ అధినేత కొమ్ముల మురళీకృష్ణ ఆధ్వర్యంలో సభ్యులకు కుటుంబాల సమేతంగా కొలెస్ట్రాల్, లివర్, కిడ్నీ, రక్త పరీక్షలను ఉచితంగా అందజేసి పలు సూచనలు, సలహాలు అందజేశారు. సుమారు 150 మంది కి ఒక్కొక్కరికి 1500 విలువ గల పరీక్షలను నిర్వహించి రిపోర్టును అందజేశారు. వైద్య సలహాలను మేడికొండ రామదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెలిగట్ల లక్ష్మణ దుర్గాప్రసాద్, బుల్లి రాజు, కుంపట్ల పెద్దిరాజు, మైనారిటీ పెద్దిరాజు, చింతా చిరంజీవి, బోసుకొండ శ్రీనివాసరావు, వెలుగట్ల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన కలిగి ఉండాలి

-డాక్టర్ చప్పిడి




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రక్తహీనతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నీరసం తిమ్మిర్లు అలసట ఏ పనిచేయాలనిపించక పోవడం ఆకలి తగ్గటం ఇటువంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని మీ డాక్టర్ని లేదా ప్రభుత్వ వైద్యశాలలో పరీక్ష చేయించుకోవాలని అలాగే మధుమేహం , రక్త పోటు పరీక్షలు క్రమం తప్పకుండా చేయించు కోవాలని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .స్థానిక గాంధీనగర్ లో ఈరోజు రక్తహీనత, మధుమేహం వ్యాధులకు పరీక్షలు శిబిరాన్ని ఉచితంగా నిర్వహించారు సిఎంచంద్రబాబు నాయుడు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ శిబిరంలో పిఎన్జి కంపెనీ రక్తపరీక్షలు చేసి వారి సేవలు అందించారు . చేసి సుమారు 80 మంది రోగులకు సేవలు అందించారు గౌరవ అతిథిగా కరప మండల నీటిపారుదల డిస్ట్రిబ్యూటరీకమిటీ పుణ్యమంతుల గంగ సత్యనారాయణ(పి. జి) విచ్చేసారు. కార్యక్రమంలో వీరబాబు సూరిబాబు సత్యనారాయణ రామకృష్ణ రాజీవ్ నాగమణి అను, భవాని,మల్లుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కారు అదుపు తప్పడంతో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామానికి చెందిన చాపర్ల హనుమంతరావుకు వైద్యం చేయించేం దుకు ఈనెల 19న గజ్జరం నుండి చెన్నై వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో నల్లజర్ల మండలం వీరవల్లి టోల్ ప్లాజా సమీపంలో కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో కారు సూచిక బోర్డును ఢీకొట్టడంతో తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామానికి చెందిన చాపర్ల హనుమంతరావు (45), చాపర్ల రాజు (40), అలాగే కొవ్వూరు గ్రామానికి చెందిన దుద్దుపూడి సాగర్ (41) అక్కడికక్కడే మృతి చెందారు. గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహంలను తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని మృతి చెందిన బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మరొకరు గన్నిన నరేంద్ర తీవ్రంగా గాయపడగా, వెంటనే రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో గజ్జరం గ్రామానికి చెందిన వంశీ, శేషు పలువురు వున్నారు.

## ప్రజలతో మమేకమైన మురళిరాజు పర్యటనకు విశేష స్పందన

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ సిపి నాయకుడు, నరసాపురం పార్లమెంటు పరిశీల కుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు బుధవారం నియో జకవర్గంలో విస్తృతంగా పర్యటించాడు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరుగుతున్న కుటుంబ శుభకార్యాలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ఆనందంలో భాగస్వామిగా నిలిచాడు.ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మాగాపు పూరీజగన్నాధం కుమారుడు వెంకట సత్యనారాయణ (నాని) పెళ్లికొడుకు కార్యక్రమంలో పాల్గొని వరుడికి ఆశీర్వాదాలు అందించాడు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశాడు. అదేవిధంగా అదే గ్రామంలో దిబ్బిడి శ్రీనుబాబు కుమార్తె గంగా భవాని మోదమాంబ పెళ్లి కుమార్తె కార్యక్రమంలో పాల్గొని వధువుకు ఆశీర్వాదాలు అందజేశాడు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపాడు.ఈ కార్యక్రమాల్లో బొల్లు నాగేశ్వ రరావు, జువ్వల దొరబాబు, మాగపు ప్రసాద్ రావు, మాగపు శివ, అడపా ప్రకాష్ తదితరులు, అలాగే మాగపు, దిబ్బిడి కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.తదుపరి ప్రత్తిపాడు మండలం ఏలేశ్వరం పట్టణంలో లారీ యూనియన్ ఆఫీస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఒణీ ఫంక్షన్ కార్యక్రమానికి హాజరయ్యాడు. లింగంపర్తి గ్రామానికి చెందిన తోటకూర రామకృష్ణ కుమార్తె గుణ సుస్మిత ఒణీ ఫంక్షన్ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించాడు.ఈ సందర్భంగా పిల్లలు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షిం చాడు.ఈ కార్యక్రమంలో జువ్వల సత్యనారాయణ, బొల్లు నాగేశ్వరరావు, కోన బాబ్జి, తోటకూర వీరబాబు, చిట్టూరి సీతారామ స్వామి, జువ్వల రాంబాబు, పెరుమాళ్ళకోవెల రాము, జువ్వల శ్రీ ఆంజనేయులు (మెండేస్) తదితరులు పాల్గొన్నారు.మురళిరాజు పర్యటన సందర్భంగా ప్రజలతో మమేకమై, వారి సమస్యలు తెలుసుకుంటూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వాగతం పలికారు.